
వార
పత్రిక
29-11-68
40 పైసలు

ఆ స్వచ్ఛమైన మనోహరమైన తెల్ల తనానికి



లయన్ బ్రాండ్

విక్టోరియా బ్లూ ఒ ఒ బి (OOB)

(ప్రశస్తమైన ముదురు నీలం)

అవును, కొంచం విక్టోరియా బ్లూ
ఒఒబి మీ తెల్ల బట్టలకు అద్భుతమైన
ప్రత్యేకత నిస్తుంది! వాటికి మిఱుమిట్లు గొలిపే తెల్లి
తనాన్ని చేకూర్చుతుంది. మీ చొక్కాలకు, చీరెలకు,
దుప్పట్లకు అతివచ్చే విధంగా అదనపు తెలుపునిచ్చే పద్ధతి!

తయారుచేయువారు: అల్ట్రామరైన్ అండ్ పిగ్మెంట్స్ లిమిటెడ్ అంబత్తూర్, మద్రాస్-53.

సోల్ సెల్లింగ్ ఏజంట్సు: కెంమ్ డైస్ ట్రేడింగ్ కంపెనీ, 318, లింగి చెట్టి స్ట్రీట్, మద్రాసు-1.


అందరినీ ఆనందింప చేసే చిత్రం...,
అందరూ చూడవలసిన విచిత్రం!
నేడే
చూడండి!
అంబికాదేవి సమర్పించు
చిన్నిబ్రదర్స్ వారి
కుంకుమ భరిణె
దర్శకత్వం వేదాంతం రాఘవయ్య * సంగీతం ఆదినారాయణరావు * నిర్మాత చిన్నారావు B.E.
K.C.N. మూవీస్
LAKSHMI

రచయితలకు మనవి

కథలు, వ్యాసాలు

ప్రచురణకి స్వీకరించబడని తమ వ్రాత ప్రతులని తిప్పిపంపగోరే రచయితలు వ్రాత ప్రతులతోబాటే తగుమాత్రం తపాలాబిళ్లలు అతికించిన, స్వంత చిరునామాకల కవరు కూడా పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు. స్టాంపులు మాత్రం పంపించినట్లయితే వ్రాతప్రతులు తిప్పిపంపబడవు. వ్రాత ప్రతులతో గాక విడిగా స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజికల కవర్లు పంపినా వ్రాతప్రతులు తిప్పిపంపబడవు.

ప్రచురణకి స్వీకరింపబడని వ్రాతప్రతుల విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

నవలలు

ప్రచురణకి స్వీకరింపబడని నవలల వ్రాత ప్రతులు మేమే తిప్పి పంపిస్తాము. వ్రాత ప్రతులతో స్వంత చిరునామాకల, తగు మాత్రం పోస్టేజి అతికించిన కవర్లు పంప నవసరం లేదు. 100 అరఠావు పేజీల వరకు ఉన్న వ్రాతప్రతులే నవలలకింద పరిగణించ బడుతాయి.

కార్టూన్‌లు

ప్రచురణకి స్వీకరించబడని కార్టూన్‌లు తిప్పి పొందగోరేవారు కార్టూన్లతో స్వంత చిరునామాకల, తగుమాత్రం పోస్టేజి అతికించిన కవర్లు జతపరచి పంపాలి. స్టాంపులు మాత్రం పంపరాదు.

షరా: వ్రాతప్రతులనీ, కార్టూన్లనీ వీలయినంత శ్రద్ధంగా తిప్పిపంపే ప్రయత్నాలు చేస్తాము కాని, వాటి విషయమై ఎటువంటి బాధ్యతనీ స్వీకరించలేము. ఈ షరతుని గమనించి రచయితలు తమ రచనలు, కార్టూన్‌లు పంపగలరు.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

ఉత్తరాలు

కథలు

"గాజుకిటికీ" న్యాచురల్‌గావుంది. మనుషుల మనస్తత్వాలను చక్కగా చిత్రీకరించారు రంగనాథ్‌గారు.

"మమత"— "అమ్మ అందరికీ వుంటుంది. ఆ తల్లి మనస్సు సంతోషపెట్టే ప్రతి ఒక్కళ్లకీ ఈ నాటకం అంకితం చేస్తున్నాను" అన్నమాటను వాసుని పక్షలో ప్రేక్షకులకే కాక ఈ కథ చదివిన పాఠకుల్లో కూడ సంచలనాన్ని కల్గించింది. 'విజయ మారుతి' గారికి మా కృతజ్ఞతలు

పి. సత్యవతిగారి "సూర్యోదయం" రచనా విధానం చాలా బావుంది. తల్లి 'పిల్లలకోసం పడిన ఆవేదన, ఆతురుతాబాధ తల్లిలేని వాళ్ళ గుండెలు కలిగించి కన్నీళ్ళు తెప్పించింది. ఈమధ్య పత్రికలోని కథలన్నీ చాలా బావుంటున్నాయి. రచయితలకు (రచయిత్రులకు). కృతజ్ఞతాభినందనలు.

కుమారి రాధ, (రాజమండి).

* * *

"మనసు" ఇది కన్నీరు" అన్న కథలు చాలా బాగున్నాయి. ముఖ్యంగా, యర్రంశెట్టి శాయి గారి 'ఇది కన్నీరు' కథ చాల బాగుంది. ముగింపు కొంత నిరాశాజనకంగా చేసినా కథాగమనంమాత్రం చక్కని శైలితో నడిచింది. చదువుతున్నంతసేపు పుస్తకం వదల బుద్ధికాలేదు. ఇటువంటి చక్కని కథానికను అందించిన మీకు, రచయితకు నా హృదయపూర్వక ధన్యవాదములు.

ఇకపోతే సీరియల్స్ "సుజాత" "జీవితవలయాలు" పాఠకుల హృదయాలలో చెరగనిముద్ర వేస్తున్నాయంటే అతిశయోక్తికాదేమో!

ఉదయకాంత్, (హైదరాబాద్).

సీరియల్స్

సుజాత యిష్టాయిష్టాలతో పనిలేకుండానే వంచన జరిగిపోయింది. వంచన చేసిన వ్యక్తి (చదువుకున్న మూర్ఖుడు) హాయిగా, స్వేచ్ఛగా లైఫ్ ఎంజాయ్ చేస్తుంటే వంచింపబడిన సుజాతకి ప్రకృతి గూడా శిక్ష విధించింది. చూడండి! స్త్రీ పురుష భేదం!

స్త్రీగా భర్తకు మనస్సు విప్పి చెప్పలేక, తల్లిగా తన పాపని మరువలేక, తనలోని మాలిన్యం ప్రతిక్షణం నీడలా వెంటాడుతూంటే, లైఫ్‌లాంగ్ సుజాత భరించవలసిన వేదన వూహిస్తే ఎంత బాధ!

తుమ్మల సరళాదేవి, (పెదముత్తేవి).

న్యూఢిల్లీ లేఖ

15—11—68 ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రికలో ప్రచురించిన న్యూఢిల్లీ లేఖలో "మత ప్రచారం" అను విషయముపై వ్రాసిన లేఖలో వ్రాసినట్లు కోరే విశ్వవిద్యాలయమువారు ఆర్. యస్. యస్ కోసం ఒక భవనం కేటాయించడం ఆశ్చర్యకరం. ఇది మత వ్యాప్తికోసం చేసినట్లు కనబడుచున్నది. ఇటువంటి విషయముపై ప్రభుత్వము వారు వెంటనే అలజడి లేకుండా తగిన చర్య తీసుకోనవలసి యున్నది.

పి. వి. సత్యమూర్తి, (నరసరావుపేట).

ముఖచిత్రం

ఈ వారం (8-11—68) పత్రిక ముఖచిత్రం బాగుంది. ప్రచురించిన వాల్లు కథలలోనూ మమ్మల్ని ఎక్కువగా ఆకర్షించినది 'శ్యామలా ప్రకరణం.'

'సుజాత' సీరియల్ నవల పత్రికకు హైలైట్. రచయిత్రికి మా ప్రత్యేక అభినందనలు.

శివశంకర్ అండ్ కస్తూరి, (వైజాగ్)

వ్యాసాలు

టెక్రిఫిక్‌సర్! మేం సాధారణంగా ఈ విషయాన్ని, అంటే ఆంధ్ర సచిత్ర వారపత్రిక (4.10.68) లో డా. సి. ఆర్. రావు లాంటి ప్రొఫెసర్ ఎఫ్. ఆర్. ఎస్. వచ్చిన వాళ్లకి (దొంగవడ్డ...) పరిచయం చేస్తారూ, లేదా సైంటిస్టున్ని పరిచయం చేస్తున్నారూ అని అనుకోలేదు. ఎంతసేపూ సినిమా యాక్టర్ల అలవాట్లూ, సినిమాడైరీ, విజయ లలిత యింకో సినిమా ఎక్స్ట్రా (జవాబులూ అంటూ బోరుకొట్టి మీకు యింత సదుద్దేశం ఎలా కలిగిందా అని ఆశ్చర్యం వేసింది. (!)

ఇదివరలో అయితే డా. మహీధర నళినీ మోహన్ గారి 'మెదడుకి మేత' లాంటి యింటరెస్టింగ్ టాపిక్ వుండేది. యిప్పుడేమో అదీ లేదు..

మేం ఇంతకీ అడిగేది ఏమిటంటే, పదమూడో ఎక్కం గడగడా అప్పచెప్పగలిగిన (27.9.68 ఆం. ప. తక) కె. రామలక్ష్మిగారి జవాబులు ఎల్లాగూ ఉన్నాయి. కాబట్టి, సినిమా ఎక్స్ట్రాల జవాబులూ, సినిమాడైరీ, సినిమా యాక్టర్ల అలవాట్లు)ఫలానా యాక్టరు మధ్యాహ్నం మజ్జిగ తాగుతుంది, ఫలానా యింకొకరు రాత్రులు భోజనం చెయ్యడు..... యింకో టేదో చేస్తుంది.)అని తెలిస్తే 'మీకుతెలుసా?–' (తెలుస్తే ఏం? తెలవకపోతే ఏం?) లాంటి టాపిక్‌లు శుభ్రంగా తీసేసి, అపేజీలలో విజ్ఞానదాయకమయిన విషయాలు ప్రచురించి మీ (మా) పత్రిక స్టాండర్డుని పెంచుతారని ఆశిస్తున్నాం. నోబెల్ ప్రైజు తెచ్చుకున్న డా. ఖురానాలాంటి సైంటిస్టుల ముఖచిత్రాలుకూడా అప్పుడప్పుడూ వేస్తారని ఆశిస్తున్నాం.

ఇట్లు,

1. సుజ్ఞానం శోభనాద్రి బి.ఎ, బియ్యేస్సీ, బి.టెక్.
2. ముత్తేవి కృష్ణ బియ్యేస్సీ, బి. టెక్.
3. మారిన. రామారావు. బియ్యేస్సీ, బి. టెక్.

(కాన్పూర్).

* * *



సర్వ
తోముఖ
సౌందర్యపోషణ-

ఎప్పుడైనా-
ఎక్కడైనా-

క్రూక్స్ లాక్టోకేలమైన్ ఎండ గాలి దూళి నుండి సంరక్షిం చుటయేగాక, యిది చర్మమును మృదువుపరచును. అందుచే దీనిని వానిషింగ్ క్రీముగా వాడండి.

క్రూక్స్ లాక్టోకేలమైన్ ఇంకను పలువిధ ములగ వినియోగ పడుచున్నది.

క్రూక్స్ లాక్టోకేలమైన్‌లోని కేలమైన్, విచ్‌హేజల్. మీచర్మమును శుభ్రపరచి, కావలసిన తడినిచ్చుచు, మృదువుగా నుంచుటయేగాక, సున్నితమైన పోషణ నిచ్చును. ఇంతేగాక క్రూక్స్ లాక్టోకేలమైన్ రాత్రింబగళ్ళు ఉపయోగించదగిన 'మేకప్' ఇందులో 'ఫౌండేషన్'కు కావలసిన మూల పదార్థములుండుటచే క్రూక్స్ లాక్టోకేలమైన్ వాడునపుడు తదితరమైన మేకప్ అవసరములేదు.

క్రూక్స్
లాక్టో-కేలమైన్

సంపూర్ణ సౌందర్య పోషణకు.



క్రూక్స్ ఇంటర్ ప్రాన్ లిమిటెడ్
బొంబాయి - 25

CIL 8 Tl

చిన్న సైజులో కూడా యిప్పుడు లభిస్తుంది

1969 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టు కార్డుమీద యే పుష్పము పేరునైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. మేము మీకు రాబోయే సంవత్సరంలో జరుగు ముఖ్య సంఘటనల గురించి వ్యాపారంలో లాభనష్టాలు, పరీక్షలో ప్రమోషన్లు, ప్రయాణములు, సంతానం, వివాహం మొదలగు విషయములు



మరియు చెడు నక్షత్రాలకు శాంతి చేసుకొను విధానములు రు. 1-25 లకే పంపెదము. పోస్టేజిఖర్చులు మావే.

PT. DEV DUTT SHASTRI
RAJ JYOTSHI (MAP)
P. B 86. JULLUNDUR CITY.

ఋణకాలం లభించును

న్యాయమైన వడ్డీ రేటుతో లభించును. మీ ప్రస్తుతపు అత్యవసరములను గూర్చి వెంటనే వ్రాయండి.

The Managing Director,
SARVHIT FINANCIERS
PVT. LTD.,
Chowk Fawara, AMRITSAR

నెలకు రు. 400 సంపాదించండి

డ్రాయింగ్ & పెయింటింగ్ గైడ్

ఫ్రీ హేండ్ డ్రాయింగ్, డిజైనింగ్, స్టెన్సిల్, కమర్షియల్ ఆర్ట్సు, పెయింటింగ్ ఆర్ట్ — కలర్స్ స్కీముతో, లెటరింగ్ & సైన్ బోర్డు పెయింటింగ్ మరియు యితర డ్రాయింగ్ పనులు నేర్చుకొనుటకు 400 బొమ్మలతోగల సంపూర్ణమైన గైడ్. దీని సహాయంతో మీరు ఆర్ట్సు పరీక్షలో నెగ్గవచ్చు. అటుపైన డ్రాయింగ్ మాస్టర్, డిజైనర్ (ఆర్టిస్టు), పెయింటర్, డ్రాఫ్ట్సుమన్ వగైరా ఉద్యోగములు చేయవచ్చు. ధర: రు. 6/- పోస్టేజి రు. 1-25 అదనం.

ట్రాన్సిస్టరు రేడియో గైడ్ : (బొమ్మలతో) కొద్ది పెట్టుబడిలో ట్రాన్సిస్టరు తయారుచేయుట మరియు రిపేరు చేయుట నేర్చుకొనవచ్చును. ధర: రు. 5/-. ఎంబ్రాయిడరీ డిజైన్ బుక్— ఎంబ్రాయిడరీ పనులకు — ధర: రు. 6/-

ILFA BOOK DEPOT (D-6)
Rafatganj, Aligarh (U.P.)

ఉత్తరాలు

నేను ఈవారం పత్రికలో (8-11-68) 'జాకీ' గురించి పడిన వ్యాసము చదివి చాల ఆనందించాను. ఎందుచేతనంటే కెనడీ భార్యయైన అందాల జాకీ రెండవ పెళ్ళి గురించి తెలుసుకోవాలని ఎవ్వరికైనా ఉంటుంది. పెళ్ళివార్త విన్నాముగాని, దాని గురించి విపులముగా మీరు ప్రచురించిన వ్యాసము చదివి చాల ఆనందించాను.

"డామిట్ కథ అడ్డంతిరిగింది' అన్న కథ కొత్త శైలిలో ఉంది. రామలక్ష్మిగారి జవాబులు బాగుంటున్నాయి.

ఎస్. మురళీ కృష్ణగారు తమ కథ 'శ్యామలా ప్రకరణంలో' గర్వంతో, చిత్రించిన స్త్రీ కథానాయకుడు కాని అనాయకుడికి పేరులేదు.

"జీవిత వలయాలు' సీరియల్ కొత్త మలుపు తిరిగింది.

వేరుకొండ వేణుగోపాలరావు (ఏలూరు)

గమనిక

ఆంధ్రసచిత్ర వారపత్రిక 22.11.68 సంచికలో ప్రచురింపబడిన 'ఇదీ ప్రపంచం' కథ రచయిత్రి శ్రీమతి తామర్ల మహేశ్వరీదేవి తమ చిరునామాని వెంటనే తెలియపరచవలసిందిగా కోరుతున్నాము.

—సం॥



ఈనెల 19వ తేదీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి 51వ జన్మదినోత్సవం జరిగింది.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 29-11-'68
కీలకనామ సం॥ మార్గశిర శుద్ధ దశమి

సంపుటము : 61 సంచిక : 14

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ


ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1.

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం : నటి రాధిక
(ఫోటో : ప్రభాకర్)


పటాపంచలవుతున్న నియంతృత్వం
అయినా, 18 మాసాల్లో నేను పదవీ విరమణ్ణ చేసి తీరతానని జ్యోతిష్యం!
మూడవ అవిశ్వాస తీర్మానంలో ఇందిరా గాంధీ ఘన విజయం
చైనా
భూస్వాములు
బీహార్
చైనా విషపురుగు
ఊహాతీతమైన పద్ధతులు
OOMMEN

ఉపాయంలో మార్పు ఉండాలి

హిట్లర్ సేనానులలో ఒకడయిన రోమెల్ సుప్రసిద్ధుడు. ఎంతో గట్టివాడని పేరు. కాని, ఒకే రకం ఉపాయాన్ని అత్యధికంగా వాడేవాడనే పేరు ఉండేది.

ప్రతిపక్షాల ఖండన ప్రతిపాదనకూడా అంతే. ప్రతి పార్లమెంటు సమావేశం ప్రారంభంలోనూ ఒకటి ప్రవేశపెడుతూ ఉంటారు. ఇది ఒక అలవాటు అయిపోయింది.

ప్రభుత్వోద్యోగుల ప్రత్యేక పరిస్థితి-నెహ్రూ

భారతదేశం మొదటి ప్రధాన మంత్రి పండితనెహ్రూ ఒక రేడియో ప్రసారంలో అన్నారు—ప్రభుత్వం, ప్రభుత్వోద్యోగుల మధ్య పేచీ పారిశ్రామిక వివాదం (ఇండస్ట్రియల్ డిస్ప్యూట్) కానేరదని. కాంగ్రెసు పక్షం అయిన శివాజీరావు దేశముఖ్ ప్రతిపక్షం వారి 'బెలూన్'ని సూదితోగుచ్చి గాలి తీసేశారు! సమ్మె మూలంగా కమ్యూనిస్టులు — ఎస్. ఎస్. పి. వారు ఎదురు చూసిన విప్లవమూ రాలేదు, జన సంఘంవారు పెద్ద కార్మికపక్షమూ కాలేక పోయారు— అన్నాడు. ఆచార్య కృపలానీ కొన్ని నగ్నసత్యాలని గురించి చెప్పారు. వంగదేశంలో పది, పదిహేను లక్షలమంది తిండిలేక మాడిపోతూ ఉంటే అల్లర్లు లేనప్పుడు 'విప్లవం' గురించి మాట్లాడటంలో అర్థం లేదన్నారు.

11,000 మందిని ఎవరు చెడగొట్టారు

అంతరంగిక వ్యవహారాలమంత్రి శ్రీ చవాన్ కూడా కుండ బద్దలు కొట్టినట్లే మాట్లాడారు. ప్రభుత్వోద్యోగులమీద కేసుల విరమణ కావాలనే కోర్కెని మన్నించలేదు. 45,000—50,000 మంది ఉద్యోగుల పట్ల ప్రభుత్వం సానుభూతితో ప్రవర్తించింది; సుమారు 11,000 మంది పనులు ఊడాయంటే దాని బాధ్యత కొందరు రాజకీయ నాయకులదే అన్నారు. సెప్టెంబరు 19 సమ్మె కేవలం చెయ్యాలని చేసిన సమ్మె అన్నారు శ్రీ చవాన్.

ఆయన దృఢంగా మాట్లాడారు. ప్రభుత్వోద్యోగులకి సమ్మెచేసే హక్కు ఉందనే సిద్ధాంతాన్ని స్వీకరించలేమన్నారు. సమ్మె సిద్ధాంతాన్ని వదులుకోవాలన్నారు.

'అవసరాలని తీర్చే వేతనం' గురించి కూడా ఆయన కొన్ని సవరణలు చేశారు. లేబర్ కమిషన్ వారిని కనీసపు అవసరాల వేతనాన్ని నిర్ణయించమని కోరింది ప్రభుత్వం. అంటే, ప్రజలకోసం అవసరాలని తీర్చే వేతనాన్ని సృష్టించాలనే యత్నం కొనసాగుతున్నదనే కదా!

స్వార్థం

శాసనసభలో జరిగిన చర్చవల్ల మనకి తెలిసిన దేమిటంటే శ్రీయుతులు ఎస్. ఎమ్. బెనర్జీ, ఎన్. ఎమ్. జోషీలు తమ శిష్యులకోసంకాక తమ నాయకత్వాన్ని నిలబెట్టుకొనటానికి మాత్రమే పోరాడుతున్నారని!

ప్రపంచంలో ఏ పారిశ్రామిక దేశమూ 'అవసరాల వేతనాన్ని' స్వీకరించలేదు. సోవియట్ రష్యా ఈ సిద్ధాంతాన్నే ఖండించింది. కమ్యూనిజంలో 'ఎవరికెంతనిబట్టి, వారి కృషినిబట్టి' అనే పద్ధతి ఉంది. రష్యా ఈ పద్ధతిని బలపరుస్తోంది.

అవసరాల వేతనం

కమ్యూనిస్టులు అవసరాల వేతనం గురించి ఎందుకు పోట్లాడుతున్నారో అర్థం చేసుకొనటం సులభం. భారతదేశంలో తయారయ్యే వస్తువుల ధరలు బాగా పెరిగిపోయి ప్రపంచంలో ఏదేశానికీ పనికిరాకుండా ఉండాలని వారి ఉద్దేశం. శ్రీ గుల్జారీలాల్‌నందాతో కలిసి వారు వస్త్ర కర్మాగారాలలో 'ఆటోమాటిక్ మగ్గాల'ని పెట్టరాదన్నారు. దీనివల్ల మన వస్త్ర పరిశ్రమ ఎలా దెబ్బతిన్నదో నేటికి తెలుస్తోంది. లెక్కయంత్రాలు (కంప్యూటర్లు) కూడా పనికిరావంటున్నారు. అవసరాల వేతనంతో దేశంలో రెండురకాల పారిశ్రామిక వర్గాలు ఏర్పడుతాయి. నోరున్నవారు కావలసినవి తెచ్చుకుంటారు. పోట్లాడలేని వారి పరిస్థితి బాగా చెడిపోతుంది. పరిశ్రమలన్నీ దెబ్బతింటాయి.

గాంధీ పద్ధతులు

లోక్‌సభ సమావేశం మొదలు— రెండు రోజులుండనగా శ్రీ డాంగే, మరి కొందరు కార్మికనాయకులు అవసరాల వేతనంకోసం పోరాడుతామన్నారు. 11,000 మంది ప్రభుత్వోద్యోగుల పనులు పోగొట్టి ఇప్పుడు దొంకు ఉద్యోగులని పట్టిస్తున్నారు. వారందరినీ ఒక రోజు సమ్మె చెయ్యమంటున్నారు. కమ్యూనిస్టులకి శాంతియుత పద్ధతులమీద నమ్మకం లేదు. కాని, ఈ సందర్భంలో గాంధీ పద్ధతులని వాడుతారుట. కార్మిక నాయకులు— శ్రీయుతులు డాంగే, బెనర్జీ, జోషీ, ఫెర్నాండెజ్, ఆల్వారెస్‌లతో సహా—72 గంటల నిరాహార దీక్షచేసి ప్రభుత్వంమీద వత్తిడి తీసుకువస్తారు.

అంటే, సమ్మెలు, ఉపవాసాలు, ధర్నా, ఘెరావ్‌లు—ఇతర ప్రజాస్వామ్య పద్ధతుల మీద నడిచే విధానాలు కమ్యూనిస్టులకి నచ్చాయన్నమాట.

కమ్యూనిస్టుల విధానాలు

ఎందుకు వచ్చాయి?

1919లో కమ్యూనిస్టులు తమ ప్రజాస్వామ్య విధానం గురించి ఇలా అన్నారు—

'సోషలిస్టు విధానాన్ని పార్లమెంటులో మెజారిటీ చెప్పుచేతుల్లో ఉంచేపద్ధతిని అంగీకరించినట్లయితే ప్రజాస్వామ్య పరిపాలన ఉండేదేశాలలో విప్లవ పూరితమయిన పోరాటానికి స్థానం లేదనికూడా అంగీకరించాలి. స్విట్జర్లాండులో ఎన్నిక అయిన మెజారిటీవారు సమ్మె కూడదని చట్టం తీసుకువస్తే, ఉత్తర అమెరికాలో మెజారిటీ

కలవారు కార్మికులని తుపాకి కాల్పులకి గురిచేస్తే స్విస్, అమెరికన్ కార్మికులకి సమ్మెచేసి నిరసన ప్రదర్శించే హక్కు ఉంటుందా ? లేదని తెలుస్తూనే ఉంది. ఎన్నికలద్వారా దేశాన్ని ఎలా మార్చగలుగుతున్నామో అలాగే రాజకీయమయిన సమ్మెల ద్వారాకూడా మార్చవచ్చు.

'భీభత్సానికి అంగీకరించని మనిషి, (భయాన్ని, బెదిరింపులని స్వీకరించని మనిషి); విప్లవ శత్రు శక్తులని అణచి వెయ్యటానికి సిద్ధంగా లేనిమనిషి; కార్మిక వర్గాల రాజకీయాధికారాన్ని, విప్లవయుతమయిన నియంతృత్వాన్ని వదులుకోవాలి.'

ఘెరావ్ అంటే ఏమిటి? అహింసా పూరితమయిన దండనమేకదా ? శాసనసభల మీద, మామూలు పరిపాలనమీద నమ్మకం లేనివారే ఈ ఘెరావ్‌లు కావాలంటారు.

ప్రతిపక్షం వారు మూడు వర్గాలద్వారా అధికారాన్ని సంపాదించుకోగలరు. ఒకటి విద్యార్థి వర్గం. రెండవది కార్మికవర్గం. మూడవది రక్షణశాఖ. విద్యార్థి వర్గం మీద ఉపాయాలు కొనసాగుతున్నాయి. కార్మిక వర్గంలో అధికభాగం కమ్యూనిస్టుల కిందనే ఉంది. రక్షణశాఖమీద ప్రభావంఅధికం చెయ్యటానికి ప్రయత్నం జరుగుతోంది. శ్రీ మొరార్జీదేశాయి, డా. సుశీలా నయ్యర్‌లు గోవాలో తమ శక్తినంతా మద్యపాన నిషేధంకోసం వినియోగించారు.

సేఠ్ బెదిరింపులు

సేఠ్ గోవిందదాస్‌గారు ఢిల్లీ షాపువాళ్ళని బెదిరిస్తున్నారు—26-1-1969 నాటికి తమ షాపుల బయటి బోర్డులని హిందీలోకి మార్చకపోతే పెద్ద ఉద్యమం లేవదీస్తా నంటున్నారు. పూరీ శంకరాచార్యులవారు కుటుంబ నియంత్రణం వద్దంటున్నారు. గోరక్షణ సంఘంవారు ఫిబ్రవరి 1969 కి తమ ఉద్యమాన్ని మళ్ళీ మొదలుపెడ్తారుట.

రాజస్థాన్ పశువుల పరిస్థితి ?

జనసంఘం ఎన్నికలకోసం సన్నాహాలు చేస్తోంది. రాజస్థాన్‌లో పశువులు తిండిలేక మాడిపోతున్నాయి. వాటిని రక్షించాలని ఒక కాంగ్రెసువాది ఒక ఉద్యమం లేవదీశారు. అయితే, శంకరాచార్యుల వారుగాని, సేఠ్ గోవిందదాస్‌గారుగాని రాజస్థాన్‌కి వెళ్ళి గోరక్షణకి పూనుకున్నట్లు కనిపించదు.


మహంత్ సరదా

రాజస్థాన్‌లో ఒక గొప్పదేవాలయం ఉంది. (ఉదయపూర్‌లో) దాని మహంతు లార్డ్ విల్లింగ్టన్ కాలంలో ఒక వేశ్యకోసం ఎంతో ధనం దండుగ చేశాడు. ఈ ఆలయం మహంతు ఒక్కపశువు ప్రాణాన్నిగాని, మనిషి ప్రాణాన్నిగాని రక్షించటానికి ప్రయత్నించినట్లు కనిపించదు. గోరక్షణ కోసం ప్రచారంచేసి పాతఢిల్లీలో ఎన్నిక గెలిచిన శ్రీ రామ్‌గోపాల్ షాల్వాలా రాజస్థాన్‌లో పశువులసంగతి అయనేమీ పట్టించుకున్నట్టు కనిపించదు.

ఢిల్లీలో జనసంఘం అధికారంలో ఉంది. ఇక సేఠ్ గోవిందదాస్‌గారు హిందీ ఉద్యమం గురించి ఎందుకు ఇంత ఆయాస పడాలి?

చరిత్రని పరిశీలిస్తే సేఠ్‌గారికి హిందీ మీదా, ఆవులమీదా కూడా పెద్ద గౌరవం లేదని తెలుస్తుంది. రెండేళ్ళకింద బీహారులో నీటి ఎద్దడి అప్పుడు ఆయన పశువులకోసం ఏమిచేశారు? ఇక హిందీ అంటారా, ఆయన మదరాసుకి వెళ్ళి ఎందుకు ఉద్యమం ప్రారంభించరాదు ? అంతేకాక, ఈ ఆలజడులకంతా ఇతరులని నియమించే బదులు తామే పికెటింగులలోకి దిగరాదు ? నిర్బంధిస్తే 'ఏ' క్లాసు జెయిలుకోసం అడగవచ్చు !

1. పోలియో — **5. చెవుడు**
2. పక్షవాతము — **6. మాటలు తడబడుట**
3. కండరముల బలహీనత — **7. కంటిచూపులోపములు**
4. రక్తపు పోటు — **8. మానసిక వ్యాధులు**



పై వ్యాధులకు గురియైన రోగులు యీ క్రింది మకాములలో ఆయా తేదీలలో కవిరాజ్ ఓంప్రకాశ్, ఎం.ఏ., భిషగాచార్య, ధన్వంతరి: R. M. P. Part A, Delhi) వారితో సంప్రదించవచ్చును.

కలకత్తా : 6-12-68, ఉ॥ 8 నుండి మ॥ 12 మరియు మ॥ 2 నుండి సా॥ 4 గం॥ల వరకు. బ్రాడ్‌వే హోటల్, మిషన్‌రో, ఫోన్: 23-4219.

కట్టక్ : 7-12-68, ఉ॥ 9 నుండి మ॥ 12 మరియు మ॥ 1 నుండి సా॥ 3 గం॥లవరకు. న్యూ కట్టక్ హోటల్, కాలేజి స్క్వేయర్, ఫోన్: 392A.

భువనేశ్వర్: 8-12-68, ఉ॥ 10 నుండి మ॥ 2 గం॥లవరకు. హోటల్ పుష్పక్, కల్పన చౌక్, స్టేషన్ బజార్.

బర్హాంపూర్ (గంజాం) 9-12-68, ఉ॥8 నుండి మ॥12. గిరిజ భవన్, బోర్డింగ్ & లాడ్జింగ్, ఫోన్: 581.

విశాఖపట్టణం: 10-12-68. ఉ॥8 నుండి మ॥1 వరకు. రోజ్ లాండ్ బోర్డింగ్ & లాడ్జింగ్, మెయిన్ రోడ్, ఫోన్: 3440.

రాజమండ్రి: 11-12-68, ఉ॥ 8 నుండి 12 మరియు మ॥ 2 నుండి సా॥4వరకు శాంతి నివాస్, మెయిన్ రోడ్, ఫోన్: 22 A

విజయవాడ: 12-12-68 ఉ॥8నుండి మ॥ 12 మరియు మ॥2 నుండి 4 వరకు మాడరన్ కేఫ్, గవర్నర్‌పేట, ఫోన్: 3532

నెల్లూరు: 13-12-68, ఉ॥8నుండి మ॥12. శ్రీ కోమలలాడ్జి, జొన్నలగడ్డవారి వీధి, ట్రంక్ రోడ్, ఫోన్: 376

మద్రాస్: 14-12-68 ఉ॥ 8 నుండి మ॥12 మరియు మ॥2 నుండి సా॥ 4వరకు ఉడ్‌లాండ్స్ హోటల్, మైలాపూర్, ఫోన్: 83111.

బెంగుళూరు: 19 12-68 ఉ॥ 11 నుండి సా॥ 4 వరకు. మద్రాస్ ఉడ్‌లాండ్స్ హోటల్, 5, సంపంగి టాంక్ రోడ్.

మైసూరు: 20-12 68 ఉ॥8నుండి 12 మరియు మ॥ 2 నుండి సా॥ 3 వరకు ఇంద్ర భవన్, ధన్వంతరి రోడ్, ఫోన్: 1566.

సంప్రదింపు రుసుము రు. 15/—. చికిత్స చార్జీలు అదనం.
సంప్రదింపులు ఇంగ్లీషు లేక హిందీలో చేయవలెను.

ARYAVARTA POLIO ASHRAM ARYAVARTA BHAWAN
79-E, Kirti Nagar, New Delhi—15.
Phone: 564344, 564564. Gram: "Poliocure"

పై వ్యాధుల చికిత్సకు సంబంధించిన చిత్రపటములతో కూడా ప్రచురింపబడిన "Poliomyelitis and Ayurveda" అను గ్రంథము ఇంగ్లీషు ప్రతివెల రు 8-50 హిందీ ప్రతి వెల రు. 8.00 పోస్టేజి రు. 1-60. Polio&Myopathy Re.1/-

'మొత్తానికి నిక్సన్ అధ్యక్ష పదవిని సాధించాడు' అన్నాడు చిదంబరం.

'అవును. ఎన్నికల్లో పాల్గొన్న, ప్రధానమైన రెండు పక్షాలవారు తమ వాదాలను ప్రజలకు చెప్పారు' అంటూ చంచ్రలావు చెప్పడం ప్రారంభించాడు.

'నిక్సన్ యుద్ధప్రియుడు. నిక్సన్ విశ్వాసపాత్రుడు కాదు. అతను పరస్పర విరుద్ధంగా మాట్లాడుతుంటాడు' అని డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి అయిన హంఫ్రీ చెప్పాడు.

'డెమోక్రాటిక్ పార్టీ పరిపాలన వలన దేశంలో శాంతిభద్రతలు కరువై పోతున్నాయి. ఎక్కడ చూసినా అల్లర్లు చెలరేగుతున్నాయి. గత యెనిమిది సంవత్సరాల నుంచీ అధికారంలో ఉన్న డెమోక్రటిక్ పార్టీ వియత్నాం సమస్యను పరిష్కరించలేక పోయింది' అని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి నిక్సన్ చెప్పాడు.

'ఇందులో నిక్సన్ పార్టీ రాజకీయాల మీద దేశంలో శాంతిభద్రతల మీద తన విమర్శను కేంద్రీకరించాడు. డెమోక్రాట్లు నిక్సన్ను వ్యక్తిగతంగా విమర్శించారు. ఎలాగైతేనేం ఆఖరుకు నిక్సనే గెలిచాడు' అని తన అభిప్రాయాన్ని చెప్పాడు చంచ్రలావు.



'అమెరికాకంటే మనం యెంత అభివృద్ధిని సాధించామో, మన నుంచి అమెరికన్లు యెన్ని విషయాలను నేర్చుకోవలసి ఉందో యీ యెన్నికలు రుజువు చేసి పారేశాయి' అన్నాడు చూడామణి.



'దేన్ని రుజువు చేశాయి? యెలాగ రుజువు చేశాయి?' అని చంచ్రలావు ప్రశ్నించగా చూడామణి చెప్పడం ప్రారంభించాడు.

'అమెరికా అధ్యక్షుని యెన్నికల్లో నిక్సన్ గెలవడానికి కారణం అతని పలుకుబడి కాదు. ఇంతవరకు అధికారంలో ఉన్న డెమోక్రటిక్ పార్టీ వియత్నాం సమస్యను పరిష్కరించలేకపోయింది. అందుచేత ప్రజలు డెమోక్రటిక్ పార్టీని వోడించారని రష్యన్లు అంటున్నారు.'

'అంటే అమెరికన్లకు సహనం లేదన్న మాట. సహనం విషయంలో భారతీయులు యెంత అభివృద్ధిని సాధించారో ఆలోచించావా ?'

'మనకు స్వాతంత్ర్యం వచ్చి యిరవై సంవత్సరాలు దాటిపోయింది. అప్పటి నుంచి యిప్పటి వరకూ ఒకే పార్టీ అధికారంలో ఉంది. ముఖ్యమైన ఆహార సమస్యనే ఆ పార్టీ యింతవరకూ పరిష్కరించ లేకపోయింది. దేశపు సరిహద్దుల్ని కూడా అధికార పక్షం కాపాడలేకపోయింది. అయినా అధికారంలో ఉన్న పక్షం యెన్నికల్లో పోటీ చేయడం లేదా? చాలా చోట్ల గెలవడం లేదా?'

'ఇరవై సంవత్సరాల నుంచీ అధికారంలో ఉన్న పార్టీ ఆహార సమస్యని పరిష్కరించ లేకపోయినా, భారతీయ వోటర్లు సదరు పార్టీకే వోట్లు వేస్తున్నారంటే భారతీయుల్లో యెంత సహనం ఉందో గుర్తించావా? ఈ విషయంలో అమెరికన్లు భారతీయుల వద్ద యెన్ని సంవత్సరాలు శిష్యరికం చేయవలసి ఉందో ఆలోచించు' అంటూ చూడామణి తిరిగి చెప్పడం ప్రారంభించాడు.

'అమెరికాలో శాంతిభద్రతలు లోపిస్తున్నాయి. నిక్సన్ సమర్థుడు. అతను అధికారంలోనికి వస్తే శాంతిభద్రతలను కాపాడగలడు అని అమెరికన్లు అనుకున్నారు. అందుచేత నిక్సన్ గెలిచాడు' అని కొందరు అంటున్నారు. అంటే అమెరికన్లకు చిన్న విషయం యేదో, పెద్ద విషయం యేదో కూడా తెలియదన్న మాట.'

ఇక్కడ మనదేశంలో అనగా యిండియా అనబడే భారతదేశంలో మాత్రం శాంతిభద్రతలా లాకౌట్లు, ఘెరావ్‌లు, విద్యార్థుల అల్లర్లు రోజూ పేపర్లలో చూస్తూనే ఉన్నాం. అయినా శాంతిభద్రతల సమస్యను యెన్నికల సమస్యగా కాదు, మామూలు సమావేశాల్లో చర్చించవలసిన విషయంగానైనా తీసికొన్నామా?

'ఏయే దేశాలకు సాంస్కృతిక ప్రతినిధివర్గాలను పంపించాలి? ఏ రకం సోషలిజం మనకు కావాలి? ఏ దేశం నుంచి మనకు అప్పు దొరుకుతుంది? గాంధిగారికి యెన్ని అడుగుల పొడవున స్మారక స్తూపాన్ని నిర్మించాలి?' లాంటి పెద్ద విషయాలను గురించి తప్ప దేశంలో శాంతిభద్రతల వంటి చిన్న విషయాలను గురించి మన నాయకులు పట్టించుకొంటున్నారా? ఈ విషయంలో కూడా

అమెరికన్లు మన వద్ద నుంచి యెంత నేర్చుకోవలసి ఉందో ఆలోచించు.'

'అంతేకాదు. రిపబ్లికన్ పార్టీ తరపున ఉపాధ్యక్ష పదవికి అభ్యర్థి అయిన అగ్న్యూ మీద న్యూయార్కు టైమ్స్ ఒక ఆరోపణ చేసింది. భూముల్ని కొని, అమ్మే ఒక సంస్థలో అగ్న్యూ భాగస్వామిగా ఉన్నాడు. గత పదిహేను సంవత్సరాలుగా ఆసంస్థ చాలా లాభాన్ని గడించింది. అగ్న్యూ మరికొంత మంది వర్తకులు కలసి 1965 లో ఒక భూమిని కొన్నారు. సం 1966 లో అగ్న్యూ గవర్నరుగా యెన్నుకోబడ్డారు. అప్పుడు అతను ఆ భూమి మీదుగా ఒక రహదారిని మంజూరు చేశాడు. అంతేకాకుండా అతను చెస్పీక్ నేషనల్ బ్యాంకు డైరెక్టరుగా ఉన్నపు 1964—66 సంవత్సరాల్లో కౌంటీ ఎగ్జిక్యూటివ్‌గా ఉండి సదరు బ్యాంకులో కౌంటీ డబ్బును డిపాజిట్టు చేయడానికి అనుకూలంగా ఓటు చేశాడు.

'ఈ ఆరోపణలకు అన్నింటికీ రిపబ్లికన్ పార్టీ వెంటనే సమాధానం యిచ్చింది. 1965 లో తాను భూమిని కొన్న విషయాన్ని 1966 యెన్నికల సందర్భంలో అగ్న్యూ ప్రకటించాడు. తరువాత అతను సదరు భూమిని ఒక ట్రస్టుకు అప్పగించాడు. ఆ భూమి అమ్మకంలో లాభం వస్తే యేదైనా ధర్మ కార్యానికి వినియోగించవలసినదిగా కూడా అతను ట్రస్టును ఆదేశించాడు. ఇంతకూ రహదారిని మంజూరు చేసినది అతను కానేకాదు. అతనికి ముందు అధికారంలో ఉన్న డెమోక్రటిక్ పార్టీవారే మంజూరు చేశారు. కౌంటీ డబ్బు డిపాజిట్టు చేసే సుమారు వంద బ్యాంకుల్లో చెస్పీక్ నేషనల్ బ్యాంకు ఒకటి ఆ బ్యాంకు మీద అతను ప్రత్యేకమైన అభిమానాన్ని చూపించ లేదు. అయినా ఆ బ్యాంకులో కౌంటీ డబ్బును డిపాజిట్టు వేయడానికి డెమోక్రటిక్ పార్టీ సభ్యులు కూడా ఆమోదించారు.

'ఏదో ఒక చిన్న భూమి తాలూకు వ్యవహారాన్ని పట్టుకొని అక్కడ యింత తర్జన భర్జనలు జరిపారంటే, అమెరికన్లు యెంతగా వెనుకబడి ఉన్నారో వేరే నేను మీకు చెప్పవలసిన అవసరం లేదు. మన దేశంలో చూడండి! మన దేశంలో చాలామంది నాయకులు తరతరాలు అనుభవించినా తరగనంతటి ఆస్తిపాస్తులను సంపాదించుకొన్నారు. స్వాతంత్ర్యం రాకముందు మామూల్లాగ ఉండే నాయకులు ఇప్పుడు గురపాల్లాగ తయారు అయ్యారు. 'మంత్రుల ఆస్తిపాస్తులను బహిరంగంగా ప్రకటించాలి' అని మన నాయకులు అప్పుడప్పుడు తీవ్రమైన ప్రకటనలు చేసి ఊరుకోవడం లేదా?

ఇక్కడ ప్రజలు అటువంటి చిన్న విషయాల్ని చూసీ చూడనట్లు పోనిస్తున్నారు. అటువంటప్పుడు అమెరికన్లు మన నుంచి యెంత నేర్చుకోవలసి ఉందో ఆలోచించు' అంటూ చూడామణి తిరిగి చెప్పడం ప్రారంభించాడు.

'హంఫ్రీ మంచివాడు. అతను గెలిస్తే బాగా ఉంటుందని చాలా దేశాల పత్రికలు వ్రాశాయి. అయినా యితర దేశాల అభిప్రాయాలను పాటించ



కుండా అమెరికన్లు నిక్సన్ను యెన్నుకొన్నారు.

'ఇటువంటి విషయంలో భారతదేశం యెలా ప్రవర్తించిందో ఆలోచించు. ప్రధాన మంత్రిణి అయిన యిందిరా నెహ్రూ గాంధి ప్రోద్బలంతో కాంగ్రెసు పార్టీ 'జకీర్ హుసేన్‌ను అధ్యక్ష పదవికి నిలబెట్టింది జకీర్ హుసేన్‌ను గనుక మనం అధ్యక్షునిగా యెన్నుకొనకపోతే అరబ్బు దేశాల్లో 'భారత దేశ ప్రతిష్ట' దెబ్బ తింటుంది' అని ఆమె వెంటనే ఒక ప్రకటన చేసింది. దానితో జకీర్ హుసేన్ అధ్యక్షునిగా యెన్నిక అయ్యాడు.

'మన దేశపు అధ్యక్షుని యెన్నుకోవడంలో కూడా మనకు యెటువంటి వ్యక్తి అధ్యక్షునిగా ఉండాలో మన దేశపు అవసరాలను బట్టి ఆలోచించ కూడదు. మనం యెవర్ని అధ్యక్షునిగా యెన్నుకొంటే యితర దేశాలు మన గురించి యేమి అనుకొంటాయో ఆలోచించాలి. అంటే దేశపు అవసరాలు, అభ్యర్థి యొక్క యోగ్యత మొదలైన వాటికంటే, యితర దేశాల్లో 'భారత ప్రతిష్ట' మనకు ముఖ్యం అన్నమాట.


'ప్రతి విషయాన్ని గురించి మనం అంతర్జాతీయ రాజకీయాల దృష్ట్యే ఆలోచిస్తున్నాం గాని దేశాన్ని దృష్టిలో పెట్టుకొంటున్నామా?'

'ఇతర దేశాల అభిప్రాయాలకు విరుద్ధంగా అమెరికన్లు నిక్సన్ను యెన్నుకొన్నారంటే, వారికి మన అంత అంతర్జాతీయ దృక్పథం లేదని రుజువు కావడం లేదా? నెహ్రూ రాజవంశపు పరిపాలనలో భారతీయులు యెంతటి అంతర్జాతీయ వాదులు అయ్యారో ఆలోచించు.'

మరొకమాట. విదేశాల్లో 'భారతదేశ ప్రతిష్ట' విషయంలో మన నాయకులు యెంతగా తాపత్రయ పడుతున్నారో యెప్పుడైనా ఆలోచించావా? కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె, మహాత్మా గాంధి శతవర్థంతి మొదలైన చిన్న విషయాలను తన అనుచరులకు వదిలివేసి, భారతదేశపు ప్రధాన మంత్రిణి యిందిరా నెహ్రూగాంధి సాంస్కృతిక సౌహృందాలు చేసుకోవడానికి సపరివారంగా లాటిన్ అమెరికా వెళ్ళింది. 'ఓహో! భారతదేశం అంటే బుద్ధుడు, అశోకుడు గాంధి మొదలైన వారి దేశం' అని ఆ ప్రభుత్వాలు భారత ప్రధాన మంత్రిణి గౌరవార్థం చేసిన విందుల్లో మద్య మాంసాదులను వడ్డించలేదు. మన దేశపు ప్రతినిధి వర్గానికి ఆ 'చప్పిడ విందులతో' విసుగెత్తి పోయింది. తరువాత వారు తమకు కావలసిన యేర్పాట్లను తామే చేసికొన్నారు. మన ప్రతినిధి వర్గం ప్రవర్తన తరువాత ఆ దేశాల్లో తెలిసి పోయిందనుకో? అయినా, మన దేశపు ప్రతిష్ట గురించి మన నాయకులు యెంత కష్టపడి కృషి చేస్తున్నారో, యెప్పుడైనా ఆలోచించావా?' అంటూ చూడామణి చంద్రావును ప్రశ్నించాడు.

'దాన్ని గురించి తరువాత ఆలోచిద్దాం. ఇప్పుడు వర్షం పడేలాగ ఉంద'ని చిదంబరం లేవగానే మిగిలిన యిద్దరూ అతన్ని అనుసరించారు. ●

అధిక పరిశ్రమచే అలసినను,
వ్యాధులవల్లగాని మరి యే యితర కారణమువల్ల నీరసించినను సేవించదగినది




చట్టవిరుద్ధమైన గర్భస్రావాలు

పవిత్ర భారతదేశంలో ఏటా 40 లక్షల చట్ట విరుద్ధమైన గర్భస్రావాలు జరుగుతున్నాయట. భారత జనాభా 50 కోట్లయితే—65 లక్షల గర్భస్రావాలనీ, అందులో 39 లక్షలు చట్ట విరుద్ధమైనవనీ లెక్కలు తేలాయట. గర్భస్రావ చట్టం నూరేళ్ళ క్రితం బ్రిటిష్‌వారు చేసినదేననీ, దీనిని యీ నెల 11వ తేదీన మరి కొన్ని మార్పులూ, చేర్పులూ చేర్చి పటిష్టం చేయాలని భారతప్రభుత్వం విచారిస్తున్నది. అయ్యా అక్రమ సంబంధాలవల్ల సంతానం కలుగ కూడదంటే చట్ట విరుద్ధమైన గర్భస్రావాలు జరుగకుండా వుంటాయా! ఈ విషయం కేవలం స్వవిషయం అయిందంతే!!

నీటిలో ప్రసవం

భోపాల్‌లో ఒకామె ప్రసవవేదన భరించలేక నూతిలో దూకిందట. మానవేచ్ఛకీ, దైవేచ్ఛకీ పొత్తు కుదరదెప్పుడూ. ఆమె నూతిలోనే చక్కగా ప్రసవించిందట. నీటిపైన్నుమీద ప్రసవించిన ఆమెను, చుట్టు ప్రక్కల వారు పైకి తీశారట. మాతా శిశువులు క్షేమంగానే వున్నారట. దైవేచ్ఛ అలా వున్నప్పుడు జరిగేదంతే!





కేసింగర్‌ని లెంపకాయ కొట్టిన స్త్రీ

బెర్లిన్‌లో క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీసమావేశంలో మాట్లాడుతున్న పశ్చిమజర్మనీ ఛాన్సలర్ కాసింగర్‌ను ఒకామె సాచి లెంపకాయకొట్టిందట. లెంపకాయకొట్టిన కారణం తెలియకపోయినా, పబ్లికుగా అంతమందిలోనూ లెంపకాయ కొట్టినందుకూ, పలువురు చూసిన సాక్ష్యంతో ఆమెకు వెంటనే వో సంవత్సరం జైలు శిక్ష వేశారట. ఆమె ఫ్రెంచి యువతి. పేరు క్లారెఫెల్డ్.

చచ్చి బతికిన స్త్రీ

షిల్లాంగ్‌కు పదహారుమైళ్ల దూరంలో వున్నఒక గ్రామంలో ఒకామె చనిపోయిందట. కొందరు బంధువుల కోసం ఆమె శవాన్ని వుంచారట. బిగుసుకుపోయిన ఆమె శవాన్ని రెండురోజుల తర్వాత (బంధువులంతా వచ్చి చూశాక) సమాధి చేయడానికి క్రైస్తవ మత సంబంధమైన ప్రార్థనలు చేసి, ఆమెశవాన్ని పేటికలో పెడుతుండగా ఆమెలో చలనం కలిగిందట. శ్వాస తీసుకోడం ప్రారంభించిందట. ఆశ్చర్యంతో అట్టే వుండిపోయిన వారిని మరింత ఆశ్చర్యపరుస్తూ ఆమె శవపేటికలో లేచి కూర్చుందట— మన ప్రాణాలు రాత్రిపూట శరీరంలోంచి లేచి తిరుగుతాయనీ, ఒక్కొక్కప్పుడు అవి వెళ్ళిన చోటునుంచి తెల్లారేలోగా తిరిగిరాలేకపోతే శరీరం చనిపోయినట్టే లెక్కని, అదృష్టవశాత్తూ శరీరాన్ని స్మశానం పాలు చేయకుండా వుంటే తిరిగి జీవుడు వచ్చిఅందులో ప్రవేశిస్తాడనీ మనవాళ్ళు కథలుగా చెప్తారు— అందులో నిజముందన్న మాటేగా!

ఆవు చనిపోయిన సమయంలో ఆకాశంలో జ్యోతులు!

బ్యూనోస్ ఏర్స్(అర్జంటైనా)లో రోసారియో రేవుపట్టణానికి సమీపంలో వున్న రోల్డాన్ అనే గ్రామంలో హాంబర్టోదామియాని అనే వ్యవసాయదారుని ఆవు ఒకటి అతనింటికి అరమైలు దూరంలో చచ్చి పడి వుందట. (అక్టోబరు 19 తేదీ) ఆ ఆవు ముందు కాళ్ళ పైభాగం ఎముకలు తొలగి వున్నాయట. ఆవు పడివున్న చోట పచ్చిక బిళ్ళలు బిళ్ళలుగా, గుండ్రంగా కాలివుందట. అంతే గాక భూమిమీద పెద్దగా కత్తితో నరికినట్లు గుర్తులున్నాయట. ఆవు చనిపోయిన సమయంలో ఆకాశంలో జ్యోతులు వంటివి చూశామని చుట్టుపక్కల యిళ్ళవాళ్ళున్నారట. ఈ పచ్చిక కాలి బిళ్ళలుగా వున్న ప్రదేశంలో కొద్దిరోజులకు కుక్కగొడుగులు మొలిచి అవి బాగా ఎదిగాయట. ఈ విషయాన్ని అంతా భయంకరంగా చెప్పుకుంటున్నారు. ఈ కుక్కగొడుగుల్లో కొన్నిటిని టోరల్ విశ్వవిద్యాలయానికి పంపారట. కూడా.

అసహజపు కట్టులోని మర్మం

బస్సులకి ప్రయాణం చేస్తున్న వో ప్రయాణికుని కాళ్ళకున్న బాండేజీ కట్లు చాలా అసహజంగా వున్నాయని అనుమానించి అతన్ని చిత్తూరు స్టేషను తీసుకుపోయాడట అదే బస్సులో ప్రయాణం చేస్తున్న ఒక పోలీసు. తీరా ఆ కట్లు విప్పిచూస్తే అతని బాధేమిటో తెలిపోయింది. 10 తులాల బరువున్న యాభై బంగారు కణికలు దొరికేయటా కట్లలో. మరి అంతబరువు బాధే కదా!



సభ పూర్తయేసరికి...?

కౌలాలంపూర్ (మలయా)లో ఒకసభలో క్షయ నివారణ యూనియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు ప్రపంచంలో క్షయ విపరీతమయ్యిందని నిముషానికి కనీసం ఒక వ్యక్తయినా చనిపోతున్నాడని చెబుతూ "ఈ సభ పూర్తయ్యేసరికి కనీసం పదివేల క్షయ రోగులైనా చనిపోయి వుంటారు" అన్నారట. ఇటీవల చూపిన లెక్కల ప్రకారం ప్రపంచంలో రోజుకు లక్షా ఏనభైవేలమంది పుడుతున్నారటగా!

అధ్యక్షులపై హత్యా ప్రయత్నాలు

ఇటు పాకిస్తాన్ ప్రెసిడెంటు అయూబ్ ఖాన్ మీాదా, అటు అమెరికా అధ్యక్షుడు నిక్సన్ మీాదా



హత్యాప్రయత్నాలు జరిగాయి. నిక్సన్ యింకా కుర్చీలో కూర్చోవేలేదు. రాజకీయాలు రానురానూ చదరంగంలా తయారై చావులు కోరుతున్నాయి.

పాతిక హత్యలు చేసిన హంతకుడు

బొంబాయి ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటు కోర్టులో సింధి దార్జీయే అనబడే రామన్‌రాఘవ్ అనే అతను తను బొంబాయిలో చేసిన పాతిక హత్యలు గురించి క్షుణ్ణంగా వివరించాడట. తన కాళ్లకు కట్టబడిన యినపగొలుసును చేతో పుచ్చుకుని గర్వంతో హిందీలో అతను చెప్పాడట. ఒక్క జూలై ఆగష్టు నెలలలోనే 12 మందిని చంపాడట. యీ మహా వీరుడు. తన సొంతవూరు తిరునల్వేలికి చెందిన కార్తికేయనల్లూరట. ఈతని వీరగాథ వినడానికి మండుటెండను కూడా లెక్క చేయక, వేలాది ప్రజలుకోర్టు బయటనిలబడ్డారట!

తల్లినుండి పిల్లకు పారంపర్యా వుడ్‌వార్డ్స్' వార్త వాడుకగా వస్తోంది

మీా శిశువును

వుడ్‌వార్డ్స్

గ్రైప్ వాటర్‌తో

ఆరోగ్యంగాను, ఆనందంగాను వుంచండి

తరతరాలనుంచి తెలివైన తల్లులు తమ శిశువులకు వుడ్‌వార్డ్స్' గ్రైప్ వాటర్ను వాడియున్నారు. వుడ్‌వార్డ్స్' కడుపులో కుట్టు నొప్పి, పైత్యం, వాయువు మరియు పళ్ల వచ్చునప్పటి అవస్థలు, ఈ బాధల నుండి తక్షణ విముక్తి కలిగిస్తుంది.





సురక్షితంగా వుండండి.
నిబ్బరంగా వుండండి.
సర్వదా ఒక సీసాను
దగ్గిరుంచుకోండి.

వుడ్‌వార్డ్స్' గ్రైప్ వాటర్
తెలివైన తల్లులు
వంద ఏళ్లకు మించి
వాడుతున్నారు.

AT. 30 TL



అప్సర మాటలతో కళింగదత్తునికి కొంచెం వూరట కలిగింది. మయుడు తిరిగి వెళ్లిపోయాడు. కుమార్తెకు కళింగసేన అని పేరు పెట్టాడు. ఆమె అతని కళ్లను చల్లబరచే వెన్నెల తీగలాగ దినదినాభివృద్ధి చెందుతూ వుంది.

ఒకనాడు కళింగసేన మేడమీద విహరిస్తూ వుంది. ఆకాశంలో అటు వెళ్ళుతున్న మయుని కుమార్తె సోమప్రభ కళింగసేనను చూచింది. ఆమెతో స్నేహం కడుదామని ఆమెకు తోచింది. వెంటనే ఆకాశంనుంచి దిగివచ్చి, మానవస్త్రీ వేషం ధరించి కళింగసేనవద్దకు వచ్చింది. ఆమెతో చెలిమి చేసింది. పరస్పర విశ్వాసం, సద్భావం, ప్రేమ, ప్రణయం అనే దినుసుల్లో తడిగిన ప్రీతిలత స్నేహమనే అమృతధారతో పెరుగుతూ వచ్చింది.

ఒకనాడు వారిద్దరూ ఏవో ముచ్చట్లాడుతున్నారు. అప్పుడు సోమప్రభ రాజకుమారితో ఇలా అన్నది. "రాజపుత్రీ "మనం రహస్యంగా ఇక్కడ కలుసుకుంటున్నాము. మన స్నేహం ఇంతవరకు రహస్యంగా బాగానే కొనసాగుతూంది. ఈ స్నేహం బహిరంగంగా అందరికీ తెలిసిపోతే స్నేహం కొనసాగదు. వింటు కంటావా, రాజువారితో స్నేహాలు భయంకరమైనవి. రాజసేవ పాముల సహవాసంటిది. కష్టం కలిగించే టువంటిది. దీనికొక దృష్టాంతం చెబుతాను విను

పూర్వం పుష్కలావతి అనే పట్టణంలో గూఢసేనుడనే రాజకుమారుడు ఉండేవాడు. అతనికి ఒక వణిక్పుత్రునితో స్నేహం కలిగింది. రాజకుమారుడే కోరికోరి అతనితో స్నేహం కట్టాడు. వణిక్పుత్రుడు మనసారా రాజపుత్రుని హితం కోరుతూ, మైత్రి పెంచుకుంటూ వుండేవాడు.

రాజపుత్రునికి వివాహం ఏర్పాటయింది. పెళ్లివారు కన్య ఇంటికి తరలి వెళ్లారు. రాజపుత్రుడు, తన వైశ్యమిత్రునితోపాటు వెళ్లాడు. అప్పుడు ఉదయపర్వతంపై చంద్రుడు తొంగి చూచాడు. ఆ ఉదయపర్వతంతో పోటీపడుతున్నట్లుగా రాజపుత్రుడు చంద్రునివంటి శ్వేతఛత్రంతో బయలుదేరాడు.

దారిలో ఆ రాజకుమారుడు అలసిపోయి ఒక చోట తన సైన్యంతో పాటు విడిశాడు. అతనివద్ద మిత్రుడు దాది మొదలయిన పరివారం ఉంది. రాజకుమారుని మనస్సంతా పెళ్లిమీదే వుంది. మహోత్సాహంతో వున్నాడు. నిద్రపట్టలేదు. దాదితో "నేను ఒక ఆశ్చర్యకరమైన కథ చెబుతాను. నీవెంతో సంతోషిస్తావు. విను" అంటూ ఏదోకథ మొదలుపెట్టాడు. కాని, రాజకుమారుడు మొదటే అన్యమనస్కుడై వున్నాడు. అందులోను మద్యపానం చేశాడు. వెన్నెలతో మత్తు బాగా ఎక్కింది. కథ చెబుతూ చెబుతూ నిద్రపోయాడు. దాదికూడ నిద్రపోయింది. ఒక్క వణిక్పుత్రుడు మాత్రమే మేల్కొని వున్నాడు.

అప్పుడతనికి ఆకాశంలో ఎవరో స్త్రీలు మాట్లాడుతున్నట్టు వినబడింది. "ఎక్కడికో వెళ్ళుతున్న వాళ్లం, ఈ రాజపుత్రుడు కథ ఏదో చెబుతాడు, విందాము అని ఆగాము. ఇతడేమో మత్తెక్కి నిద్రపోయాడు. చెబుతానని చెప్పి ఆశపెట్టి వూరికే వుండిపోయేవాడిని వనదేవతలు శపిస్తారు. ఇతడు రేపు దారిలో ఒక ముత్యాల దండ చూస్తాడు. అది ఎంతో ఆకర్షకంగా ఉంటుంది. దానిని తీసుకొని మెడలో వేసుకుంటాడు. అదే యమపాశమై ఇతనిని యమలోకం చేరుస్తుంది. ఈ గండం తప్పించుకున్నాడా, దారిలో కనిపించే ఒక మామిడి చెట్టు పళ్లను తింటాడు. వాటిని తినీతినగానే మరణిస్తాడు. ఆ గండమూ గడిచిందా, ఇతడు విడిదిలో ప్రవేశిస్తున్నప్పుడే ఇల్లు కూలి చనిపోతాడు. అదీగడిచిందా, పడకగదిలో ప్రవేశించగానే నూరుమార్లు తుమ్ముతాడు. అప్పుడు ఎవరైనా 'చిరంజీవ!' అనకపోతే అక్కడే తారుమంటాడు. ఈ వశ చిత్తం గలవాడి ఈ శాపాలను మళ్లించడానికి ప్రయత్నించేవాడుకూడా కష్టాలు పొంది మరణ సంశయంలో పడుతాడు."

వైశ్యపుత్రుడు ఆకాశంలో దేవతాస్త్రీలు పెట్టిన శాపాలు విన్నాడు. రాజపుత్రునికి చెప్పకుండా రహ

క్షేమంగా ఆ శాపాలను తిరుగుడు చేయదలిచాడు.

తెల్లవారింది. రాజకుమారుడు పరివారంగా బయలుదేరాడు. వణిక్పుత్రుడు రాజ కుమారుని నీడలాగా వెన్నంటే వున్నాడు. రాత్రి దేవ వనితలు శపించినట్టే, ఒక చోట ముత్యాలదండ కనిపించింది. "మిత్రమా ఈదండ తీసుకోవద్దు. అది ఏదో మోసము ఉంటుంది" అని హెచ్చరించాడు వణిక్పుత్రుడు. రాజకుమారుడు తన మిత్రుని మాట విన్నాడు. దానిని తాకలేదు. మరికొంతదూరం పోగా పళ్లతో వంగిపోయిన మామిడిచెట్టు కనిపించింది. రాజకుమారుడు మామిడిపళ్లు తినబోయాడు. వణిక్పుత్రుడు నివారించాడు. ఇలా రెండవ గండమూ గడిచింది. పట్టణం చేరుకున్నాడు. విడిదిలో ప్రవేశిస్తుండగా వణిక్పుత్రుడు అతనిని ఆపాడు. రాజ కుమారుడు చూస్తుండగా ఆ యిల్లు కూలిపోయింది.

వివాహం వైభవంగా జరిగింది. నూతన వధువుతో రాజపుత్రుడు మామగారి అంతఃపురంలో వుండిపోయాడు. ఆరాత్రి నూతన దంపతులు శయనాగారం చేరారు. వణిక్కుమారుడుకూడా—రాజపుత్రుని ప్రాణరక్షణలో నిమగ్నుడై వున్నాడు గనుక—శయనాగారంలో రహస్యంగా ప్రవేశించి వాళ్లకు కనపడకుండా ఒకమూలన పడుకుని, మేల్కొని వున్నాడు. ఇంతలో రాజపుత్రునికి తుమ్ములు తోసుకొనివచ్చాయి. ఒకటి, రెండూ..... నూరు తుమ్ములు తుమ్మాడు. అప్రమత్తుడైన వణిక్కుమారుడు నూరుసార్లూ చిరంజీవ అన్నాడు. దానితో శాపాలన్నీ పూర్తిగా విరగడైపోయాయి. ఆ మిత్రశ్రేష్ఠుడు రాజకుమారుని శాపాలన్నీ పోగొట్టి అతని ప్రాణాలు కాపాడాడు. అప్పుడు శయనాగారంనుంచి వెళ్లిపోవడానికి వీలులేనందువల్ల అక్కడే ప్రచ్ఛన్నంగా పడుకున్నాడు.

ఉదయం వణిక్పుత్రుడు పడకగదినుంచి బయలుదేరాడు. రాజకుమారుడు అతనిని చూచాడు. వెంటనే అతని మనస్సు క్రోధంతో వ్యాకులమై పోయింది. అంతః పురపాలకులను పిలిచాడు. "ఈ పాపిష్ఠుడు అంతఃపురంలో దాక్కొని ఏమి చేస్తున్నాడు? వీనిని వెంటనే వధించండి" అని కనుబొమలు క్రోధంతో అలల్లాగా తిరిగిపోగా వుత్తరువు చేశాడు.

"యాస్ప్రిన్" గురించి నిజానిజాలు

ఏదో ఒక టైములో 'యాస్ప్రిన్' మాత్రలు వాడనివా రుండరు. ప్రపంచంలో మందులన్నిటికంటే ఎక్కువగా వాడబడుతున్నది 'యాస్ప్రిన్' అంటే ఆశ్చర్యంగా వుందా? ఐతే వినండి. ఒక్క అమెరికాలోనే సాలీనా ఉత్పత్తి అయ్యే 'యాస్ప్రిన్' 30 మిలియను పౌన్లు; అమెరికన్లు 15 బిలియను 'యాస్ప్రిన్' మాత్రలు మింగుతున్నారు. ఇవికాక 'యాస్ప్రిన్' అనేక మందుల్లో కలుస్తుంది. అయితే 'యాస్ప్రిన్' ఈ నా టి ది కా దు. 'యాస్ప్రిన్'లాంటి మందులు నొప్పులకి, జ్వరాలకి వాడవచ్చునని రెండు శతాబ్దాల క్రితమే తెలిసింది. 'శాలిక్స్' లేక 'విల్లో' అనే మొక్కబెరడునుంచి చేసిన కషాయాన్ని జ్వరానికి వాడేవారు. జ్వరాలకి, నొప్పులకి ఉపశాంతి కలిగించే శక్తి యిందులోఉండే 'శాలిసిలిక్' ఆసిడ్‌వల్ల కలుగుతుందని ఒక శతాబ్దం క్రింద కనిపెట్టారు. శాలిసిలిక్ ఆసిడ్‌కి సంబంధించినవి, దానిలాగే పనిచేసే పదార్థాలు ఇంకా చాలా మొక్కల్లోవున్నాయి. అయితే, యిప్పుడు శాలిసిలిక్ ఆసిడ్‌ని మొక్కల్లోంచి తియ్యక్కర లేదు. దాన్ని కృతకంగా రసాయనశాలలో తయారుచేసే పద్ధతి చాల సంవత్సరాల నుంచి వాడుకలో వుంది. అయితే ఈ శాలిసిలిక్ ఆసిడ్ నోటిలోను, కడుపులోను మంట పుట్టిస్తుంది. అందువల్లనే యిది ఎక్కువ వాడుకలోకి రాలేదు. కాని దాంట్లోంచి 'అసిటిల్ శాలిసిలిక్ ఆసిడ్' అనే పదార్థాన్ని జర్మనీలో 70ఏళ్ల క్రిందట తయారు చేసారు. దానికే 'యాస్ప్రిన్' అని పేరు పెట్టారు. అదే యిప్పుడు దాదాపు 50 పేర్లతో చలామణి అవుతోంది. దీనికి శాలిసిలిక్ ఆసిడ్‌కి వుండే గుణాలన్నీ వున్నాయి. ఆస్ప్రిన్ కూడా ఒక్కసారి మింగితే కడుపులో మంట కలిగిస్తుంది; కాని ఈ రోజుల్లో వచ్చే మాత్రలు గొంతులో వేసుకోగానే కరిగిపోయి మంట లేకుండా చేస్తాయి. అందుకనే వాటి వాడకం యింత విపరీతంగా పెరిగిపోయింది.

యాస్ప్రిన్ చాలా ప్రమాదకరమైనదనీ, గుండెకి మంచిది కాదనీ, అనేక ఊహలు ప్రచారంలో వున్నాయి. వాటిలో కొంత నిజం వుంది. కొన్నింటికి ఆధారం లేదు. కొంత మందికి యాస్ప్రిన్ సరిపడదు. అలాంటి వాళ్లు వాడితే నిజంగా ప్రమాదమే.


ఇక గుండెకి ప్రమాదమూ అంటే, దాన్ని గురించి మనకి తెలియదనే చెప్పాలి. నిజానికి యాస్ప్రిన్ నొప్పులనీ, జ్వరాలనీ ఎలా తగ్గిస్తుందో యింకా శాస్త్రజ్ఞులకి పూర్తిగా తెలియదు. ఇది తెలుసుకుందుకే అనేక దేశాల్లో ముమ్మరంగా పరిశోధనలు జరుపుతున్నారు. ఇలాంటి పరిశోధనలకి చాల ప్రతిబంధకాలున్నాయి. అసలు నొప్పి అంటే ఏమిటి? సూక్ష్మజీవులు దాడి జరిపినపుడు దాన్ని ఎదుర్కోడానికి శరీరంలో కలిగే రసాయన చర్య లేమిటి? ఇలాంటి ప్రశ్నలకి సమాధానాలు దొరికినపుడే యాస్ప్రిన్‌లాంటి మందులు పనిచేసే విధానంకూడా తెలుసుకోడానికి వీలవుతుంది.

ఇంతవరకు మనకి తెలిసినదాన్ని బట్టి చెప్పాలంటే, యాస్ప్రిన్ జ్వరాన్ని కలిగించే సూక్ష్మజీవులమీద యేవిధంగాను పనిచేయదు. అది చెయ్యగలిగిందల్లా ఒక్కటే. సూక్ష్మజీవుల దాడిని ఎదుర్కొని తన్ను తాను రక్షించుకోడానికి శరీరం తీసుకునే చర్యల ఫలితంగా జ్వరం, నొప్పి వంటి బాధలు కలుగుతాయి. యాస్ప్రిన్ యిలాంటి రక్షణ చర్యలు తీవ్రరూపం చెందకుండా చేస్తుంది. చర్మంలో నెత్తురు బాగా ప్రవహించేట్లు చేస్తుంది. చెమట ఎక్కువగా పట్టిస్తుంది. కీళ్లలో నొప్పులు, వాపులు తగ్గించి సులువుగా కదిలేట్లు చేస్తుంది. పైగా యిది తొందరగాను, శక్తివంతంగాను పని చేస్తుంది. ఖరీదు తక్కువ. మార్ఫిన్ లాంటి కొన్ని మందుల్లాకాక, యిది వ్యసనంగా తయారయే ప్రమాదం లేదు. అందుకనే దీన్ని అవసరమైనప్పుడల్లా స్వేచ్ఛగా వాడచ్చు. 'యాస్ప్రిన్' మొత్తం మీద చాల ఉపయోగకరమైన మందు అనడంలో యే మాత్రం సందేహం లేదు అని దీన్ని గురించి పరిశోధనలు జరుపుతున్న శాస్త్రజ్ఞులు అంటున్నారు.

—డా॥ ఆర్. ఎల్. ఎన్. శాస్త్రి.

చేతి గడియారం

రు 6/- లకు మాత్రమే




5 జ్యూయల్స్‌గల చేతి గడియారం, 5 యేండ్ల గ్యారంటీతో రు.6/-లకే మా చెయిన్ పద్ధతి స్కీముద్వారాపొందండి. పోస్టేజి రు 1.15 అదనం.

గం : మా హనిమూన్ సెంట్ వ్యాపారాభివృద్ధికై యీస్కీము ప్రవేశపెట్టబడింది. ఇష్టంలేనివారికి డబ్బు వాపసు చేయబడును.

SWISS WATCH TRADING CO.
P B. 87 (APT) Jullundur City

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్



ప్రపంచ విఖ్యాత 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ (జపాన్ మాడల్) SONEO' ట్రాన్సిస్టర్ ఇండియాలోకూడా నెలకు రు 10/- వంతున చెల్లించి పొందగలరు. ప్రణాళిక ఉచితముగ పంపబడును. పట్టణానికి పంపబడును.

వివరములకు:

SONEO INDIA
P. B 1142, (WAP) Delhi—6.

ఆపరేషన్ లేకుండా!

శ్రీ సంజీవి-నెం 1
సంతానపరిమితికి

సంతాన పరిమితి సులభము సాధ్యము. ఈ ఔషధం మన మహాఋషులు లేనాడో వివరించిన మూలికా యోగములలో వేదత్వప్రచారము, అతి ముఖ్యమైన మహాయోగము. ఆరోగ్యభంగ మేమాత్రం లేదు. ఔషధ సేవ 3 రోజులు మాత్రం. పత్యం లేదు. సంతానం కలుగదు. 10 సంవత్సరముల నుండి, వైద్య సోదర, సోదరీమణులచే ప్రశంసింపబడుచున్న దివ్యౌషధం.

వెల: రు. 10–00 పోస్టేజి ప్యాకింగ్ అదనం.

శ్రీనాగార్జున మూలికా కుటీరం,

రైల్వే స్టేషన్ వద్ద,

రామాలయం వీధి. **తెనాలి-2.**

...బృహత్కథామంజరి

రాజభటులు వణికు త్రుణ్ణి పట్టుకొని కట్టివేశారు. అప్పుడు అతడికి ఆలోచనలు పరిపరివిధాలుగా కలిగాయి. "ఆహా! రాజగృహాలలో వుండడం ఎంత కష్టమయినపని! పాములతో మసలు కోవచ్చు. గాలికి ఎగిసి పాకిపోయే నిప్పు మంటలవద్దనైనా జాగ్రత్తగా వుండవచ్చు. మదంతో నిత్యం ఊదిపోతూ కుటిల మనస్సుతో కరకుబారిన రాజులవద్ద మెలగడం కష్టం!"అని తలపోశాడు.

"ఏమైనాసరే, రాజకుమారునికి సంగతంతా విశదపరుద్దాము" అనుకుని, తను అతనికి చేసిన మేళ్లన్నీ చెప్పాడు. రాజపుత్రుడు ఆ మాటలలోని నిజం గ్రహించాడు. సంతోషించాడు. మిత్రుణ్ని కూడా సంతోషపెట్టాడు కట్లు విప్పించి, వధ దండు రద్దు చేసి.

"రాజకుమారీ, అందువల్ల రాజులతో స్నేహం కాపాడుకోడం కష్టం. నిద్రపోతున్న సింహాన్ని కౌగిలించుకుని ఎవడు పడుకుంటాడు?"

కళింగదత్త తనయ కళింగసేన సోమప్రభ మాటలు విన్నది. "సఖి, నీవు చెప్పినది నిజమే. రాజులు కృతఘ్నులు. వారికి మనసు శూన్యం. పైకి ప్రియంగా కనిపిస్తారు. కాని, లోపల భయంకరులు. ఎంత చేసినా మెప్పించడం కష్టం. ఇక వికారాలు చూద్దామా! అసంఖ్యాకం! మిత్రులను కూడా ద్వేషిస్తారు. పిశాచాలలాగే భయంకరులు. రాజపుత్రులవంటి పిశాచాల కథ ఒకటి చెబుతాను విను:–

పూర్వం యజ్ఞస్థలమనే ఒక గ్రామంలో ఒక బ్రాహ్మణుడుండేవాడు. అతడు అంత కలవాడు కాడు. ఒకనాడు అతడు కట్టెలు కొడుతుండగా, గొడ్డలి పెట్టు కట్టె కొసకు తగలడానికిమారు అతని పిక్కకు తగిలింది. దానితో అతనికి పెద్ద గాయమైంది. ఎన్ని చికిత్సలు చేసినా గాయం మానలేదు. చాలా చిక్కిపోయాడు. ఆ వ్రణం క్రమంగా నాడీవ్రణం (నారికురుపు)గా మారింది. దాని బాధ మరీ ఘోరం. వైద్యులందరూ చేయి వదలిపెట్టారు.

అప్పుడు అతని మిత్రుడొకడు సలహా యిచ్చాడు: 'మిత్రమా, ఈ వ్రణం సాధారణ చికిత్సకు లొంగేది కాదు. భూత ప్రేతపిశాచాలను సాధించడంవల్ల మానేట్టుంది. కనుక నీకు ఒక ఉపాయం చెబుతాను. ఒక పిశాచాన్ని స్వాధీనం చేసుకో. అప్పుడుగాని నీ నాడీ వ్రణం మానదు" అని ఉపాయం చెప్పాడు.

మిత్రుని మాటలతో అతనికి తెలివి వచ్చింది. అతనిమాటలమీది గురితో బలి పుష్పాది అర్చనతో ఒక మహాపిశాచాన్ని సంతోషపెట్టి, దాని అనుగ్రహం సంపాదించాడు. పిశాచం వరమిచ్చింది. ఔషధాలు ఎన్నో ఇచ్చింది. ఆవరంతో, ఆమందులతో బ్రాహ్మణుడు వ్రణం మాని తిరుగుతూ, తన వ్యవహారాలు చూసుకొంటున్నాడు.

పిశాచాలు పట్టుకుంటే వదలవు. ఆ పిశాచం ఒకమారు అతనికి కనిపించి, "నాడీ వ్రణం ఒకమారు మానినా, మరొకచోట తలయెత్తుతుంది. ఏదీ నీకూ అలా జరిగిందేమో చూపు" అని బలవంతం చేసింది. బ్రాహ్మణుడు రెండవ వ్రణం ఎక్కడ చూపగలడు? అప్పుడు పిశాచం "బాపడా, రెండవ నాడీ వ్రణం చూపకపోయావో నా కోపాగ్నిలో నేయి అయి పోతావు. ఇక వుండవు"అని బెదిరించి వెళ్లిపోయింది.

పిశాచం మాటలకు బ్రాహ్మణున్ని మళ్లీ చింతాగ్ని దహించి వేసింది. ఏమీ తోచలేదు. ఇల్లు చేరుకున్నాడు. నిట్టూర్పులతో పెదవులు వాడిపోయాయి. "ఈ పాపి నన్ను పట్టుకున్నాడు. నాడీ వ్రణం ఎక్కడ చూపను?" అనుకుంటూ వ్యాకులంలో పడ్డాడు. ధైర్యం పోయింది. జ్ఞాపకశక్తి తగ్గిపోయింది.

ఆ బ్రాహ్మణుని కుమార్తె తన తండ్రి పరిస్థితి చూచింది. వివరాలు తెలుసుకొంది. ఆమె చాల గండ్ర మనిషి. "నాన్నా, నీవేమీ భయపడవద్దు. నీవు పిశాచాన్ని రమ్మను. నేను నాడీవ్రణం చూపుతాను" అనిధైర్యం చెప్పింది. బ్రాహ్మణుడు సంతోషించి వెళ్లి ఆ పిశాచాన్ని ఆహ్వానించాడు.

పిశాచం వచ్చింది. బ్రాహ్మణుని కుమార్తె ఏకాంతంలో వుంది. మొండితనం ముప్పిరిగొన్న ఆ పిశాచం బ్రాహ్మణకుమార్తె వద్దకు వెళ్లింది. "ఏదీ నాడీ వ్రణం చూపించు?" అన్నది పిశాచం.

బ్రాహ్మణ కుమారి గడుసుది. తన వరాంగం చూపి, "మిత్రుడా, ఈ నాడీవ్రణం మాన్పించు" అన్నది. పిశాచం నిజంగానే నమ్మింది అది నాడీ వ్రణమని. దాని అమాయకపు మాటలకు మోసపోయి కష్టపడి మందులెన్నో సంపాదించి తెచ్చి, చికిత్స ప్రారంభించింది. ఎంతకాలానికి అది మానలేదు. పిశాచం దిక్కుతోచనట్లయింది. ఇలా అనుకుంది.

"ఏమిటి నా వెర్రి! జనం ఎక్కడనుంచి పుడతారో, ఎక్కడ ప్రళయం అవుతారో, అలాటి సంసారచక్రాన్ని మందులతోమూయడం సాధ్యమా?" అయినా, ఎంతోకాలం శ్రమ పడింది. ఎంత చేసినా, నిరర్థకమయింది. పిశాచం భయపడిపోయి, తన మొండితనాన్ని తిట్టుకుంటూ కాలికి బుద్ధి చెప్పింది.

"చెలి, రాజవంశం వాళ్లు కూడా ఇలాగే మొండితనం మూర్తీభవించిన పిశాచాలవంటివారు. ఇక రాజకుమారులందామా, వాళ్లమనస్సు ఎప్పుడూ కలుషమే. వారిస్నేహం ఒక ముహూర్తకాలంకన్నా హెచ్చు వుండదు. వారికి సిగ్గనేదే లేదు. ఒకరితో నేస్తంకట్టరు. దినానికొకరు. ఇలా ఎందరో. అందువల్లే, లోభులూ, రాజులూ, వారాంగనలు దూరంగావుంటేనే మంచివాళ్లు అని అంటారు.

కళింగసేన చెప్పిన కథకు అసురకన్య నవ్వుకుంది. ఆకాశం సంధ్యారుణం కావడం కనిపించింది. "చెలీ, కమలినీకాంతుడు అస్తాచల శిఖరంలాగా అయ్యాడు. వెళ్తాను. మళ్ళీ వస్తాను. అరవై యోజనాలు వెళ్లాలి." అని అంటూ గగన మార్గం ప్రవేశించి మాయమైపోయింది.

(ఇంకా వుంది)

ప్రశ్నావళి ?

కె. రామలక్ష్మి

ఎస్. ఆర్, నెల్లూరు

మీరు ఎక్కువగా మీ స్త్రీలను పొగుడుతూ ఏ కథ రాసినా అలాగే ఉంటుంది. మీకు మగవారిమీద ఈర్ష్యనా?

అవును! సహజమేకదా?

ఒ. వి. జి, కదిరి

ఆంధ్ర రచయిత్రుల సమాచార సూచిక అను గ్రంథాన్ని ప్రచురించారా! వరంగల్లు రచయిత్రుల సభలో దానిని ఆవిష్కరించారని విన్నాం నిజమేనా?

నిజమే. కాపీలకి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, కళాభవన్, సైఫాబాదు. హైదరాబాదు-4 కు వ్రాయండి. మూడు రూపాయిలు పంపితే రిజిస్టరు పోస్టులో మీకు మీ కాపీ అందవచ్చు.

కె వి. ఆర్, కాకినాడ

మనిషికి వర్తమానంలో తృప్తి ఉండనే ఉండదా?

ఉండదు. రేపల్లా నిన్న నయేదాకా ఈ నాటి అదృష్టాన్ని గుడ్డిగా కాలదన్నుకుంటూనే ఉంటాం మనం.

పి. డి. ఎస్, రాజమండ్రి

బంధుత్వంకంటే చాలామంది స్నేహానికి ప్రాధాన్యమిస్తూ ఉంటారెందుకు?

స్నేహంలో అందరు చుట్టాల్లా ఉంటారు. పైగా స్నేహం అధికం. అదేకదా ప్రపంచ హృదయాలని కట్టిపడవేసే బంగారు దారం!

బి. ఆర్. కె, రాజమండ్రి

దానంచేసి చెప్పుకోవడంతప్పా?

చెప్పుకుందుకనే కదా నేడు చాలా మంది ప్రముఖులు దానధర్మాలు చేయడం— పబ్లిసిటీ లేనిదే ఈ ప్రపంచంలో ఏమీ జరగదు బ్రదర్. అది ఒకటుంది— చేయకుండా చేసాననేవాడు అధముడు; రవంత చేసి అకొండంత చేశాననేవాడు గర్వి. ఎంతోచేసి కూడా కొంచెం చేసాననుకునే వాడే సుజనుడు.

ఎల్. డి, భద్రాచలం

కోపం వస్తే పనిచెడుతుందంటారు నిజమేనా?

నిజమే. ఎంత కోపం వచ్చినా కార్యవాది పైకి తేలడు— సమయం వచ్చినప్పుడు జగాలని అదరకొట్టే అగ్ని పర్వతంలాగా అణిగి ఉంటాడు.

యస్. బి. ఎస్. అనంతపురం

నేను పెండ్లి చూపులకి వెళ్ళాను. అమ్మాయినచ్చింది. ఆపిల్లతల్లి తండ్రులు నాకేం కావాలని అడిగారు. ఏమి అడుగవలెనో చెపరా?

అది తెలియకా ఈ ప్రశ్న. దొంగతనంగా కట్నమిమ్మనండి! అదెగా కావాలి. ఇంకా కావలిస్తే మీ అర్హతలను పట్టి— స్కూటరో కారో చిన్నయిల్లో, విదేశయాత్రో..... యథాశక్తి కోరండి బాబూ, సిగ్గెందుకు?

యం. ఎస్, కాజీపేట

ఈనాడు సెక్సు పత్రికలు చాలా వస్తున్నాయి. కారణం?

చదివే వాళ్లున్నారు. డబ్బు చేసుకోవాలని కోరిక ఉన్న ప్రచురణ కర్తలూ, సంపాదకులం అని పించుకుందుకు సిగ్గులేని సంపాదకులూ, పేరు పెట్టి కథలు రాయడానికి తెగించిన రచయితలూ ఉన్నారు. అంచేత వస్తున్నాయి— కోకొల్లలు.

బి. ఏ, కొటేరు

మన నాయకుల లెక్కప్రకారం ఎంతో పురోగమించవలసిన మనదేశం నానాటికి తిరోగమనం పట్టుటకు కారణం!

తిరోగమన వాదుల విజృంభణే. వెనక్కు వెళ్లిన కొద్దీ— గొప్ప వాళ్లం అని తలపోస్తూ ముందుకి పోతున్న కాలాన్ని వెనకటి ప్రమాణాలతో కొలుస్తున్నారు. ముందు చూపు చూడమంటూ వెనక్కి చూస్తున్నారు. కర్మ!

జి. పి. మచిలీపట్నం

ఈ కాలంలో నిజాయితీకి నీతికి విలువ పోయింది. దుర్మార్గానికి అబద్ధానికి విలువ వుంది. మరి సన్మార్గానికి పోయిన వారు అధోగతికి పోవలసిందేనా?

అంతే మరి కడుపుపిండాలి కక్కూర్తి దండగ కదా!

కె. బి. చిరావూరు

అక్కయ్యా నాకు దేవుడంటే చాలా నమ్మకం. కాని మా మేష్టారు దేవుడు లేడంటారు. నేను ఏం సమాధానం చెప్పాలి?

సమాధానం ఎందుకు చెప్పాలి తమ్ముడు, వారి నమ్మకం వారిది, నువ్వు లేడంటే నమ్మకు, ఆయన ఉన్నాడంటే నమ్మరు.

కె. ఎస్. ఎస్. ఆర్, చిలువూరు

27—9—68 పత్రికలో ఒక సమాధానం...తెలుగు భాషలో మృదువైన పదాలు ఉన్నాయిగా. మంచి భాషలో సమాధానం ఇవ్వవలసింది...

మాటలు లేకేం? కొందరికి చురకలు కాని అర్థం కావు అందుకే ఆలా వ్రాశాను బ్రదర్ సారీ.

ఎస్. ఎల్. సిహెచ్, హైదరాబాదు

ఏ మానవుడైనా ఒక తప్పు చేస్తే ఆ తప్పునే పట్టుకుని అనేక విధముల వేళాకోళం చేసే వారిని ఏం చేయాలి?

ఏం చెయ్యొద్దు వారిని ఇగ్నోర్ చేయండి. అటువంటి వారి దృక్పథం సంకుచితమేకాక బుద్ధి నీచము, స్వభావం మూర్ఖమూ అని తెలుసుకోవాలి దుష్టునికి దూరంగా ఉండడమే మందు. ఇలాంటి వాళ్లే ఓ పట్నాన ఎదుట వారిని పశ్చాత్తాపన పడి బాగుపడనీయరు.

యస్. జి. వి. ఎస్, ఖర్గపూర్

భయస్తునికి బ్రతుకుబాటు నిండా ముళ్లకంచెలేనా?

భయానికేం అర్థం చెప్తారు మీరు? భయం అంటే అజ్ఞానం భయం అంటే విజ్ఞానం, తప్పు చేస్తే మనసు వేసేవన్ను అది అందుకే భయస్తుడెవరని ప్రశ్నించండి—ముళ్ల కంచెలని అట్టే ఎలిసిన పని ఉండదు.

'ధైర్యే సాహసే లక్ష్మీ' అంటారు. వివులంగా చెప్తారా?

సాహసించలేని వాడికి ఏదీ అబ్బదని అర్థం చెప్పుకో వచ్చు 'తెగించి బ్రతుకు పండించుకో' అని హెచ్చరిక అది.

పి. ఎస్. ఆర్. పి, శ్రీకాకుళం

కంచే చేను మేస్తే అప్పుడు మన కర్తవ్యం ఏమిటి?

పాపం చేనుకి సరిహద్దులు పెంచుకోవాలని పించిందేమో అని పక్కవాడి పొలాన్ని కాసే కంచె వేయడమే కదా దారి?!



జరిగిన కథ

సావిత్రమ్మ ఒక మధ్యతరగతి ఇల్లాలు. ఆమె భర్త రామనరసయ్య. పెద్దకొడుకు గోపీ వారాలు చేసుకుని పై వూళ్లో చదువుకుంటూ వుంటాడు. విధిలేక చిన్నవాడు మురళిని నరసింహానికి పెంపకం ఇస్తుంది. గోపీ తెలివి తేటల్ని గ్రహించి అతనికి తన ఇంటిలోనే వసతి ఏర్పాటు చేస్తాడు ప్రొఫెసరు. అతని కుమార్తె అనిత. అనిత ప్రవర్తన గోపీకి నచ్చదు. గోపీ ఆచోటు విడిచి పెట్టేస్తాడు. విదేశాలకి వెళ్తాడు. విమల ఒప్పుకోని సంబంధానికి కమల ఒప్పుకున్నది. చదువుమీద ఆసక్తిగల విమల ఒక కాన్వెంటులో స్థానం సంపాదించుకోగల్గుతుంది.

9

నాలుగు గంటలవేళ రాధిక టీ తీసుకుని మేడమీదికి వెళ్లింది. బిస్కెట్లు టీపాట్ బల్లమీద పెట్టి చక్రపాణి కోసం హాలులో వరెండాలో అతడు చిత్రాలు గీసుకునే గదిలో తిరిగి చూసింది. ఆఖరికి పడక గదిలో అడుగుపెట్టింది.

మందంగా కిటికీలో నుంచి వచ్చే గాలి దోమ తెరను ఊగిస్తున్నది. కుడి చెయ్యి తల క్రింద పెట్టుకుని ఒత్తిగిలి పడుకున్నాడు చక్రపాణి. స్వేద బిందువులు ముత్యాలు కుప్పలు పోసినట్లుగా ముఖము నిండా పొటమరించాయి.

ఇంత అందం—ఇంత విద్యా విజ్ఞానం ప్రతిభ ప్రసాదించిన దైవము ఇతడికి ఈ లోపము ఎందుకు పెట్టాలి చిలిపి చేష్ట కాకపోతే? అంతేనా — లేక ఈ లోపం ఉన్నది కనుక దానిని కప్పుకు పోవటానికే ఇంత అందము—ఇంత విద్యా విజ్ఞానాలూ ప్రసాదించాడా?

ఆమె అతడి వంకే చూస్తూ అలా నిలబడిపోయింది.

'ఈయనది ఎంత మంచి హృదయం? నేనెంత అదృష్టవంతురాలిని? నా అదృష్టము కొద్దీ ఈ సంబంధం అక్కకు తప్పిపోయింది. కాదు— కాదు. అక్కే చేజేతులా వదలుకుంది. రాధికకు ఆనందం కొద్దీ కళ్లల్లో నీళ్లు నిలిచాయి.

తన తల్లి తన అదృష్టానికి సంతోష పడుతున్నదో — విచారముతో క్రుంగిపోతున్నదో?

రాధికకు ఒకటి రెండుసార్లు మురళి జ్ఞాపకానికి వచ్చాడు.

'మీ తమ్ముడిని ఇక్కడికి తీసుకు వచ్చి మన దగ్గర ఉంచుకుంటే బాగుంటుంది. ఇక్కడే చదువుకుంటాడు. ఏమంటావు?' రెండుమూడు సార్లు చక్రపాణి అడిగాడు.

రాధిక మారు చెప్పలేక పోయింది. తనను చక్రపాణికి ఇచ్చి పెళ్లి చెయ్యటానికే విధిలేక — గతిలేక తల్లి అంగీకరించింది. అటువంటిది మురళిని పంపుతుందా? పండుగ పిండివంటలు చూడగానే రాధికకు మురళి కళ్లల్లో మెదిలాడు. వాడికి కడుపునిండా తిండయినా ఉన్నదో లేదో ననుకుని కళ్లల్లో నీళ్లు నింపుకుంది. వినాయకచతుర్థికి రాధిక ప్రాణమంతా మురళి మీద కొట్టుకుంది. ఒక నిక్కరు షర్టు కొని పంపాలనుకుంది. కాని ధైర్యములేదు. పంపితే తల్లి తిప్పి కొడుతుందేమోనని భయపడ్డది.

తను అనుభవిస్తున్న సుఖం — తన సంతృప్తి — తన ఆనందం తల్లికి తెలిసేది ఎట్లా? తెలుసుకుని ఆమె సంతోష పడితే తనకెంత తృప్తి? కాని ఆ సంతృప్తికి తను నోచుకోలేదు.

అంతలో ఆమె ముఖం అదోక మాదిరిగా మారిపోయింది.

'అలా నిలబడి పోయావేం లేపక? పద—టీ తీసుకుందాము' ఒళ్లు విరుచుకుంటూ చక్రపాణి లేచి తన కుర్చీలో కూర్చుని చక్రాలు తోసుకుంటూ బల్ల దగ్గరికి వెళ్లాడు.

అతడి వెనుక మెల్లగా అడుగులు వేసుకుంటూ వెళ్లి ఒక కుర్చీలో కూర్చుని టీ కప్పు అతడి ముందర పెట్టింది.

'రేపు ఉదయం పదిగంటలకు నలుగురు ప్రసిద్ధ చిత్రకారులు వస్తున్నారు మన యింటికి. వాళ్లు వస్తారని రాత్రంతా మేలుకుని ఇన్నాళ్లుగా అసంపూర్తిగా ఉన్న చిత్రాన్ని పూర్తి చేశాను. అందుకే ఇవాళ ఇంతసేపు నిద్ర పోయాను' టీ కప్పు అందుకున్నాడు.

రాధిక టీ తీసుకుంటూ అతడివే కన్నార్పకుండా చూస్తున్నది.

హనుమాయమ్మగారు మెట్ల క్రింద నిలబడి గంట నొక్కింది. త్రుళ్లిపడి రాధిక క్రిందికి పరుగెత్తింది.

'వాడు రాత్రంతా మేలుకుని ఉన్నట్లున్నాడు. కొంచెం సేపు పడుకోనీ. టీ చల్లారిపోతే మళ్లీ చేయించి పంపుతాను. నీవు తీసుకో.'

'ఆయన లేచారు. టీ బిస్కెట్లు తీసుకున్నారు.'

'రాత్రి రెండింటి వరకూ బొమ్మల గదిలో దీపము వెలిగింది. అందుకనే ఇప్పటి వరకూ నిద్రపోయినట్లున్నాడు.'

'అమ్మా' పైనుంచి చక్రపాణి పిలిచాడు. ఇద్దరూ మెట్లు ఎక్కి పైకి వచ్చారు.

'ప్రముఖ చిత్రకారులు నలుగురు రేపు మన యింటికి వస్తున్నారమ్మా. ఎన్నాళ్ల నుంచో అసంపూర్తిగా ఉన్న చిత్రాన్ని పూర్తి చేశానమ్మా రాత్రి!'

'ఆ మాట చెప్పవేం మరి? వాళ్లందరికి భోజనాలా లేక కాఫీలా?' కుర్చీలో కూర్చుంటూ అన్నది హనుమాయమ్మగారు.

'నీ వోపికను బట్టి ఏదో ఒకటి చెయ్యి.'

హనుమాయమ్మగారు ఉదయం భోజనం చెయ్యకముందు ఒకసారి, సాయంత్రము నాలుగుగంటల కొకసారి మేడమీదికి వెళ్లి కొడుకును చూసి మాట్లాడించి వెళ్లుతుంది. 'నా ప్రాణంలో ప్రాణం. వాడు పది కాలాలపాటు బాగుండి సంతానవంతుడు కావా?' అనుకుంటూ క్రిందికి దిగుతుంది.

'అమ్మా రాధిక నొకసారి పుట్టింటికి పంపితే బాగుంటుందేమో ? కొంచెం బెంగగా ఉన్నట్టు కనబడుతుంది' రాధికను చూస్తూ తల్లితో అన్నాడు.

'వచ్చి ఆరునెలలయింది. ఏం కమలా ? అయ్యో ఈ పేరు మార్పిడి మర్చిపోతూ ఉంటాను రాధికా. అమ్మను చూసి వస్తావా?'

రాధిక తలవంచుకున్నది.


'వెళ్తాననటానికి సిగ్గుపడుతున్నదమ్మా'

తలయెత్తి అతడి కళ్లలోకి సూటిగా చూసింది రాధిక. ఆ కళ్లలో కొంటె తనము తొంగిచూసింది.

'అలాగే పంపుదాము ఈ అమావాస్య వెళ్లనీ!' ఆమె లేచింది క్రిందికి వెళ్లటానికి.

చల్లటి నీళ్లతో దాహం తీర్చుకున్న చెట్లన్నీ సంతోషంతో తలలూపుతున్నాయి. సాయంకాలపు నీరెండ చెట్లకూ భవనానికీ ఒక వింత అందాన్ని సంతరించి పెడుతున్నది. రాధిక బాల్కనీలో నిలబడి తోటలో వున్న పూలచెట్లనూ ఫలవృక్షాలనూ చూస్తూ నిలబడ్డది. కొబ్బరి కాయలు గెలలు గెలలుగా చెట్లనిండా కంటికి నదరుగా కనపడుతున్నాయి. ద్రాక్ష తీగెనిండా గెలలు వ్రేలాడుతున్నాయి. అలా ఒంటరిగా నిలబడి వాటిని చూస్తూ రాధిక పుట్టింటి దారిద్ర్యాన్ని గురించీ— తండ్రి మరణాన్ని గురించీ, అక్క యింట్లోనుంచి వెళ్ళిపోవటాన్ని గురించి ఆలోచిస్తున్నది.

తల్లి ఒక్క ఉత్తరమయినా వ్రాయ లేదు. శేషగిరి అయినా ఒక కార్డు వ్రాయ లేదు. తనను ఈవిధంగా వదిలించుకున్నా మనుకున్నారేమో? ఏమో ... తల్లి అన్నల విషయంలో తనకటువంటి ఆలోచన కలిగి నందుకు తనను తాను తిట్టుకున్నది రాధిక



* * *

'పిన్నిగారూ. భోజనం చేశారా ? వదిన ఏం చేస్తోంది?'

అప్పుడే భోజనంచేసి చెయ్యి కడుక్కుని హాలులోకి వస్తున్న హనుమాయమ్మగారు యామినిని చూసి 'రామ్మా. ఏం— ఈ మధ్య కనబడటం మానేశావు ? అంతా బాగున్నారా!' ఆమెకొక కుర్చీ చూపించి తనొక కుర్చీమీద కూర్చుంది.

'వదిన లేరా?'

'లేకేం? మేడమీద ఉన్నది. ఇప్పుడే భోజనాలయ్యాయి.'

'నేను ఊరికి వెళ్దామనుకుంటున్నాను. మళ్లీ ఉద్యోగంలో చేరుదామనుకుంటున్నాను పిన్నిగారూ'

'అదేమిటి? నీవు ఆ ఊళ్లో ఉద్యోగం చేస్తే మీ ఆయనమాట? ఆయన ఉద్యోగం మీ ఊరికి బదిలీ అయ్యేదికాదు కదా. అంతగా ఉద్యోగం కావాలనుకుంటే ఈ ఊళ్లోనే ప్రయత్నించరాదూ?'

యామిని పెద్దగా నవ్వింది: ఆ నవ్వులో ఎంతో విషాదం గూడుకట్టుకుని ఉంది. 'ఇక్కడ పరిస్థితులన్నీ బాగుంటే ఉద్యోగమెందుకు పిన్నిగారూ? నా పరిస్థి

ఆరోగ్య అనారోగ్య
పరిస్థితులలో మహిళలు
ఆరోగ్య
సౌభాగ్యములకు
ఆధారపడునది
లోధ్ర
66 సంవత్సరముల పైగా
ప్రసిద్ధినొందినది



కేసరి కుటీరం
(ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ. సికింద్రాబాదు. మదురై.
బరహంపురం. బెంగుళూరు

పుస్తకములు

5 పుస్తకములు సెట్టు. రు. 5-50.
(1) కొక్కోకశాస్త్రం (2) సుహాగ్రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

SULEKHA TRADERS,
(WAT-7) Beat No. 13, Aligarh.

వాయిదాలచెల్లింపుపై ట్రాన్సిస్టర్

రు. 320/- విలువగల ప్రపంచ ప్రఖ్యాతిగల 'ఎక్సెల్' 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్



ట్రాన్సిస్టర్ నెలకు రు. 10/- ఎంతున వాయిదాలపై చెల్లించి పొందండి. వివరములకు వ్రాయండి.
JAPAN AGENCIES, (APWM-10)
Post Box 1194, Delhi-6.

జీవితవలయాలు

తులు ఇక్కడ సరిగా లేకనే మా వాళ్ల యింటికి వెళ్లిపోయి మళ్లీ ఆ ఉద్యోగంలో చేరిపోయి—ఈ పెళ్లి— ఈ అత్తవారిల్లు నా జీవితంలో ప్రవేశించనట్లుగా అన్నీ మర్చిపోవాలనుకుంటున్నాను.'

'ఎన్నడో ఒదిలిపెట్టిన ఉద్యోగం నీకోసం ఇంకా కనిపెట్టుకుని కూర్చుందా?'

'ఆరునెలలు సెలవు పెట్టి వచ్చాను పిన్నిగారూ. పూర్తిగా వదలుకోలేదు.'

'వచ్చి ఆరునెలలు నిండా కాలేదు. అప్పుడే పరిస్థితులు బాగా లేవంటున్నావు. వండిపెట్టే అత్తగారు ఉంది. బజారు పనులుచేసే ఇద్దరు మగవాళ్లు ఉన్నారు. ప్రసాదును నేను చిన్నప్పటినుంచి ఎరుగుదును. సహృదయుడు' హనుమాయమ్మగారి మాటల్లో అంతా మంచివాళ్లేనన్న భావము స్ఫుటంగా కనబడ్డది.

యామిని కళ్లల్లో నీళ్లు సుళ్లు తిరిగాయి. పైకి చెప్పటానికి పరిస్థితులు ఎంత బాగా కనబడుతున్నాయి? కాని— లోపలి...లోపలి...?

ప్రసాదు రంగు తక్కువయినా కనుముక్కు తీరు ఆకర్షణీయంగా కనబడేమనిషి. సరళ స్వభావముగల పరమ శాంతమూర్తి. ఎవరిని ఎటువంటి పరిస్థితులలోనూ నొప్పించని మనిషి. కనీసావసరాలకు తప్ప స్వంతానికి దమ్మిడీఅయినా దగ్గర ఉంచుకోడు. అటువంటి ప్రసాదును గురించి వ్యతిరేకంగా ఎలా చెప్పగలుగుతుంది? కాని— ప్రసాదు తటస్థభావం ఆమెను రంపంతో కోసి గాయపరుస్తోంది. అతడి పరమ శాంతస్వభావమే అతడిని మెతకవాడి క్రింద నలుగురూ జమకట్టటానికి కారణమైంది. అతడికాయింట్లో గౌరవము లేదు. అతడు అసమర్థుడు — అప్రయోజకుడు — చేతకానివాడు.

యామినికి దుఃఖము ఉవ్వెత్తుగా పొంగి పైకి పొరలింది.

'అట్లా కళ్లనీళ్లు పెట్టుకోకుండా సంగతేమిటో నాతో చెప్పు. అసలు ఏం జరిగింది? మీ ఆయన నిన్ను సరిగా చూడటం లేదా?' గడ్డం పట్టుకుని ముఖం పైకెత్తింది హనుమాయమ్మగారు.

'ఆయన నన్ను సరిగా చూడటం కాదు ఆయన్నే ఇంట్లో ఎవరూ గౌరవంగా చూడరని చెప్పాలని' యామిని ప్రయత్నించింది కాని చెప్పలేకపోయింది. 'ఆ విషయంలో ఆయన్ను ఏమనటానికీ నామనసు ఒప్పుకోదు పిన్నిగారూ'

'మరేమిటి? మీ అత్తగారేమన్నా అంటారా? మీ మామగారు చాలా మంచివారని నా ఉద్దేశ్యము. అంతేనంటావా?'

'వాళ్లిద్దరిని గురించి అంతమాట నే ననగలనా?'

'అయితే సంగతేమిటి చెప్పు?'

'ఆయనకా యింట్లో గౌరవంలేదు పిన్నిగారూ. నిజానికి ఆయింట్లో నాలుగు వందలు తెచ్చి కుటుంబాన్ని నడుపుతున్నది ఆయనే. కాని ఆ తల్లిదండ్రులకు గాని— ఇంట్లో ఉంటూ తెగఖర్చులు పెట్టించే ఆ యిద్దరు మగవాళ్లకుగాని ఆ సంగతి అర్థమయినట్లు కనబడదు'

హనుమాయమ్మగారు యామిని ముఖంలోకి వింతగా చూసింది.

'మా వారికి ఒక తమ్ముడూ ఒక మేనమామ — ఈ ముగ్గురు ఏడాది రెండేళ్ల హెచ్చుతగ్గులలో వారు. వాళ్లిద్దరు స్వార్థపరులు. ఇంట్లోఉన్న మంచి వస్తువులు, మంచి భోజనం మంచి సౌకర్యాలు వాళ్లకిద్దరికీ కావాలి. వాళ్లిద్దరిలో రెండవ కొడుకుపట్ల మామగారికి పక్షపాతము. తమ్ముడిపట్ల అత్తగారికి పక్షపాతము. చిన్నకొడుకని మామగారు అన్నిటికి ఆయన పక్షము వహిస్తారు తల్లిదండ్రీలేని పిల్లవాడిని తీసుకువచ్చి పెంచానని తమ్ముడంటే అత్తగారికి పక్షపాతము. వాళ్లిద్దరిమినహా మరెవరి సంగతీ పెద్దవాళ్లకు పట్టదు. ఆ పరిస్థితులలో మావారి జీవితము ఎట్లా ఉంటుందో నేను వ్యక్తము చేయలేక పోతున్నాను. ఆయన తిన్నదీ లేనిదీ కూడా ఎవరికీ అక్కరలేదు. కాని ఆయన సంపాదించే డబ్బు కావాలి'

చోద్యము చూసినట్లు చూస్తోంది హనుమాయమ్మగారు.

'నా కందుకుకూడా బాధనిపించదండీ. అట్లా సుఖంగా ముందుకు ముందుగా అన్నీ అందుకునే ఆ యిద్దరూ ఆయనను ఎందుకూ పనికిరాని వాడి క్రింద జమ చేస్తారు. తెలివి తక్కువవాడని హేళన చేస్తూ ఉంటారు. నీ తెలివికిది చాల్లే అన్నట్లు మాట్లాడతారు. నీ స్థితికి

వీకొ పెళ్ళామూ అన్నట్లు చూస్తారు. ఇంక నన్ను ఎల్లా చూస్తారనుకున్నారు? ఒక పిచ్చివాడి భార్యను చూసినట్టు చూస్తారు. నా మనసంతా కుతకుత ఉడికి పోతూ ఉంటుంది. కాని ఆయనకు పరిస్థితులు అర్థంకాకనో—అర్థమయికూడా అలవాటు పడటంచేతనో తటస్థంగా ఊరుకుంటున్నారు. అదే నేను సహించలేకుండా ఉన్నాను.'

కొంతసేపు ఆయాసం తీర్చుకుని 'అది కాదండీ పిన్నిగారూ? ప్రతి మనిషికీ ఆత్మగౌరవము అనేది ఉంటుంది కదా. ప్రతిమనిషీ దానిని కాపాడుకోవాలికదా. ఆ మగవాడు తన గౌరవాన్ని కాపాడుకొని భార్య గౌరవాన్నికూడా కాపాడాలి. ఆ యింట్లో ఆయనకే గౌరవం లేదు. ఇంక నాకేం ఉంటుంది? ఆయనే తన గౌరవాన్ని కాపాడుకునే పరిస్థితుల్లో లేరు. ఇంక నా గౌరవం ఏం కాపాడుతారు? నేను ఎటువంటి బాధలయినా సహిస్తాను. ఎంతటి దారిద్ర్యాన్నయినా సహిస్తానుగాని ఈ రకపు అవమానాలు. సాటి మనిషిని హీనాతిహీనంగా చూడటం, అదంతా ఎదటివాళ్లు చూసి సహించి ఊరుకోవటమూ నేను భరించలేను పిన్నిగారూ?' ఉక్రోషాన్ని అణచుకోలేక వెక్కి వెక్కి ఏడ్చింది.

'ఈ కాఫీతాగి చల్లనీళ్లుపెట్టి ముఖం కడుక్కురా.' హనుమాయమ్మగారు యామిని ముఖంమీది చేతులుతీసి ఆమెను లేవదీసింది.

కాఫీటిఫిన్ ముగించుకుని రాధిక క్రిందికి వచ్చేసరికి యామిని ముఖం తుడుచుకుని బొట్టుపెట్టుకుంటోంది.

రాధిక అత్తవారింటికి వచ్చిన తరువాత గవ్వలాట, పేకాట మొదలైనవి నేర్చుకుంది. చక్రపాణి చదువుకుంటున్నప్పుడో, అతడు చిత్రాలు గీస్తున్నప్పుడో క్రిందికి వచ్చి అత్తగారితోనూ యామినితోనూ ఆడుతూ ఉంటుంది. యామినిని చూడగానే 'ఒక ఆట ఆడి వెళ్ళాలి' అంటూ సరంజామా అంతా తెచ్చింది.

'ఇవాళ ఆడాలనిలేదు రాధికా'

'ఏం అలా ఉన్నావు? ఒంట్లో బాగా లేదా?'

'లేకేం? కాని అంత ఉత్సాహంగాలేదు'

'రాధికా...రాధికా' మేడమీదినుంచి పిలుపు మీద పిలుపు రాగానే రాధిక గబగబా మెట్లెక్కి వెళ్లింది.

'అలా దిగులుపడిపోకు యామినీ. నేను ఒకమాట చెప్పనా? వింటావా మరి?' హనుమాయమ్మగారు యామినికి దగ్గరగా జరిగి ఆమెచేతిని తనచేతుల్లోకి తీసుకున్నారు.

'చూడు మీ ఆయన తిన్నదీ లేనిదీ ఆయింట్లో ఎవరికీ పట్టదన్నావుకదా? అటువంటి పరిస్థితిలో ఆయనను వదిలిపెట్టి నీవు వెళ్లిపోవటము స్వార్థం కాదూ? ఎవరిమీదనో కోపం వచ్చి ఆయనకర్మానికి ఆయన్నువదలి, నీదారి నీవు చూసుకుంటావా? ఆయనంటే నీకు జాలి లేదూ?'

'యామిని తలవంచుకుంది 'నేనేం చెయ్యనండీమరి?' అంటూ.

'మంచిరోజులకోసం ఎదురుచూడు. జీవితంలో ఇంక మంచిరోజులే రావంటావా?'

'పిన్నిగారూ నేనూ పుట్టింట్లో గారాబంగా పెరిగినదాన్నే. అందులో కొంతకాలం ఉద్యోగంకూడా వెలగబెట్టానేమో ఆత్మగౌరవము చంపుకోలేకుండా ఉన్నాను. ఆయన ఆత్మగౌరవాన్ని చిన్నప్పుడే ఆయింట్లోవాళ్లు చంపేశారు.'

'బాల్యవివాహాలవల్ల ఓసుగుణం ఉందని మా వదినెగారు ఎప్పుడూ అంటూ ఉండేవారు. ఏమిటంటావా? చిన్నప్పుడు పెళ్లి చేసి అత్తవారింటికి పంపిస్తే పెనిమిటి స్వభావానికీ పరిస్థితులకూ అనుగుణంగా భార్య సర్దుకుపోయేది. ఆ సర్దుకుపోయే గుణం ఆ పదమూడు పధ్నాలుగు ఏళ్ల నుంచీ ఆడదానికి అలవాటు అయ్యేది. బాగా పెద్దవాళ్లయిన తరువాత వ్యక్తిత్వమంటూ ఒకటి వచ్చిన తరువాత మనసులు మలచుకోవటం కష్టం.'

'అదే పిన్నిగారూ గొడ్లలా ఇంతతిని చాకిరి చేస్తూ బతికేవారు. అంతేనా?'

'అలా నీవు అనుకుంటే అనుకో. కాని ఆనాటి ఆదర్శాలు వేరు అమ్మాయీ.'


'ఏమోనండీ నా ప్రాణం అలసిపోయింది. ఇకనేను సహించుకోలేను. ఇక్కడ తినే తిండికూడా నాకు ఒంటబట్టటం లేదు. ఒక్కపరుగులో మావాళ్లింటికివెళ్లి ఊపిరి పీల్చుకోవాలి' కొంగు సవరించుకుంటూ చివాలున లేచింది యామిని.

చూపుడువేలితో పెదవులను రాసుకుంటూ నిలబడి పోయింది హనుమాయమ్మగారు.

* * *

ఎసెంబ్లీహాలులో విద్యార్థినులంతా నిలబడ్డారు. ఏకకంఠంతో ప్రార్థన జరుగుతోంది. వెనకగా నిలబడ్డ పిల్లలు అయ్యో అయ్యో అంటూ ఒకపిల్లచుట్టూ మూగారు. అందులో ఇద్దరు ఆపిల్లను ఆసందడిలోనుంచి తీసుకుపోయి ఒకబల్లమీద పడుకోబెట్టి చల్లటినీళ్లు ముఖాన చల్లారు.

ప్రార్థన అయిన తరువాత ఇద్దరు టీచర్లు ఆ గదిలోకివచ్చి 'అరే ఏమయింది? మార్గరెట్, మార్గరెట్' కదిలించి చూశారు.



నీరసంగా కళ్ళు తెరిచింది మార్గరెట్.

'ఏం జరిగింది? ఎందుకల్లా పడిపోయావు?'

'కళ్ళు తిరిగాయి టీచర్'

'నీరసంగా ఉన్నట్టున్నావు. సిక్ రూములో పడుకో. కరుణా మార్గరెట్‌ను జాగ్రత్తగా సిక్‌రూముకు చేర్చు'

'అసలు సంగతేమిటో నేను చెప్పనా టీచర్. ఈ మార్గరెట్ సరిగా తిండి తినదు. అందుకని కళ్ళు తిరిగిపడిపోయింది'

'కడుపునిండా తిండి తినకపోతే ఎట్లా చదువుకుంటావు? బాగా తినాలి—బాగా చదువుకోవాలి. తెలిసిందా?' టీచర్లు ఇద్దరూ వెళ్ళిపోయారు.

సాయంత్రం వరకూ సిక్‌రూములో పడుకుని తనపడక చేరుకుంది మార్గరెట్.

కరుణ అన్నం పప్పుచారు వడ్డించిన పళ్ళెం పట్టుకుని మార్గరెట్ పడక దగ్గరికి తీసుకువచ్చి అందించింది.

ఉదయము లేస్తూనే మార్గరెట్ కిచెన్‌లోకి వెళ్ళింది. అప్పటికే మారయ్య లేచి డేకిసాలు సర్దుతున్నాడు.

'మారయ్యా ఇవాళ కూరలేమిటి?'

'ఏం? ఇవాళ అందరికంటే ముందరగా వచ్చావు యిక్కడికి?'

'నీకు సహాయం చేద్దామని'

'ఆయితే ఈ వంకాయలన్నీ తరుగు త్వరగా కూరచేసి పడేస్తా'

కత్తిపీట ముందర కూర్చుంటూ 'మారయ్యా నాకొక సహాయం చేస్తావా?'

'ఏమిటిచెప్పు' మారయ్యమాట కొట్టి వచ్చినట్టుంటుంది. కంఠధ్వని కఠోరంగా ఉంటుంది. దానికే చాలా మందిపిల్లలు భయపడి పోతారు. చెప్పదలచుకున్నమాట గొంతుకలోనే నిలిచిపోతుంది. మార్గరెట్ ఆ మాటకు బెదిరిపోయింది.

'చెప్పు ఆ సహాయమేమిటో' బొమలు ముడిచి అన్నాడు.

'ఏంలేదు వంటకాగానే నాపళ్ళెంలో వడ్డించి ఇచ్చెయ్యాలి నాకు'

'అందరికంటె ముందుగా తింటావా?' కటువుగా వచ్చాయి అతడి నోటినుంచి ఆమాటలు.

'తినాను అందరూ తిన్నతరువాతనే తింటాను.'

జీవితవలయాలు

'వార్డెనమ్మచూస్తే? రూల్సుకు వ్యతిరేకంగా నడవమంటావా నన్ను? ఆమె నన్ను నిలవదీసి అడిగితే ఏం చెప్పను'

తలపంచుకుని వంకాయలు కోస్తోంది మార్గరెట్ చెంపలమీదుగా కన్నీళ్ళు జారుతున్నాయి.


గుర్రము సకిలించినట్టుగా నవ్వాడు మారయ్య. 'నాకు తెలిసిందిలే నీ సంగతి అంతేకదా. నీకు ముందువడ్డించి ఆపళ్ళెము డేకిసా ప్రక్కన పెట్టేస్తా. కూర చేసిన్నాడు ముందుకు ముందే అన్నం తీసి పళ్ళెంలో పెట్టేస్తా. లే కత్తిపీటమీది నుంచి. వంకాయలతోపాటు వేలుకూడా తరుక్కున్నావు' పాతబట్ట ఒకటిచింపి నీళ్ళల్లో తడిపి ఆమె వేలికి చుట్టాడు.

మార్గరెట్ చివాలునలేచి మారయ్య పాదాలు చేత్తో తాకి కళ్ళకి అద్దుకున్నది.

కరుణ మేరీ పదిమంది పిల్లలతో గబగబా వచ్చారు వంకాయలు తరగటానికి.

'అటు చూడండి అమ్మాయిలూ వంకాయలు చూడకుండా తరిగేరు సుమా. అన్నీ పుచ్చులు. ఇంకోటి. కాయలేతరగండి కాని వేళ్ళుకాదు.' మీసాలు కొరుక్కుంటూ డేకిసా పొయ్యిమీదికి ఎక్కించాడు.

అల్లం వెల్లుల్లిపాయలు ముద్దగా నూరి మారయ్యముందర పెట్టింది మేరీ. నలుగురు పిల్లలు కత్తిపీటల ముందరకూర్చుని



కాయలన్నీ తరిగారు. ఇద్దరు పిల్లలు ఆ చెత్తంతా తీసేశారు.

భోజనాల సమయంలో మార్గరెట్ అందరితోపాటు తనుకూడా వడ్డించింది.

'నీవెక్కడ కూర్చుంటావు? నీపళ్ళెం ఏదీ?' కరుణ మేరీ ఆదుర్దాతో అడిగారు.

'నాపళ్ళెం జిడ్డుగాఉంది తోమి తెచ్చుకుంటా మీరంతా మొదలు పెటండి' అన్నది మార్గరెట్.

'ఆఁ అదంతా కుదరదు నీ పళ్ళెం కూడా మా పళ్ళలతోపాటుగా ఎందుకు పెట్టలేదు? నీ కొక్కదానికి ఏమయినా స్పెషల్‌గా ఏర్పాటా?'

'నాకేం అట్లాటిందిలేదు కావాలంటే చూసుకోండి.' మార్గరెట్ గబగబావెళ్ళి తనపళ్ళెంతెచ్చి చూపించింది.

కరుణామేరీ భోజనాలుకాగానే వార్డెనుకూ ప్రిన్సిపల్‌కూ మారయ్యమీద కంప్లెయింటు చేశారు. అతడు మార్గరెట్‌కు ప్రత్యేకంగా ఆఖరుకు వడ్డిస్తాడనీ అందరినీ చూసినట్టుకాక— ఆ పిల్లను ప్రత్యేకంగా చూస్తాడనీ—మార్గరెట్ అందరితో కలిసి భోజనం చెయ్యదని, ఒక్కతే విడిగా దూరంగా భోజనం చేస్తుందనీ వ్రాసి పాతిక సంతకాలు సేకరించారు. కరుణ మేరీ స్వయంగా ఆ కంప్లెయింటు వార్డెను చేతికి ఒక కాపీ, ప్రిన్సిపల్‌కు ఒక కాపీ యిచ్చారు.

వార్డెను మార్గరెట్‌ను చివాట్లు పెట్టి ప్రిన్సిపల్ దగ్గరికి పంపింది. అప్పటికే మారయ్య వచ్చి ప్రిన్సిపల్ బల్లకెదురుగా నిలబడ్డాడు.

'ఏం మారయ్యా. పిల్లలందరినీ తల్లిదండ్రి మాదిరిగా భేదం లేకుండా చూడవలసినవాడవు. నీవిట్లా కొందరిపట్ల మాత్రమే పక్షపాతంతో చూస్తున్నావన్న నేరం వచ్చింది. దీనికి నీ జవాబు ఏమిటి?'

'మారయ్య అరవైఏళ్ళు దాటినవాడు. తన ఇరవైనాలుగవ ఏట నుంచీ అక్కడే ఉండి పని చేస్తున్నవాడు. అతడు మొదట పనిలో చేరటానికి వచ్చినప్పుడు ఒక అమెరికను ప్రిన్సిపలు ఉండేది. అతడిని చూడగానే ఆమె తన స్వంత నౌకరుగా పెట్టుకుంది. అతడు చేసిన వంటకాలు ఆమెకెంతో రుచ్యంగా ఉండేవి. బ్రెడ్‌లోకి రకరకాల జామ్‌లు చేసేవాడు. ఆమెకు వరి

అన్నమూ ఊరగాయలు తినటం నేర్పిన వాడు మారయ్య. మారయ్య చేసిన వంట కాలు ఆమె ఆప్యాయంగా తినటమే కాకుండా తన మిత్రులను విందుకు పిలి పించి పెట్టేస్తూ ఉండేది. ఆమెతోపాటు ఆమె మిత్రుల మన్ననలకు కూడా పాత్రు డయిన మారయ్యకు సేవక బృందములో గౌరవము అధికమయింది. ఎవరికేది కావా లన్నా — ఎవరు ఏది చెప్పుకోవాలన్నా మారయ్య సలహా, మారయ్య సంప్రతింపు, మారయ్య సిఫారసూ అవసరమయ్యాయి.


మొదట ప్రిన్సిపల్ వచ్చినప్పటినుండీ ఉన్నవాడు మారయ్య. అక్కడి లోతుపాతులు బాగా తెలిసినవాడు. అదిగాక — తరువాత తరువాత వచ్చిన ప్రిన్సిపల్సు అంతా అతడి ముందర చదువుకుని అతడి కళ్ల ఎదుట ప్రిన్సిపల్స్ అయినవారు. ఉద్యోగ రీత్యా అతడు చేతులు కట్టుకుని వాళ్ల ఎదుట నిలబడటమూ, వాళ్లు కుర్చీమీద కూర్చోవటమేగాని అతడికి వాళ్లమీద భయ భక్తులు కలగాలంటే ఎట్లా కలుగు తాయి ?

ప్రిన్సిపల్ ప్రశ్నించగానే మారయ్య పళ్లన్నీ పైకి కనబడేటట్టు నవ్వాడు.

'చేతులమీదుగా వందలమంది పిల్లలకు వడ్డించాను. ఎంతోమంది పై చదువులు చదువుకుని ప్రిన్సిపల్సు కూడా అయ్యారు. ఇవాళ నా వడ్డనకు కొత్త పద్ధతి వచ్చిందా? మీకు ఎట్లా పెట్టానో మిస్ జాన్‌కు అట్లా పెట్టాను. ఆమెకెట్లా పెట్టానో రాజామణికి అట్లా పెటాను.'

గంభీరంగా ప్రిన్సిపల్ కుర్చీమీద కూర్చున్న ఆమెకు తన విద్యార్థినీ దశ కళ్లయెదుట ఫిల్మురీలులా తిరిగింది.

తాను ఉన్నత కులములో పుట్టిన పేద బాలిక. ఆ యింట ఆ యింట మధూ కర మెత్తి పదకొండుగంటలకు ఇంటికి వచ్చేది. ఇద్దరు తమ్ముళ్లూ ఒక చెల్లెలూ ఆమె రాకకు ఎదురుచూసేవారు. రాగానే వాళ్లకు పెట్టి మిగిలింది తాను తినేది. పదకొండు పన్నెండు సంవత్సరాల వయసుగల ఆ కన్య హృదయంలో 'ఎంతకాలము ఇట్లా గడప టము?' అన్న ప్రశ్న ఉదయించేది. తండ్రి లేని ఆ యింట ఆ పిల్లను దగ్గర కూర్చోబెట్టుకుని మంచి చెడ్డలు చెప్ప



ఇదొక వింతకోతి. చెట్లెక్కకుండా నేలమీదనే పంచరించే జాతి. ఈజిప్టు అరేబియా ప్రాంతాల్లో ఉండే వీటిని పూర్వకాలంలో ఈజిప్షియన్లు దైవ సమానంగా చూచుకొనేవారు. పైగా చచ్చిపోయాక వాటిని భక్తిపూర్వ కంగా పాతి పెట్టేవారు.

బబూన్లు గుంపులు గుంపులుగా సంచరిస్తాయి. ప్రతిగుంపుకు ఒక ముసలి మొగకోతి నాయకుడుగా ఉంటుంది. సైన్యంమాదిరిగానే కదులు తూండే ఈగుంపు, ముందు ముందు శత్రువులెవరైనా ఉన్నారేమో అని గమ నిస్తూ ఉంటాయి. కోపం వచ్చినపుడు ఇది నోరుతెరచి భయంకరమైన వాడి కోరపళ్లు చూపిస్తుంది. సింహాని కైనా ఇది చూసినప్పుడు భయమే. అటువంటి శక్తి కలగడం వల్లనే బబూన్లు చెట్లు వదలి నేలమీద పంచ రించ గల్గుతున్నాయి — సింహాలు, చిటాలు చిరుతలు ఉన్నచోట.

రెండు జతల కాళ్లు కూడ బబూన్లలో ఒకే పరిమాణంలో ఉంటాయి. వేళ్లు పొట్టిగాఉంటాయి. అంటే చెట్టుకొమ్మలు పట్టుకోడానికి వీలు ఉండదు. తల కుక్క ఆకారంలో ఉంటుంది. జూలు కొన్నిటికి సింహం లాగా ఉంటుంది. తోక పొట్టి అయిపోతుంది. అసలు కొన్నిటికి ఉందా లేదా అనిపిస్తుంది.

మాండ్రిలు అనే బబూను ముఖం వింతరంగుల శోభతో మెరిసిపోతుంది. బుగ్గలు నీలి వర్ణంతో నిగ నిగ లాడతాయి. ముక్కు సింధూరవర్ణంతో మిసమిస లాడుతూ ఉంటుంది. గెడ్డం కోవా రంగుతో ఉంటుంది. శరీరం అంతా ఆకుపచ్చగా ఉంటుంది.

ఆకులు అలములు తినే బబూన్లు మాంసాహారాన్ని కూడా తీసుకొంటాయి, ముఖ్యంగా తొండలు. గుడ్లు పురు గులు.

—అమ్మి కోటేశ్వరరావు

'చాల మంది కొఱకై వంట చేస్తున్నారా?
తొందరగా వంట చేస్తున్నారా?
తక్కువ ఖర్చుతో వంట చేస్తున్నారా?'

కొల్‌గ్యాస్

'మీరు వంట చేసినచో ఇది చాల తేలిక!'





కాల్‌గ్యాస్-ఒక ఆధునిక వంటచెఱకు-ఇది హోటళ్ళకు, రెస్టరెంట్‌లకు, ఆసుపత్రులకు, మరియు హాస్టళ్ళ కుతప్పక కావలసినది.

ఎందు చేతనంటే, కాల్‌గ్యాస్, మంచి వంటకాల తయారీకు కావలసిన అతివేగమైన మార్గాన్ని. స్వల్పకాలంలో వేడినిచ్చు గుణంద్వారాను, సమయాన్ని, సొమ్మను రక్షించుట ద్వారాను, అంద చేయుచున్నది. వాడుట అతి సులభము. అవసరమైనప్పుడే వెలిగించి, ఆర్పుకొనవచ్చును. పరిశుభ్రము మరియు ఖర్చులో తక్కువకూడాను. వంటచేయుటలో కాల పరిమితిని గంటల తరబడి తగ్గించివేయును.

కాల్‌గ్యాస్ సురక్షితమైనది. కాల్‌గ్యాస్ మీ వద్దకు జాగ్రత్తయిన స్టీల్ సిలిండర్లలో వస్తుంది.

ఇంటికివచ్చియిచ్చు సర్వీసుకలదు.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:- ఈస్ట్ కోస్ట్ గ్యాస్ కో.

45-3-5 కో-ఆపరేటివ్ కాలనీ, ద్వారకానగర్, విశాఖపట్నము-4 టెలిఫోను: 3516 కన్నమరా ఎనెక్స్, మౌంట్ రోడ్, మద్రాస్-2, టెలిఫోను: 83428

ఏజంట్లు గలస్థలాలు:- మద్రాస్, కాకినాడ, విశాఖపట్నం, విజయవాడ, ఏలూరు, గుంటూరు, పాలకొల్లు, రాజమండ్రి, నెల్లూరు, విజయనగరం మచిలీ పట్నం, సేలమ్. కాటపాడి, ఒంగోలు, వరంగల్, పాండిచెరీ, కాంచిపురం, కర్నూలు, చిత్తూరు, తిరుపతి, బొబ్బిలి, పార్వతీపురం, రామచంద్రపురం, సోంపేట, బెరహంపూర్, నర్సారావుపేట, శ్రీ కాకుళం, గూడూరు, మైసూర్, ఖమ్మమ్, ఎరోడ్.

కాల్‌టెక్స్ వారి ఉత్పత్తి

C-GAS.G.5-68 TL.

జీవితవలయాలు

టానికి తల్లి తప్ప మరెవ్వరూ లేరు. తల్లి ఒకయింటికి తన రెక్కలు అమ్ముకుని రాత్రి పదిగంటలకు ఇల్లు చేరుకునేది. అప్పటికి ఆ పిల్లలు చాపలు పరుచుకుని తలా ఒకమూల పడుకుని నిద్ర పోయేవారు. ఒకనాడు ఆమెకు ఆ ఊరి చివర ఒక స్కూలు ఉన్నదని తెలిసింది. గేటుదగ్గర చెట్టుక్రింద కూర్చుంటే మారయ్య అనే సేవకుడు లోపలికి తీసుకు వెళ్ళి ప్రిన్సిపల్ దగ్గరికి తీసుకుపోతాడని కూడా తెలిసింది. వాళ్ళ మతములో కలిసి పోతే చదువు చెప్పిస్తారని విన్నది. తల్లితో చెప్పకుండా వచ్చేసింది. వచ్చిన కొంతకాలం వరకూ ఆ భోజనం సరిపడక ఏడుస్తూ అర్ధాకలితో లేచిపోయేది. ఆకలివల్ల రాత్రిళ్ళు సరిగా నిద్రపట్టేది కాదు. బలవంతంగా తింటే వాంతి వచ్చేది ఈమె పడుతున్న బాధంతా మారయ్య వోకంట కనిపెడుతునే ఉండేవాడు. చివర కొకనాడు 'అమ్మాయీ ఆ చాటుకుపోయి నీవు తినిరా' అన్నాడు. అట్లా కొంతకాలమయిన తరువాత ఆమె నలుగురితో కలుసుకు పోయింది.


ఆమె ఆ స్కూల్లోనే చదువుకున్నది. ఒకటి రెండు క్లాసుల్లో సరిగ్గా చదవక పోయినా వాళ్ళే ప్యాసుచేసి పైకి నెట్టారు. అక్కడే మెట్రిక్ ప్యాసయింది. పాఠశాల అధికారులు పై చదువులకు పొరుగూరు పంపారు. ఎం. ఏ. వరకు చెప్పించారు. అప్పటి ప్రిన్సిపల్ అమెరికా వెళ్తూ ఈమెను తీసుకు వెళ్ళింది. అక్కడ ట్రైనింగు కూడా అయిందనిపించుకున్నది. భారతదేశము తిరిగి వచ్చిన తరువాత ఆ స్కూలులోనే హెడ్ మిస్ట్రెస్‌గా పని చేసింది. వైస్ ప్రిన్సిపల్ అయి — రెండేళ్ళనుంచి ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నది.

'మారయ్యా నీకు నేను చెప్పాలా?'

మారయ్య గుబురు మీసాల చాటు నవ్వుకుంటూ వెనుదిరిగాడు.

మార్గరెట్ అక్కడ గంటకు పైగా నిలబడి తనను ప్రిన్సిపల్ పలకరించక పోవటంతో తిన్నగా క్లాసు రూంకు వెళ్ళింది.

(ఇంకా వుంది)



కొందరి ధోరణి చూస్తూంటే ఉన్న ఉత్సాహం కాస్తా నీళ్ళు కారిపోతుంది! కొందరి ధోరణి చూస్తూంటే లేని ధైర్యం పుట్టుకు వస్తుంది. మా పక్కింటిలో ముసలావిడ ఉండేది. ముసలిదని మరీ ముసలికాదు అరవై దగ్గిర పడుతూ ఉంటుంది. చెట్టంత కొడుకు. సంసారం గట్టా. ఆయనగారు ఆఫీసుకిపోతూ 'నేవెళ్ళి వస్తానమ్మా' అని అరుగుమీద కూర్చున్న తల్లికి మర్యాదగా చెప్పేవాడు. 'వెళ్ళిరానాయినా, ప్రాప్తం ఉంటే చూస్తాను పొయ్యంత్రం!' అంటూ నిట్టూర్చేది. అంటే ఈలోగా తాను హరీమంటానని ఆవిడ నమ్మకం. మా యింటిపక్క నాలుగేళ్ళున్నారు వాళ్ళు. ఆవిడకేం రాలేదు. ఇంకా ఆయనే పాపం సీరియస్‌గా జబ్బు పడ్డాడు. ఆవిడకోసారి ఒంట్లో బాగులేకపోతే డాక్టర్ని పిలిచారు. 'లాభం లేదండి డాక్టరుగారూ, అంతా అయిపోయింది!' అని నిట్టూరుస్తూనే ట్రీట్‌మెంట్ అంతా పూర్తిచేసింది. ఇప్పుడావిడగారికి తొంభై. కొడుకు పాపం పోయి నాలుగేళ్ళయిపోయిందిట.

కొందరుంటారిలాంటి నిరాశావాదులు! జీవితం హాయిగా ఆనందంగా గడిచిపోకుండా మధ్యన అడ్డుగా పడుతూ ఉంటారువాళ్ళు. ఆశావాది ఆశలుప్పొంగేలా— రేపేంకోరోజా— ఏమైనా జరగొచ్చు' అని ఆశ వెళ్ళడిస్తే 'ఆహా' ఏమైనా దారుణం జరగవచ్చు అంటారు తపీమని. ఈ నిరాశావాదులకి పడికట్టుమాటలు అలా ఉంటూనే ఉంటాయి. మన చుట్టాలూ, స్నేహితులలో వీటిని అరిగిపోయేలా ఉపయోగించే వాళ్ళు ఉంటూనే ఉంటారు. అంతకంటే దారుణం మనమే వాటిలో కొన్నిటిని వాడి ఉండొచ్చు— మూడ్ బాగులేనప్పుడు— ఇలాంటివి మనకు నిషిద్ధం అని తెలియకుండనే వాడిఉంటాం. నాకునేనే ఈ ఆదివారం అనుకున్నాను — ఆదివారం వచ్చింది హాయిగా—వర్షం వస్తుందో ఏమిటో కర్మ! అవి!... రాకుండా ఉండా ఉండాలన్న కోరికేకాని అది వాతావరణ సూచన కానేకాదని తెలుసు...పరీక్షలయందు విద్యార్థులు '...చదివి లాభం లేదు... ఆశ లేదు' అనుకున్నట్టు! ... అయితేనేంకాక, ఇలాంటి మాటలు మనచుట్టూ వాతావరణాన్ని నిరుత్సాహపూరితం చేస్తాయి. మన కిష్టంలేనప్పుడు కురిసినవాన ఎప్పుడూ కురుస్తున్నట్టు అనిపిస్తుంది. సహజమే కాని నిజానికి తగినంత వర్షాలులేక పంటలు సరిగా పండడంలేదు. నీళ్ళ సమృద్ధిగా లేవు; విద్యుచ్ఛక్తి కోత వచ్చేలా వుంది— అన్న సత్యాలూ తెలుసు మనకి. అయితేనేం! నిరుత్సాహం అలా అనిపిస్తుంది మనచేత!

పోనీ వాతావరణం వదిలేద్దాం. కొందరిని ధైర్యంచేసి 'ఎలా ఉన్నారు?' అని అడిగి చూడండి. చెప్తారు. చెప్తారు! దానివల్ల లాభం ఉండదు! చిన్న నడుం నెప్పి ఏంబాగో ఏదో అనేస్తారు. చిన్న కడుపు నొప్పి అల్సరయి కూర్చుంటుంది!... అంతేకాదు మన్ని హెచ్చరిస్తారు. 'రొంప తెచ్చుకోకు!' అంటూ... రొంప క్రిములు బారలుచాచి మన్ని కాచి పట్టడానికి చూస్తున్నట్టు. పడతావు జాగ్రత్త! అంటారు ఉట్టినే నడుస్తూంటే. కూరలు బాగుంటే వాటికి వేసిన ఎరువులు వర్ణిస్తారు—మనకి అసహ్యం వేసేదాకా... చిక్కితే ఏ రోగం లేకుండా ఎందుకు చిక్కావో అంటారు. బలిస్తే అది బలుపుకాదు వాపు అంటారు. ఓ కునుకు తీయలేదు! అంటారు పొద్దుటే లేస్తూనే. 'తమ తెలివి తెలిసి, ఉట్టి ముట్టాకనుక' అంటారు... 'ఏం చెప్పాలో తెలియడంలేదు.' అంటారు గంభీరంగా... హతోస్మి. ఇలాంటివాళ్ళు మనచుట్టూ ఉంటూ వాతావరణం తడితడిగా నిరుత్సాహం పిండేలా వర్ణిస్తారు. కొట్లలో వాళ్ళకిలాంటి నిరాశావాదులు యిట్టే గుర్తు తెలుస్తారు ... ఏదీ కుదరదు, అంటూనే అన్నీ తొడిగిచూస్తారు వాళ్ళు...నాకెప్పుడూ ఇంతే అనుకుంటూ పక్క షాపులోకి దారి తీస్తారు. తమకున్న నిరుత్సాహం చాలదన్నట్టు నేకొన్న కొత్త కర్చీనుగుడ్డ 'మన్నదోయ్' అంటారు. నైలానా? అయితే వేడినీళ్ళలో వడేయకు సుమా—నాశనం ఐపోతుంది. అంటారు ...ఇలాంటివారికి అన్నీ అలాగే కన్పిస్తాయి. వాటి అందం కన్పించదు. మన్నిక కన్పించదు. అది పాడవడం కన్పిస్తుంది. అప్పుడది ఎంత అందహీనంగా ఉంటుందో కన్పిస్తుంది... 'నాతో ఓమాట చెప్పలేక పోయావా బజారుకి వెడుతున్నప్పుడు? చెప్పి ఉండునుగా?' అంది మా పక్కింటావిడ. 'మీరు అడగలేదు కదండీ?' అన్నాను...ఏం చేయలేక.

నిరుత్సాహం వింత వ్యాధి. అది పెరగనిస్తే విపరీతంగా యింతింతై పెరిగి జీవితాన్ని ఆక్రమించుకుంటుంది. జాగ్రత్త. అందుకే మామయ్య 'రోజులు బాగులేవు గొర్రె కరుస్తుంది కర్ర పట్టుకెళ్ళండి' అనే అత్తయ్యమీద కర్ర విరగేయని అనే వాడు! నిజమే అదుపులో పెట్టకపోతే నిరాశావాదం ఒంటెలాగా ఆశావాది గుడారం ఆక్రమించుకుని...తడిగుడ్డతో కోస్తుంది! ●

ఎంత దారుణమీ రాత్రి!

పి. ఎస్. నారాయణ



కలలంటూ కనేవాళ్ళను చూస్తే నాకు పరమ అసహ్యం. కలల్ని కని, వాటికి రంగులు పూసి జరగ్గ లేదే నేటికో మూడిపోస్తూ భయంతోనో, బాధతోనో... సంతోషంతోనో... మనస్సు విప్పుకుంటూ 'బొంతాస్సి' గడిపే వాళ్ళను గురించే చెబుతున్నది. అంతేగాదు... ఓ విలక్షణమైన జాతి వుస్తుంది...... మనస్సులో ఏదో వుంటుంది, కాని బయటకు వెళ్ళ గ్రక్కనూలేరు, లోపలికి మ్రింగనూ లేరు........ కాకపోగా అందరిలా జీవించాలను కుంటారు. కాని ఎన్నాళ్ళిలా? ఏనాడో ఆ గాలి బుడగ పటేల్మంటుంది.... వారి జీవితాన్నేగాకుండా వారితో పెనవేసుకొన్న మరెన్నో జీవితాల్ని నరకప్రాయం చేస్తారు.....

ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే— నేను ఉద్యోగరీత్యా వెళ్ళిన ఆ గ్రామంలో— నేను బస చేసిన ఆ యింటి యజమాని— ఆ వూరి కరణం గారు— నాకు చాలాకాలంగా నాన్నగారి ద్వారా పరిచయమున్నారు— నా మిత్రుడు, సహాధ్యాయి, 'సుబ్బరాజు' చచ్చిపోయాడు అని చెప్పినప్పుడు కొన్ని క్షణాలు నాకు సర్వం చీకటిలానే కనిపించింది.

సుబ్బరాజు నాకు మిత్రుడు.

మరో మాటలో చెప్పాలంటే— నేను, సుబ్బరాజు, శకుంతల మిత్రులం!

ఇప్పటికీ మిత్రులమే.

అంతేగాకుండా మా చదువైన మరు సంవత్సరంలోనే సుబ్బరాజు, శకుంతల భార్యాభర్తలయ్యారు.

సుబ్బరాజు గుర్తుకు రావటంతో శకుంతలా గుర్తుకు వచ్చింది!

"సుబ్బరాజు చచ్చిపోయాడా?" నేను ఆ షాక్ నుండి ఇంకా తేరుకోలేదు.

"...నాలుగు రోజులక్రితం ఎక్కడ్నించో ఎవరో ఉత్తరం వ్రాశాడు..... ఏదో యాక్సిడెంట్లో చచ్చిపోయాడట!"

ఎలాంటి దుర్వార్త?

మనస్సంతా అల్లకల్లోల మయింది.

ముగ్గురం ఎంత ఆత్మీయంగా ఉండేవాళ్లం?

"ఈ ఊళ్లో ఉంటున్నారా వాళ్ళు?" నాకు కొత్తగా ఆశ్చర్యం కలిగించిన మాట వాస్తవమే.

"ఏడు.... సంవత్సర మయింది వచ్చి!"

"శకుంతల ఎక్కడ వున్నది ఇప్పుడు?" నేను లేచి నిలబడుతూ అన్నాను.

'ఈ ఊళ్లోనే వున్నది.... పొద్దున వెళ్లొచ్చాను గూడా..... ఆమె నీకు తెలుసా?"

"ఆ .." ముందుకు అడుగులు వేయ సాగాను పర్సం మరచి.

శకుంతలకు ఎలాంటి గతి పట్టింది?

"పాలేరును పంపుతాను.... ఇల్లు చూపిస్తాడు కాస్తాగు!"

తరువాత ఐదు నిముషాలకే ముందు పాలేరు నడుస్తుండగా వెనుక నేను నడవ సాగాను.

చీకటి నల్లటి తెరలా ఆ ప్రదేశాన్నంతా--- కొద్ది నిముషాలక్రితం నా హృదయాన్ని కరణం గారు చెప్పిన వార్త కప్పివేసినట్లుగా---కప్పివేస్తోంది! అప్పటికే ఏదో భయంకర భూతంలా నిశ్శబ్దం ఆవరించింది. అక్కడక్కడా వెలుగుతున్న నూనె దీపాలు ఎర్రగా రాక్షసుడి గుడ్లలా కనబడుతున్నాయి. ఉండి ఉండి వినిపించే కీచురాళ్ళ మోత గుండెల్ని మొరటు తాళ్ళతో బంధించి వేస్తున్నట్లనిపిస్తోంది.

—రెండు సంవత్సరాల తరువాత శకుంతలను చూడబోతున్నాను. కాని, సంతోషంతో గాదు, ఉత్సాహంతో గాదు, ఆనందాన్ని నింపుకునేందుకు గాదు!

శకుంతలను ఇలా చూడవలసి వస్తుందని నేను కలలో గూడా అనుకోలేదు.

ముగ్గురం కలసి ఎంతకట్టుగా తిరిగాం!

—ఇంకా చెప్పాలంటే, నేనూ శకుంతలా.... ఆ రోజు సాయంత్రం ఏడు గంటల వరకూ......

మనస్సు విశాఖపట్టణంలో రోడ్డును కొరుక్కుతింటున్న అలల్లా పరుగెడుతోంది......

పొద్దు పోయింది... పౌర్ణమేమో సముద్రం గుర్రమెక్కిన మనిషిలా తూలుతోంది....

అలలకు అందని దూరంలో నేనూ శకుంతలా దగ్గరగా కూర్చొని వున్నాం.... శకుంతల ఇసుకలో పిచ్చిగీతలు గీస్తోంది, తలవంచుకొని. ఆమె ముఖంలోకి ఒక్క క్షణం నిరాశగా చూచాను.....

శకుంతల ఏడుస్తోంది!

"ఏడుస్తున్నావు గదూ?"

"మరేం చేయను ఇంకా?... ఆ ఆలోచనే మన స్నేహానికి కత్తెరవుతున్నప్పుడు!"

"హూ... పిచ్చిదానా! నేనంత మూర్ఖుణ్ణను కుంటున్నావా? నీలోని భావాలను నిర్భయంగా చెప్పినందుకు అభినందిస్తున్నాను... నా కోరికను మనిద్దరమూ మర్చిపోతే.... ఎప్పటిలా స్నేహితులమే. అంతేగాదు..... నా ప్రశ్నకు నీ సమాధానం నా గుండెల మీద పెద్ద దెబ్బే కొట్టినా..... నేను మాత్రం దానికి మనస్నేహాన్ని ఎరగా చేయదల్చుకోలేదు!" అన్నాను అనునయంగా.

ఇద్దరం ఇసుకలో సముద్రపు హోరును భరించలేనట్లుగా నడుస్తున్నాం.

"మరొకటి గూడా నీకు చెప్పాలి!" నంగిగా అన్నది.

"చెప్పు!"

"నేను సుబ్బరాజును వివాహం చేసుకోబోతున్నాను!"

"నా హృదయ పూర్వక అభినందనలు స్వీకరించు!"

సుబ్బరాజు అదృష్టవంతుడు!

వాళ్ళిద్దరి వివాహం— ఇద్దరి పెద్దలూ వ్యతిరేకించినప్పుడు— నా చేతుల మీదిగా జరిపాను! నా యింట్లో ఆతిథ్య మిచ్చాను.

సుబ్బరాజుకు చదువైన వెంటనే ఉద్యోగం దొరికింది. శకుంతలను తీసుకొని ఆ ఊరు వెళ్ళిపోయాడ.

వెళ్ళిన మూడు రోజులకు గాబోలు శకుంతల జాబు వ్రాసింది— ఉత్తరాన్ని కృతజ్ఞతతో రంగరించి పోస్టు చేసింది!

దానికి తగ్గ సమాధానం నేనూ వ్రాశాను.

తరువాత తరచు ఉత్తరాలు వస్తుండేవి!

-- చివరిసారి! ...

-పు... చివరిసారి సంవత్సరం క్రితం శకుంతల వ్రాసిన ఉత్తరంలో ఏదో వ్యక్తీకరించలేని వేదన, బాధ---నాకు అర్థం కాలేదు.-- అటు నాకూ, ఇంటి పరిస్థితులు, మానసిక అశాంతి--- నేనూ జాబు వ్రాయలేదు - అదేవేసు ఆఖరుసారి శకుంతలనుండి ఉత్తరం అందుకోవటం!

తీరిగా---వాళ్ళ సంసారపు ఆనందసాగరంలో ఏవో కొన్ని విషబిందువులు కలిసినట్లు అనిపించింది ఆ ఉత్తరంలో! కాని నేను జాబు వ్రాయటానికి శ్రద్ధ చూపలేదు!

నా పరిస్థితి అది!

"ఇదే బాబు!"పాలేరు కంఠం.

ఉలిక్కిపడ్డాను.

శకుంతల ఇల్లు అది! కొద్ది క్షణాలలో దుఃఖంలో మునిగి తేలుతున్న శకుంతలను చూడబోతున్నాను!

పాలేరును వెళ్లిపొమ్మని మెట్లెక్కి తలుపు తట్టాను.

తలుపు తీసింది శకుంతల.

--ఆమె మొఖం పీక్కుపోయి, తెల్లగా పాలిపోయివున్నది— ఆమె శకుంతలేనా?

ఒక్కక్షణం శూన్యంలోకి చూస్తున్నట్లుగా నా మొఖంలోకి చూచి గిరుక్కున వెనక్కు పరుగెత్తుకుంటూ లోపలికి వెళ్లిపోయింది.

తలుపు దగ్గరగా వేసి నేనూ లోపలికి వెళ్లాను.

గదిలో వేలాడుతున్న లాంతరు వెధవబ్రతుకులా మసకగా వెలుగుతున్నది— శకుంతల దిండులో తల దూర్చి ఏడుస్తున్నది.

వంగి, అనునయంగా, "ఛ! తప్పుకదూ....లే!" అన్నాను.

నాకంట్లోనూ నీరు గిర్రున తిరిగింది.

నాకూ ఇంతవరకు ఎవ్వరినీ ఇలా వోదార్చవలసిన అవసరం కలగలేదు.

పావుగంటవరకు శకుంతల దుఃఖం—నావేదన— ఆ గదిని ఆవరించిన నిశ్శబ్దాన్ని దుప్పటి తెరలా కప్పివేసినాయి.

"అంతా సర్వనాశనమైంది!" ఆ ఏడ్పులో అప్పుడప్పుడు అన్నమాటల్లో నాకు అర్థమయిన మాట అది!

నిజమే!

ఆమెకు సర్వనాశనమే ఇది!

చిట్టచివరకు నేనే అన్నాను: "లే... లేచి కూర్చో శకుంతలా!" అన్నాను.

నేను రెండుమూడు వోదార్పు మాటలన్న తరువాత లేచి కూర్చున్నది.

తరువాత రెండు నిమిషాలకు మౌనాన్ని భంగపరుస్తూ "నేనిక్కడున్నానని నీకెలా తెలుసు?"అడిగింది—అలా అడుగుతున్నప్పుడు వెలువరించిన వికారం నన్ను ఒక్కక్షణం అప్రతిభుణ్ణి చేసింది!

"ఏం అలా అడుగుతున్నావ్?" కన్నార్పకుండా ఆమె మొఖంలోకి చూస్తూ ఉండిపోయాను.

ఆమెకళ్ళు రెపరెపలాడించి, వో నిట్టూర్పు విడిచి, సంశయిస్తున్నట్లుగా, వో క్షణమాగి, "నిజం..... కొన్ని సంఘటనలు చాలా గమ్మత్తుగా వుంటాయి.... అవి ఎలా జరుగుతయి అంటే చెప్పలేం!...."అన్నది.

"ఏమైంది?" కొద్దిగా ముందుకు వంగిఉత్సుకతతో అడిగాను.

"......ఇంత దుఃఖంలో గూడా నాకు నవ్వు వస్తోంది! దాదాపు సంవత్సరం తరువాత ఈరోజు రాత్రిపూట ఈ సమయంలో మా గృహంలో కాలు పెట్టావ్ నీవు.... ఆయన లేరు...ఆయన అసలే లేరు .....దీనికోసరమే ఆయన ఇన్నాళ్ళూ ఎదురు చూచారు!" నిశ్చలంగా నా మొఖంలోకి చూస్తూ కూర్చుండిపోయింది.

"శకుంతలా!" నిర్వేదంతో అన్నాను.

తిరిగి నిట్టూర్పు విడిచింది.

"క్షమించు శకుంతలా! సుబ్బరాజు కోరిక తీర్చలేకపోయానన్నమాట!"నొచ్చుకుంటూ అన్నాను.

ఆమె ఒక్కక్షణం గూడా ఆలస్యం చేయకుండానే 'అలాగే జరిగివున్నట్లయితే నేనూ ఈ పాటికి...' త్వరత్వరగా అంటున్నది.

"శకుంతలా!"

"ఏళ్ళుగా!.... ఆయన నిన్నూ, నన్నూ, అనుమానిస్తున్నారనే విషయం నీకు తెలియదు..... అదే ఆయన్ని సంవత్సరంపట్టి కుమ్మరిపురుగులా తొలి

చేస్తోంది!" మరుక్షణంలోనే దిండులో తలదూర్చి వెక్కివెక్కి ఏడ్వ సాగింది.

—నా నెత్తిన ఎవరో బాదినట్లనిపించింది!

నా మొఖం నల్లగా మసిపూసినట్లయింది.

ఇదెక్కడి నిజం?

శకుంతలే నాడనుకుంటే వారిద్దరి వివాహం నా చేతులమీదుగా ఎందుకు జరుపుతాను?

నేనంత మూర్ఖుణ్ణా?

అంత కుటిలుణ్ణా?

"శకుంతలా!" ఆమె చెప్పిన విషయం నన్ను స్మృతి [illegible] చేసింది!

[illegible]డు సుబ్బరాజు చచ్చిపోయాడనే బాధ కంటె—అతడు నా మీద వేసిన అభాండమే నన్ను అమితంగా బాధిస్తోంది.

తల దిమ్మెక్కింది.

అక్కడ కూర్చోలేక బయట కొచ్చేశాను.

ఆమె ఏడుపు మరింత హెచ్చింది.

నేనక్కడ ఉండలేను— ఆమె మాటలు నా నర [illegible] పట్టుకులాగి హింసిస్తున్నాయి....

—నేను భరించలేను.

తలుపు దగ్గరకు వేసి రోడ్డుమీదకు నడిచాను.

ఇలా నాలుగు అడుగులు వేశానో లేదో ఎవరో [illegible]వాడు ఉండలాంటి కాగితాన్ని నా చేతిలో కు[illegible] పరుగెడుతున్నట్లుగా వెళ్ళిపోయాడు!

[illegible] నోరు పెగల్లేదు.

—భయంతో నోరు పిడచకట్టుకు పోయింది!

ఎవరీ కుర్రవాడు?

ఏమిటా కాగితం?

—[illegible] చీకటి ప్రతిబంధకంగా [illegible]

[illegible]—ఈ ఊళ్ళో నాకు తెలిసినవారుగాని, శత్రు[illegible] ఎవరున్నారని?

వెనక్కి చూడకుండా పెద్ద పెద్ద అంగలతో కరణంగారి ఇంట్లో వచ్చి పడ్డాను!

ఎంత దూరమీ రాత్రి!

త్వరత్వరగా వరండాలో వ్రేలాడుతున్న దీపం దగ్గరకు వెళ్ళి చేతిలోని ఉండను విప్పాను.

"నేను వచ్చానని తెలిసిన మరుక్షణంలోనే నీవు శకుంతల సమక్షంలో వాల్తావని నాకు తెలుసు. నీవు ప్రాణాలతోమాత్రం ఈ ఊరి పొలిమేరలు దాటివెళ్ళవ్.. ———సుబ్బరాజు".

పెనుగాలి నన్ను ఊపేస్తూ వీచినట్లనిపించింది.

సుబ్బరాజు బ్రతికే ఉన్నాడా?

చాలా విచిత్రమైన సంగతి!

తలెత్తాను.

మసక వెలుతురులో కరణంగారు నిల్చొనివున్నారు.

"ఏమిటది?"

ఒక్కక్షణం సంశయించినా, ఇది సంశయించ టానికి తావుగాదని కాగితాన్ని ఆయనకిచ్చి అక్కడే పడక్కుర్చీలో కూర్చున్నాను— గట్టిగా కళ్ళు మూసుకొని!

ఏమిటి సుబ్బరాజు?

ఎందుకిలా మారిపోయాడు?

అసలు అలాంటి అనుమానం అతడిలో ఎందుకు కలిగింది?


కందిరీగల్లా రొద చేస్తూ చుట్టూ తిరగ సాగినయి ఈ ప్రశ్నలు!

—ఉద్యోగరీత్యా వచ్చిన ఈ ఊళ్ళో ఎలాంటి సంఘటన........

అసలు సుబ్బరాజు విషయం నాకు తెలియకుండా వుంటే—తెల్లవారుఝామున మొదటి బస్సులో నేను ఈ ఊరిని వదిలి పెట్టి వుండే వాడిని!

"ఏమిటది?" చిన్నగా కరణంగారు అన్నారు తరువాత పావుగంటకు.

ఆయన నా ఎదురుగ్గా కూర్చొని వున్నారు.



పేలవంగా నవ్వాను.

"సుబ్బరాజు బ్రతికే వున్నాడు!"

"అదే నాకు అర్ధం కావటం లేదు!"

"నాకూ అర్ధంకావట్లే— మీకూ సుబ్బరాజు అర్ధంకాలేదు.! అలా అర్ధంగాక పోవటమే నన్ను ఇంతగా కించపరిచింది!" అంటూ జరిగిన విషయం శకుంతల చెప్పగా నేను తెలుసుకున్న — ఆయనకు చెప్పాను.

ఆయనా ఓ నిట్టూర్పు విడిచారు.

"మనస్సులో ఒకటి పెట్టుకొని పైకి ఇలా ప్రవర్తించే వాళ్ళంటేనే నాకు పరమ అసహ్యం— ఇన్నాళ్ళు కలిసి మెలిసి తిరిగాం... అప్పటికీ వాడు నన్నూ, శకుంతలనూ అర్ధం చేసుకోలేకపోయాడూ అంటే అది మా దౌర్భాగ్యం.....అసలు అంత అనుమానమున్నప్పుడు ఆమెను ఎందుకు వివాహం చేసుకోవాలి?" కొద్ది క్షణాల నిశ్శబ్దం తరువాత, "శకుంతల జీవితాన్ని నిప్పులమీద దొర్లిస్తున్నాడు.... తనను తాను హింసించుకోవటమే గాకుండా!"

"సుబ్బరాజు బ్రతికే ఉన్నాడని ఆ అమ్మాయికి తెలియ జేద్దామా?"

"తెలియ బరచండి.."

ఆయన పాలేరును పిలిచి ఏదో చెప్పబోతుండ గానే "వానిసునకార్యానికి శకుంతలా సంతోషిస్తుంది. ఆ గీటీదే యివ్వమనండి!" అన్నాను పేలవపు నవ్వుతో.

పాలేరు వెళ్ళిపోయాడు.

ఒక్కసారి సుబ్బరాజును కలిస్తే!

ముఖాముఖి అసలు సంగతి తేల్చుకోవచ్చుగదా!

నాకోసరంగాదు— నాజీవితం మీద భయంతో గాదు —శకుంతల కోసరం!

"నేను సుబ్బరాజును కలుద్దామనుకుంటున్నాను!"

"నీకెందుకయ్యా పిచ్చివాడా...చూస్తూ చూస్తూ పులినోట్లో తలపెడతానంటావ్.....గుట్టు చప్పుడు గాకుండా తెల్లవారే టప్పటికి మొదటిబస్సెక్కి వెళ్ళిపో...వాళ్ళ చావేదో వాళ్ళు చస్తారు!" ఆయన నవ్వారు.

"అలా కాదు..సుబ్బరాజు మరీ అంత మూర్ఖు డనుకోను....వాడితో మాట్లాడతాను...ఈనాటి ఆభయంకర నాటకానికి తెర పడి పోవాలి.! తెలియని నిశ్చయం నన్ను ఉద్రిక్తుణ్ణి చేసింది.

—క్షణం, దిండులో తలదూర్చి ఏడుస్తున్న శకుంతల కళ్ళముందు మెదిలింది. !

శకుంతలమీద, గాలికి రెపరెపలాడుతున్న ఆమె జీవితంమీద నాకు అపరిమితమైన జాలి కలిగింది!

"ఇప్పుడు సుబ్బరాజు ఎక్కడ దొరుకుతాడు?"

"—అతణ్ణి పట్టుకోవటం ఏమంతకష్టమైన పని గాదు. గొంతువరకూ త్రాగి రామతిలకం ఇంట్లో పడివుంటాడు!"

"రామతిలకం ఎవరు?" ముందుకు వంగాను.

"ఓ స్త్రీ!" అసహ్యంగా మారిన ఆయన కంఠమూ, మొఖమూ ఆ స్త్రీ ఎలాంటిదో చెప్పేసినయి.

‘నన్ను కాలేజీ క్రికెట్ జట్టుకు కేప్టెన్‌గా ఎంచుకొన్నారు!’




కాని, కొన్ని నెలలకు ముందు నాకు ఎల్లప్పుడూ నీరసంగా వుండేది. అందువలన నన్ను క్రికెట్ జట్టులో చేర్చుకోలేదు. ఒక డాక్టర్ని చూచాను.

డాక్టరు ఇలా అన్నారు: “నీకు చదువుకు, ఆటకు కావలసిన అదనపు శక్తి కోసం రోజూ హార్లిక్స్ త్రాగు.”



హార్లిక్స్ అద్భుతంగా పనిచేసింది. నా ఓపిక, ఉత్సాహములను చూచి నన్ను క్రికెట్ జట్టుకు కేప్టెన్‌గా ఎంచుకొన్నారు!




హార్లిక్స్ సహాయముతో ప్రగతి చెందాను!

చురుకుగా వుండే యువతీ యువకులకు వాళ్ళు వినియోగ పరిచే శక్తిని యిచ్చుటలో హార్లిక్స్ సహాయపడుతుంది. హార్లిక్స్ నీరసత్వాన్ని పోగొట్టి మిమ్మలిని మంచి ఆరోగ్యముతో వుంచుతుంది. చిన్న వారికీ పెద్ద వారికీ హార్లిక్స్ శ్రేష్ఠమైన ఆహారము. రోజూ హార్లిక్స్ త్రాగండి!

హార్లిక్స్ అదనపు శక్తిని కలిగించును!

పూర్తి మీగడ గల పాలతో గోధుమ పిండి మరియు మాల్టెడ్ బార్లీల పోషకవంతమైన సారములు చేర్చి తయారు చేయబడినది.



తరచు మూత్రం విసర్జిస్తున్నారా!

తరచు మూత్ర విసర్జన ఒక ప్రమాదకరమైన వ్యాధి. ఇది రోజు రోజుకు వ్యాధిగ్రస్తుని పై తన ప్రభావం చూపి, మృత్యుముఖానికి దారి తీస్తుంది.

ఈ వ్యాధిచే బాధపడువారు అధిక దాహము, ఆకలి, శరీరమంతా పోట్లు, శారీరక మానసిక కార్యములందు అశ్రద్ధ, దినదినము నరములు బలహీనములగుట, దురదలు, చర్మ వ్యాధులు, కాలేయ మాంద్యము, బలహీనమైన మూత్ర పిండములు, సరిగా లేని మూత్ర కోశము కలిగి యుందురు. ఈ వ్యాధిని అశ్రద్ధ చేసిన యెడల పక్షవాతము, చూపు మాంద్యము, నిద్రలేకుండుట, అతిసారము, రాచ కురుపులు, శారీరక మానసిక బలహీనత, అలసట, నిస్త్రాణ, నరముల బలహీనత సంభవించును.

ఈ వ్యాధిచే బాధపడువారు మాకు వ్రాయ గోరదమైనది: మేము "ఉచిత వైద్య సలహా" యిచ్చి, ఈ ప్రమాదకరమైన వ్యాధినుండి ఇన్‌జక్షనులు, ఉపవాసములు లేక కఠిన ఆహార నియమములు లేకుండా విముక్తి పొందుటకు సహాయపడెదము.

BARRYS REMEDIES
LABORATORIES (A.P.W.)
10, Welesley Square, Calcutta-16

ఎంత దూరమీ రాత్రి!

సుబ్బరాజా ఇంత పతనావస్థలోకి దిగజారి పోయాడా?

నా ఆశ్చర్యానికి అంతులేదు!

రెండు సంవత్సరాల కాలం ఎలాంటి మనిషిని ఎలా మార్చింది?

డబ్బు ఉంది. చదువు వుంది. అందం వుంది. అవి మనిషిని ఈస్థితిలోకి దిగజార్చటానికా ఉపయోగ పడింది?

—ఏమో?

"ఆ యిల్లెక్కడ?"

"నీవెళ్తావా అక్కడికి?"

"అవును!"

"వద్దు!"

"ఏం?"

ఆయన ఒక్కక్షణం సాలోచనగా ఆగి అన్నారు. "ఈ వ్యవహారం చాలా లౌక్యంగా జరిగిపోవాలి.. మరి నీలా ముక్కుకు సూటిగా పోవాలనుకుంటే నోటికి తగిలేది చేదే!...అలాకాదు ...సుబ్బరాజును శకుంతలను భగవంతుడికి వదిలేసి— నీవు ఉద్యోగరీత్యా ఈ ఊరు వచ్చావ్ అనుకుందాం—తెల్లవారు ఝామున మొదటి బస్సులో వెళ్ళిపోతానంటావా 'శహభాష్' అంటాను....కాదంటావా, తెల్లవారిందాకా ఉండు.. మనిద్దరం కల్సివెళ్దాం. మంచి చెడ్డలు మాట్లాడదాం....అప్పటికీ వాడు చెవిపట్టుకు వ్రేలాడుతానంటాడా...అనుభవించనీయ్. వచ్చేద్దాం...ఇక— ఈ ఊళ్లో ఉన్నంతకాలం నీమీద ఈగనైనా వాలనీయను. ..ఒక్క సుబ్బరాజుగాదు లక్ష సుబ్బరాజులొచ్చినా నిన్నేం చేయలేరు..నేను ఈ ఊరికి కరణాన్ని!" ఆయన ఫక్కున నవ్వాడు.

నేను చిన్నగా అన్నాను: "నామీద నాకు భయం లేదు. కానీ తెల్లవారింతరువాత ఒక్కక్షణం గూడా ఈ ఊళ్లో ఉండదల్చుకోలేదు....నామనస్సును నలిపి వేసింది న్యూస్...ఈ రాత్రికే సుబ్బరాజును చూడాలి తరువాత అటునుంచి అటే బస్సు స్టాండుకు వెళ్ళి మొదటి బస్సు వచ్చేటంతవరకూ అక్కడే కూర్చుంటాను!"



"సరే నీయిష్టం.. అయితే స్నానంచేసి భోంచేసి వెళ్దాం..!"...

"ఇప్పుడు నాకవేమీ వద్దు!"

"అదేం లాభం లేదు... కానీయ్.. ఆ కొంపలో కొంత ఆలోచనకు అవకాశముంటుంది. !" నవ్వారు.

పాలేరు నీళ్ళు తోడాడు.

స్నానం చేశాను.

వడియింట్లో భోజనం వడ్డించారు.

అప్పుడు గాని నాకు గుర్తుకు రాలేదు—అతిధినైన నామూలకంగా ఆయింట్లో ఇంకా భోంచేయలేదని!

సిగ్గు పడ్డాను.

ఇస్తరిముందు కూర్చున్నాను.

కరణంగారు ఏవేవో చెబుతున్నారు.

అన్యమనస్కంగానే ఊకొడతున్నాను.

నామనసంతా సుబ్బరాజుమీద లగ్నమై యున్నది.

సుబ్బరాజును చూడాలి!

సుబ్బరాజుతో నామీద కలిగిన అపోహను తుడిచి వేయాలి. !

అప్పుడే నాకు శాంతి!

వక్క పలుకు తీసుకొని గుడ్డ వేసుకున్నాను.

"ఈ గంటా నిన్నేం మార్చలేకపోయిందన్నమాట. సరే పద!" అన్నారు ఆయన.

నేను మాట్లాడలేదు. సుబ్బరాజా నన్ను క్షమిస్తున్నాడు!

"పాలేరును పంపుతారా?"

"లేదు.. నేనే వస్తున్నాను పదు!"

ఆయన్ని ఎలా వద్దనాలో, ఎందుకువద్దనాలో అర్థం కాలేదు నాకు!

గడప దాటుతుండగా "ఇప్పుడెంతయిందో తెలుసా?" అన్నారు ఆయన.

"పన్నెండయిందేమో?"

"అవును.. ఇంత అర్ధరాత్రి అతడిని కలవటం అవసరమనుకుంటున్నావా?"— చివరి ప్రయత్నంగా అన్నారు నామనస్సు మార్చేందుకు!

"—లేదు, ఇప్పుడే వెళ్దాం!"

చీకట్లో రోడ్డుమీద కాలుపెట్టాం.

నాలుగడుగులు వేసిం తరువాత, పాలేరు చేతులో కర్రతో మావెంట వస్తున్నాడని నేను గ్రహించాను!

అలా అర్ధరాత్రి నిశ్శబ్దంగా చలిలో ముడుచుకు పడుకున్న ఇళ్లను దాటుకుంటూ ఊరి బయటకెళ్ళాం.

అక్కడే కొత్తగా కట్టిన ఓ డాబాయిల్లు ఉన్నది.

పాలేరును వెళ్ళి రామతిలకాన్ని పిలవమన్నారు కరణం గారు.

పాలేరు తలుపు తట్టాడు.

పావుగంట తరువాత విసుక్కుంటూ వచ్చి ఓ స్త్రీ తలుపు తీసింది— ఆమే రామతిలకం అని

ఆమె ఆకారమే చెబుతోంది!

తలుపు తీస్తూనే గయ్యిన లేచింది.

పాలేరు చిన్నగా "కరణంగారు వచ్చారు!" అన్నాడు.

ఆమె మరుక్షణంలోనే పిల్లిలా మారిపోయింది. తడబడుతూ తలుపులు బార్లా తెరిచి, "ఎక్కడ ఎక్కడ?" అన్నది. కరణంగారిని చూస్తూనే "నమస్కారాలండీ...... రండి! రండి!"

ఆమె కంఠంలోని భయాన్ని ఇట్టే పసిగట్టాను.

"నువ్వే ఇటురా!"

దగ్గరకు పరుగెత్తుతున్నట్లుగా వచ్చింది.

"సుబ్బరాజున్నాడా?"

ఒక్క క్షణం సంశయించి, నసుగుతున్నట్లుగా భయం భయంగా, "ఉన్నారు బాబూ!" అన్నది.

"ఏంచేస్తున్నాడు?"

"వెనగ్గదిలో పడుకున్నారు?"

"తాగివున్నాడా?"

అవునన్నట్లు తలూపింది,

"లేపు....మాట్లాడాలి!" అధికార యుతమయిన ఆయన కంఠానికి నేనూ ఆశ్చర్య పోయాను.

"నాకు భయం బాబూ! చంపుతాడు!"

"ఏం చంపడ్లే లేపు!"

"గంటక్రితం ఆయన పెళ్ళాం వచ్చింది.. ఇద్దరూ ఏదో ఘర్షణ పడ్డారు. తిట్టుకున్నారు.. ఏదేదో అనుకున్నారు.... విసురుగా వెళ్ళిపోయింది. ఆతరువాత మళ్ళీ మస్తుగా తాగాడు..మన స్పృహలో లేడు!"

"శకుంతలవచ్చివెళ్ళిందా?" ఆశ్చర్యంగా అన్నాను.

"అవును బాబు!"

కరణంగారు ముందు నడిచారు. నేను అనుసరించాను.

రామతిలకం భయం భయంగా వెంట వచ్చింది.

"ఏగదిలో?" కరణంగారు పెద్దగానే అన్నారు వెనక్కు తిరిగి.

ఆమె చూపించింది.

కరణంగారు తలుపు నెట్టారు.

తలుపులు రెండూ బార్లా తెరుచుకున్నాయి.

సుబ్బరాజు మంచంమీద పడుకొని వున్నాడు.

నేను ముందుకు అడుగువేసిలేపుద మనితట్టాను.

చేతికి అతడి శరీరం చల్లగా తగిలింది.

అనుమానంగా, ఆదుర్దాగా మరోసారి చూచాను. అతడు చచ్చి పోయాడు.!

వెనగ్గా రామతిలకం పట్టుకువచ్చిన లాంతరు వెలుతురులో మంచంమీద ఒక కాగితం కనబడింది.

అందులో ఇలా వున్నది:

"శకుంతలా,

నాకళ్ళు ఆలస్యంగా తెరిపించావ్. అందుకే బ్రతకలేను.

—సుబ్బరాజు".



దుమ్ములపేటలో సంతోషంగా వున్న కొందరు పిల్లలతో మాక్స్ క్రోల్, ఆయన సతీమణి బ్లాంచ్ క్రోల్.

అమెరికన దంపతుల అనన్య సేవ

మాక్స్ క్రోల్, బ్లాంచ్ క్రోల్ అనే వృద్ధ దంపతులు ఒక మనిషి గాయాలకు కట్లు కడుతున్నా, ఒకపాప టెంపరేచరు చూస్తున్నా వారు వైద్యులా? అనిపిస్తుంది.

వారు ఏడాదినుంచి కాకినాడ దేవాలయం వీధిలోని తమ ఇంటిదగ్గర సైకిళ్ళు ఎక్కి 'దుమ్ములపేట'కు వెళ్ళివస్తున్నారు. ఈపేట కాకినాడకు మూడు మైళ్ళలో వుంది. వైద్య కేంద్రానికి కావలసిన వేడి నీళ్ళు, కట్లుకట్టే పీలికలు మొదలైనవన్నీ తమతో కూడా తీసుకువెళ్తారు. కేంద్రానికి తరచుగా తల్లులు, పిల్లలు వస్తుంటారు. అప్పుడప్పుడు మగవారు చేప కరచిందనో, జబ్బలు బెణికాయనో వస్తుంటారు. వారందరినీ శ్రద్ధగా పరీక్షించి, గాయాలు కడిగి తగిన సలహాలిచ్చి, ఔషధాలిచ్చి పంపి వేస్తుంటారు.

జాన్ మోజెస్ అనే ఆయన తనంతట తను కంపౌండరుగా సాయపడుతున్నారు. రోగులు తెలుగు భాషలో చెప్పినది అర్థం కానప్పుడు ఆయన ఈవృద్ధ వైద్యులకు ఇంగ్లీషులో చెబుతుంటారు.

ఒక్కొక్కరోజున 50 మంది కూడా రోగులు వస్తుంటారు.

క్రోల్ దంపతులు ఫిబ్రవరినెలలో అమెరికా శాంతిదళం సభ్యులుగా కాకినాడ ప్రాంతంలో వ్యవసాయదారులకు సహాయం చేయడానికి వచ్చారు. మొదటవారి కుమారుడు మైకేల్ ఏంజెల్ శాంతిదళంలో చేరగా, ఆ తరువాత తల్లిదండ్రులుకూడా చేరారు. అందుచేత వారు 'మేము రెండవతరం శాంతిదళం వాలంటీరులం' అని ఛలోక్తికి అంటుంటారు.

ఒకసారి 'దుమ్ములపేట'తో సహా కొన్ని బెస్తగ్రామాలలో తీవ్రంగా మసూచి వ్యాధి రావడంతో వారు వైద్యసేవలోకి దిగడం జరిగింది.

వారుభయులూ, మరొక ఇద్దరు శాంతి దళం వాలంటీర్లు కలిసి బెస్తగ్రామాలలో మసూచివ్యాధి వచ్చినవారికి వైద్యం చేస్తూ రానివారికి టీకాలు వేశారు.

వారికి అనేక మార్గాలలో ఔషధాలు సప్లయి అవుతూంటాయి. కొన్ని ఔషధాల్ని శాంతిదళం వాలంటీరులైన వైద్యులు విరాళంగా ఇస్తుంటారు, కొన్ని మందులను కాకినాడ వైద్యులిస్తుంటారు. మిగతావాటిని క్రోల్స్ దంపతులు తమ స్వల్పజీతాలనుంచి కొంటుంటారు. మందుల కోసం వీరు నెలకు 40 నుంచి 60 రూపాయలవరకు ఖర్చు పెడుతుంటారు!

అయితే, తాము చేస్తున్నది చాలదనీ, వ్యాధిగ్రస్తులమీద దయా దాక్షిణ్యాలు సానుభూతి చూపటం ఎక్కువ జరుగుతున్నదిగాని వైద్యం చేయడం తక్కువేనని అంటారు వారు.


'వ్యాధిగ్రస్తులకు కొంత ఊరట కలిగించగలిగితే అదే మాకు పదివేలు' అంటుంది క్రోల్ సతీమణి.

ప్రతిఫలాపేక్షలేని ఈ వృద్ధ దంపతుల సేవ ఎంతయినా ప్రశంసనీయం.

—వి. ఎం. చెరియన్

పండిత్ డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యమునకు-బలవృద్ధికి
అమృత
స్త్రీల ఆరోగ్యానికి
బాలపాల
బిడ్డల టానిక్కు
రక్తశోధక
రక్తశుద్ధికి
చ్యవనప్రాశ
దగ్గుకు
ఆయుర్వేదాశ్రమం (ప్రై) లిమిటెడ్ మదరాసు-17.

తెల్లవెంట్రుకలుండవు
పొగడడం మాకు ఇష్టంలేదు. "Palitari" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్లవానిని నల్లవిగామార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధిపరచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/-
Sri Krishna Chandra Vaidya
(APH) P. O. Katrisarai (Gaya)



లివెన్సా
వాడండి
DZ 1613 ATG

వారఫలం

29-11-1968 శుక్రవారం మొదలు 5-12-1968 గురువారం వరకు

మేషం : వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు ఏర్పడి తరువాత సర్దుకొంటాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. బంధు మిత్రులను కల్సుకొంటారు.

వృషభం : వ్యాపారంలో ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు ఏర్పడతాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిధునం : వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వారం ఆఖరులో ఆకస్మికంగా చికాకులు ఏర్పడతాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

కర్కాటకం : ఇదివరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణంద్వారా కార్యసాధన చేయగలరు. సాహిత్య కళా రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు—సంతోషకరమైన వార్తలనువింటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

సింహం లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. వృత్తిలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం మధ్యలో అనుకూలమైన మార్పులు వస్తాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

కన్య : భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. వారం మధ్య ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి. సాహసముతోకూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగాఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

తుల : ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. సాటివారితో వాద ప్రతివాదాలు తగవు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో చికాకులు కలుగుతాయి. ఆందోళన కలుగుతుంది.

స్త్రీలకు—బంధు మిత్రులను కల్సుకొంటారు. ప్రయాణాలోచనలు చేస్తారు.

వృశ్చికం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. వృత్తిలో సాటివారితో పోటీ పెరుగుతుంది. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

ధనుస్సు : సామాన్యమైన పనులకు కూడా విశేషమైన ప్రయత్నం చేయవలసి వస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. నూతన వ్యవహారాలు శ్రమమీద ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

మకరం వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు—సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

మీనం : మీ ఆత్మ విశ్వాసమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించగలదు. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. సాహిత్య కళా రంగాల్లో మీ కృషి రాణించగలదు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. శుభ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు.

—మహేష్

■ వయస్సు చిన్నదే అయినా పెద్దలందరినీ మించిన పద్ధతిలో గొప్ప నియమాలను అనుసరించినవారు ధర్మవృద్ధులు. వయస్సు చేత మాత్రం పెద్దలయినవారు వయో వృద్ధులు. సాధారణంగా అనుభవజ్ఞులు కావడంవల్ల వయోవృద్ధులకు గౌరవం వుంటుంది. అయినా ధర్మవృద్ధుల కున్నంత గౌరవం వయోవృద్ధులకు ఉండదు. వయో వృద్ధులుకూడా ధర్మవృద్ధుల యెడల ఎక్కువమర్యాద చూపుతారు.

యోగాగ్నిని కల్పించుకొని సతీదేవి మరణించిన తర్వాత పరమేశ్వరుడు మరి వివాహ ప్రసక్తిలేకుండా తపోనిష్ఠను అవలంబించాడు. సతీదేవి మరుజన్మలో హిమవంతుని కుమార్తె పార్వతిగా జన్మించింది. ఆమె శివునకే పత్నికాగలదని నారదుడు జోస్యం చెప్పాడు. పార్వతి శివుని తప్ప మరొకర్ని వివాహమాడ దలచలేదు. నారదుడి సలహా పైని హిమవంతుడు పార్వతిని తపస్సు చేసుకుంటున్న శివుని శుశ్రూషకు పంపాడు. ఆ సమయంలో ఇంద్రుని ప్రోత్సాహంపైని మన్మథుడు శివునికి పార్వతిపయి ప్రేమ కలిగించడానికి యత్నించాడు. శివుడు దీనిని కనిపెట్టి మూడవకన్నుతెరిచి మన్మథుణ్ని భస్మంచేసి, అక్కడినుండి వెళ్ళిపోయాడు. ఈ సంఘటనచూసి పార్వతి దిగ్భ్రాంతిని పొందింది.

తపస్సుచేసి, శివుని మెప్పించిననేగాని తన మనోరథం సిద్ధించదని తెలుసుకున్న పార్వతి ఘోరమైన తపస్సు చెయ్యదలచింది. తపస్సు చెయ్యడానికి తల్లి అనుమతించలేదు. అయినా తండ్రి అనుమతిని సంపాదించి ఆమె తపస్సు ప్రారంభించింది.

ఇదివరలో తపస్సు చేసేవారి పద్ధతులను బాగా ఆకళించుకుని పార్వతీదేవి ఆ పద్ధతుల కంటే కఠినమైన పద్ధతులను అవలంబించింది. చెట్లనుండి రాలి నేలమీద పడిన ఆకులు ఆహారంగా చేసే తపస్సు మిక్కిలి కఠినమైనదని మహామునులే నిర్ణయించారు. ఈమె ఆ ఆకులను కూడా




స్వీకరించకుండా తపస్సుచేసింది. అందువల్లనే పార్వతీదేవికి 'అపర్ణ' అనే పేరు వచ్చింది. పర్ణం అంటే ఆకు. దాన్ని గ్రహించనిది అపర్ణ అని అర్థం. ఇంత ఘోర తపస్సును ఎవ్వరూ ఎప్పుడూ చెయ్యలేదు. దీన్ని తెలుసుకున్న మహామునులు ఆశ్చర్యపోయారు. "అందువల్లనే వయోవృద్ధులయిన మహామునులందరూ వయస్సు చేత బాల అయినా, తపోమూలంగా ధర్మవృద్ధ అయిన పార్వతిని అభినందించడానికి ఆమె ఆశ్రమానికి వచ్చారు. దీనిని బట్టే 'నధర్మవృద్ధేషు వయస్సమీక్ష్యతే' అనే లోకోక్తి యేర్పడింది.

ఈ విధంగా తపస్సుచేసి, మారు వేషంతో వచ్చిన పరమేశ్వరుని అగ్నిపరీక్షకు నిలిచి, ఆయన మెప్పును పొంది పార్వతీదేవి తనకోరికను సఫలం చేసుకుంది. అంతే కాదు. ఆమె శివుని శరీరంలోని అర్ధ భాగంగా కూడా అయింది.

ప్రధానమైనది గుణం కానీ వయస్సు కాదు; దానికి, స్త్రీ పురుషభేదాన్ని అనుసరించి తారతమ్యమూ లేదు. గుణాలు ఎక్కడ వున్నా గౌరవింపదగినవే! అంచేతే పెద్దలన్నారు —

గుణాః పూజాస్థానం గుణిషు
నచ లింగం నచ వయః' అని. ●





పాల్స్‌లో ఒకవార బల్ల దగ్గర కూర్చుని ఇంత ఆనందంగా ఉందేమిటి నాకు? అని ఆలోచించుకుంటుంది లలిత. ఇంకా రష్ ఎక్కువగా లేదు. సాయంత్రం ఐదుగంటలు కావస్తూంది.

అప్పటికే లోపల చీకటిగా ఉండి సన్నని వెన్నెలలాగా కాంతి వెదజిమ్ముతున్నాయి దీపాలు. చుట్టూ అద్దాలు, చక్కని వర్ణ చిత్రాలు ఆ పటువెల్గులలో ఎంతో అందంగా ఉన్నాయి. ఆ దీపాలూ ఆ వెల్గూ, ఆ హోటలూ అన్నీ లలిత జీవితంలో ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నాయి.

అక్కడే తొలిసారి ఏకాంతంగా పరాయివాడైనా తన గౌరవం కాపాడిన మోహన్‌తో కాలక్షేపం చేసింది. ఇప్పుడా మోహన్ రాకకోసమే ఎదురు చూస్తూంది. వస్తానన్న టైము దాటిపోయింది. అదేం అంత వింత విషయం కాదుగాని ప్రేమించిన వ్యక్తిపట్ల ప్రతి చిన్నవిషయం ఆలోచనలకి దారితీసి ఊపిరి సలపనివ్వదు. ఐన ప్రతి ఐదునిముషాల ఆలస్యంలోనూ తనవారి కేదో అయిపోయిందేమో అని ప్రాణం కొట్టుకోవడం ప్రేమ ప్రేరేపించే వింతల్లో ఒకటి కాబోలు.

సరిగ్గా ఆరునెలల క్రిందట తొలిసారి మోహన్‌తో పరిచయం అయింది లలితకి. సాయంత్రం రద్దీ టైము. బస్సులో జనం వేలాడుతున్నారు. ఒకపక్క వర్షం పట్టుకుంది. ఎక్కబోతున్న బస్సు కాస్త కదలడంతో క్రిందపడింది లలిత. ఎవరో తక్షణం చేయి అందించి లేవదీశారు. బస్సు కోసం వేచివున్నవాళ్ళంతా ముసి ముసి నవ్వులు నవ్వుతున్నారు. లలిత చీరంతా బురదైపోయింది. చేయి అందించిన వ్యక్తి మటుకు నొచ్చుకున్నాడు. 'అయ్యో, ఇలా రండి — ఎదుటి హోటల్లోకి వెడదాం. క్లీన్ చేసుకుందురుగాని' అంటూ తన ప్రమేయం లేకుండా రోడ్డు దాటించాడు. అదే తొలిసారి పాల్స్‌లోకి అడుగుపెట్టడం. సాధ్యమైనంతవరకు చీర శుభ్రం చేసుకుని వచ్చి అతని ఎదురుగుండా కూర్చుంది లలిత. కాఫీ ఆర్డరిచ్చాడతను. ఒకరిపేర్లొకళ్ళు తెలుసుకోవడం అప్పుడు సహజమే కదా!

కొత్త సీరియల్ ప్రారంభం



'నా పేరు మోహన్. నా వృత్తి
మా,' నవ్వుతూ అన్నాడు అతను.
'నా పేరు లలిత. ఇక్కడే వో కంపె
పనిచేస్తున్నాను' అని చెప్పింది లలిత.
షేనత్తతో ఉంటున్నాను. ఆవిడే
స్నే. నాకింకెవరూ లేరు' అని కూడా
ంది లలిత.
'అయ్యో పాపం. చాలా లోన్లీగా ఉండి
వాలి మీకు. అయినా ఉద్యోగం చేస్తున్నా
చాలామంది స్నేహితులే ఉండాలే'
ాడు మోహన్.
లేదండీ, మా అత్తయ్యదదో తరహా.
కీత నాకు స్నేహితులు కూడా తక్కువే'
ంచింది లలిత.
ద్దన్నా వినకుండా ఇంటిదాకా వచ్చాడు
జు మోహన్. జరిగినదంతా చెప్పాడు.
ుగా నాయనా, పోనీలే ఏదో సమయానికి
ని కాపాడావు' అందేగాని 'మళ్లీ రా'
మటుకు ఆహ్వానించలేదు అత్తయ్య.
ుకే కోపం వచ్చింది లలితకి. ఏం

మనిషి ఈ అత్తయ్య. 'మళ్ళీ అతగాణ్ణి చూడ్డం పడుతుందో పడదో అన్న బాధ, అత్తయ్య మూర్ఖత్వం...వీటిని గురించి ఆలోచించి ఏడ్చి ఏడ్చి నిద్రపోయిందారాత్రి.

కాని ఆమె తలపోసినట్టు ఆమె హీరో నాసి రకం కాదు. కొంచెం గట్టిప్రాణమే. అత్తయ్యని చూసిన మోహన్ 'అయ్యో ఇంత అందమైన అమ్మాయికా ఇలాంటి గార్డియన్' అనుకున్నాడు. ఏమైనా సరే లలితని చూసే తీరాలని నిర్ణయించుకున్నాడు. అలాగ్గానే మరునాడు ఆఫీసు లోంచి లలిత అడుగు బయటపెట్టగానే— ఎదురుగా వెళ్ళాడు చిరునవ్వు ముఖంతో.

ఈ రెండవసారి కలుసుకోవడమే మిగిలిన కలయికలకి నాంది అయింది. అప్పుడప్పుడో అరగంట పార్కుల్లోనూ, కాఫీ హోటళ్ళలోనూ కాలక్షేపం చేస్తూ మోహన్ పర్సు ఘనంగా ఉన్నప్పుడు మధ్యాహ్నం భోజనాలు హోటల్లో చేస్తూ స్నేహాన్ని వృద్ధి చేసుకున్నారు. 'ఇలా స్నేహంగా ఉండడంలో తప్పేముంది? ఇదేం పాతరాతి యుగం కనకనా?' అంటూ అందంగా నవ్వే మోహన్ ఆ క్షణంతో ప్రపంచపుటంచులకి రమ్మన్నా వెళ్ళేదే లలిత!

దీనిలో తప్పేంలేదు. ఇది జీవితం. ఇన్నాళ్ళూ నేను బ్రతికి లేను. ఇప్పుడే ఇతర కన్నెలలాగా స్వేచ్ఛను చవిచూస్తున్నాను అనుకుంది లలిత.

ప్రేమించు ప్రేమకై

..గడచిన ఆరుమాసాలనీ తలచుకుంటూ మోహన్ రాకకోసం ఎదురు చూస్తూంది లలిత. ఈ ఆనందకరమైన స్థితి శాశ్వతంగా ఉంటుందా; లేక కలగంటున్నానా? అని ఏ క్షణానికాక్షణమే లలిత అనుకోక పోలేదు. మోహన్‌కే కనక ఇంకొంచెం నిలకడైన ఉద్యోగం ఉంటేనా! తక్షణం పెళ్ళి చేసుకుందును. అత్తయ్య ఒప్పుకున్నా లేకున్నా ఫరవాలేదు అనుకుంది. తను మొండికేస్తే అత్తయ్య మటుకు ఏం చేయకలదు? కాని మోహన్‌కి అప్పుడూ అప్పుడూ వస్తుందేగాని డబ్బు నిలకడగా రాదు. అదే బెంగ లలితకి.

అప్పుడే తలుపు తోసుకుని లోపలికి వచ్చాడు మోహన్. లలితహృదయం గమ్మత్తుగా కొట్టుకుంది. క్రిందటిసారి చూసినప్పటికంటే ప్రతిసారి అందంగా కన్పిస్తున్నాడామె కళ్ళకి మోహన్. ఈ ఊళ్ళో ఇతనిలాంటి వ్యక్తి మరొకడు ఉండడు అనుకుంది. తన జీవితంలో తటస్థపడినది ఈ వ్యక్తి ఒక్కడే అనీ, తనకావిషయంలో అసలే అనుభవం లేదనీ ఒక్క క్షణంకూడా ఆలోచించలేదు లలిత. ఈ వ్యక్తి తనకి సర్వస్వం కావాలన్నదే ఆమె ఏకైక కోరికగా మారింది. ఎంత అందంగా బట్టలు వేసుకుంటాడు! ఎంత హుందాగా నడుస్తున్నాడు—అనుకుని చిరునవ్వుతో అతని ముఖంలోకి చూసింది.

లలితకంటే ఏమాత్రం జీవితం తెలిసినవాళ్ళకేనా మోహన్‌ని చూడగానే నిజం తెలుస్తుంది. అందమైన పాంటు, చక్కని బూట్లు, మెత్తని సిల్కుషర్టు...జీవితం కంటె ఈ వ్యక్తి వేషం కొంచెం విస్తృతమే అనిపించకమానదు. రోజూ బ్రతికే మనిషి అలా ఉండడం కష్టం. లలితకేదేం తెలియదు. తెలుసుకోవాలన్న కోర్కెకూడా లేదు. హృదయాన్ని కళ్ళలో నింపుకుని అతనికేసి చూస్తూంది. గత ఆరుమాసాలుగా కలగంటున్న ఆముఖం, ఆ ముఖంలోని అందమైన కళ్ళు విశాలమైన నుదురు, చక్కగా వంగిన జుట్టు... మైమరచి చూస్తూంది లలిత.

నవ్వుతూనే ఎదుటి కుర్చీలో చతికిలపడ్డాడు మోహన్.

'చాలా ఆలస్యం చేశానా? క్షమించు లలితా' కళ్ళలోకి చూస్తూ అన్నాడు.

'లేదు. లేదు. నువ్వేం ఆలస్యం చెయ్యలేదు మోహన్. నేనే త్వరగా వచ్చాను.' నవ్వుతూ అంది.

'నీ ఫోను వచ్చేసరికి నా ఆనందం ఏమని చెప్పను. నిజంగానే డ్రాగన్ ఊరుకి వెళ్ళిందా? వారం రోజులు మనిష్టం అన్నమాట.' లలితచేయి తనచేతిలోకి తీసుకుంటూ అన్నాడు మోహన్.

తన అత్తయ్యని అలా అన్నందుకు చిన్న పుచ్చుకున్నా లలిత తైట్‌గా నవ్వేసింది.

'అర్జెంటుగా రమ్మని టెలిగ్రావ్ వచ్చింది. విశాఖపట్నానికి దగ్గిర ఓ పల్లెటూళ్ళో ఉన్నాయి అత్తయ్య పొలాలూ అవీ' చెప్పింది.


'మరి నీకు కావలా?'

తెలిసిన అవ్వగారిని అట్టే పెట్టింది'

'ఆ అవ్వగారు కథలుగాని మోయదు కదా?'

'స్నేహితురాలితో సినిమాకు వెడుతున్నానని చెప్పాను. నమ్మినట్టే తోచింది. అయినా సాయంత్రం పెందరాడే వెళ్ళిపోదాం' అంది మనస్సులో పిరికితనాన్ని నొచుకుంటూ.

'పిరికి! అందుకే మీ అత్తయ్య రాజ్యం ఏలుతూంది. నీలా ఉద్యోగం చేసుకుంటున్న పిల్లలు చూడు ఎంత సరదాగా ఉంటున్నారో' వేళాకోళం చేశాడుమోహన్.



'అమ్మా నాన్నా పోయిన దగ్గరనుంచీ అత్తయ్యే నన్ను పెంచింది. చదువు చెప్పించింది. నాకు జ్ఞానం వచ్చిన దగ్గరనుంచీ ఆవిడ తప్పించి ఎవరూ తెలియదు.'

'అందుకేగా భక్తిగా ఉంటావు. సరే ఏం తిందాం. నువ్వు చెప్తావా ? నేను ఆర్డరివ్వనా ?'

'నువ్వే చెప్పు' అంది లలిత. తనుచెప్తే అతని దగ్గరేముందో తెలియదు. తీరా అతనిచేత ఎక్కువ కర్చు చేయించానేమో అనే బెంగ పీకుతుంది. అందుకే అలా అంది లలిత.

'పీచ్‌మల్బా తిందాం' అన్నాడు హుషారుగా.

'వద్దు ఎందుకు లెమనేడ్‌తాగి వెళ్లిపోదాం' అంది లలిత.

'ఫరవాలేదు. ఈ వేళ డబ్బుందిగా.' అంటూ ఆర్డరిచ్చాడు మోహన్.

'నాకే కనక ఏమాత్రం డబ్బున్నా ఈ రోజే నిన్ను పెళ్లి చేసుకుందును. మీ అత్తయ్య ఏమన్నాసరే' అన్నాడు మోహన్—వైటర్ చెవిని పడకుండా గొంతు తగ్గించి.

'మోహన్ ఏమాత్రం ఆస్తికూడా లేదా? నీ రాబడి తప్పించి' దీనంగా అడిగింది లలిత. ఏమాత్రం వెనుక ఆసరా ఉన్నా ఎవరినీ లక్ష్యపెట్టకుండా పెళ్లి చేసుకుందుకు లలిత సిద్ధమే. అప్పుడు అత్తయ్యకి కూడా అభ్యంతరం ఉండకపోవచ్చు నని లలిత భావన.

'ఉంది. కాని అదేమంత చెప్పుకోతగ్గదికాదు. నా భార్యని హోదాలో ఉంచడాని కదేం సరిపోదు లలితా'

'హోదా ఎవరికి కావాలి ? హాయిగా ఉంటే చాలదా ?'

'చాలదు. నీలాంటి భార్యని సామాన్యంగా ఎలా ఉంచడం ?' ప్రేమగా లలిత కళ్లల్లోకి చూస్తూ అన్నాడు మోహన్.

'నా కవేం అక్కరలేదు. ఏదో హాయిగా కాలం వెళ్లపుచ్చకల్గితే చాలు. అత్తయ్య నాచేత అందుకేగా ఉద్యోగం చేయిస్తోంది.'


'ఎందుకు? నీ కాళ్లమీద నువ్వు నిలబడడానికా ?' ఆశ్చర్యంగా అన్నాడు మోహన్.


'అలా అని కాదు, కాని ఒకవేళ ఏద్నైనా అవసరం అయితే బెంబేలు పడిపోకుండా ఉండడానికని.'

'పోనీలే ఆమాత్రం ఉద్యోగం చేస్తున్నావు కనకనే మనం కలుసుకోవడం పడింది. అత్తయ్య తరవాతేనా ఆస్తి వస్తుందిగా!'

'రాదు. రాదు. నాకేం రాదు మోహన్. అంతా ఆమె పెంపుడు కొడుకులాంటి వాడొకాయనున్నాడు ఆయనగారికి వెడుతుంది. నాకు పెళ్లి చేసుకునేదాకానే ఆధారం. తరవాత భర్తే' చెప్పింది లలిత.

'నిజంగానా ! అంత డబ్బుండి, నిన్ను చిన్నతనంనుంచీ పెంచి నీ కివ్వకుండా ఉంటుందంటే నేనెలా నమ్మగలాను లలితా. నీ ఆస్తికోసం నిన్ను ప్రేమిస్తున్నానని





వేసవి
కాలములో
చర్మ
బాధలను పొందకుండుటకు



సల్ ఫర్
టాయిలెట్ సోపు

మొటిమలు, చమట పొక్కులు, స్వల్పమైన యితర చర్మ బాధలను పోగొట్ట సుఖము నిచ్చును.

BENGAL CHEMICAL
CALCUTTA - BOMBAY - KANPUR

ప్రేమించు ప్రేమకై

అనుకుని చెప్తున్నావు అవునా ?'

'లేదు మోహన్. నిజమే చెప్పాను. అత్తయ్య పోయాక ఆయనగారే నాకు గార్డియన్ అవుతాడు. నే పెళ్ళిచేసుకునే దాకా నా బాధ్యత ఆయన వహిస్తాడుట. ఇవన్నీ అత్తయ్యే ఒకరోజు చెప్పింది.'

'మై గాడ్! ఏం మనిషి. అయితే నువ్వు ఆస్తికి వారసురాలివి కాదన్నమాటేగా ?' అతని కంఠస్వరంలో ఎక్కడో అసంతృప్తి



ధ్వనించిందా అనిపించింది లలిత.

'అత్తయ్యకున్నవి మనకెందుకు? నీకు నేనూ, నాకు నువ్వూ ఉంటే చాలదా ? ఏం మోహన్?' అతని సమాధానం పైననే తన భవిష్యత్తు ఆధారపడి ఉందన్నంత ఆత్రంగా అడిగింది లలిత.

'అవుననుకో...' ఓ క్షణం ఆగాడు మోహన్. అతని ముఖం కొంచెం కళ తప్పినట్టు తోచింది లలితకి.

'ఏమిటి ? మధ్యలోనే ఆగిపోయావేం. చెప్పు మోహన్. నాకు సమాధానం చెప్పు. నీకోసం నే నెంత తెగించానో చూశావుకదా? నువ్వు తెలియని క్రితం నేను ఎలా ఉండేదాన్నో కూడా మరిచిపోయాను. ఈ రోజు నీతోటిదే ప్రపంచం అనుకుంటున్నాను. నీకేదైనా నిలకడైన రాబడి ఏర్పడితే— ఇద్దరం హాయిగా బ్రతుకుదాం. ఏమంటావు?'

'అనడాని కేముందోయ్. నేనుమటుకు అంతకుమించి కోరేదేముంది చెప్పు ... సినిమాకి పోదామన్నావుగా. బయలుదేరుదామా?' మాట మార్చేశాడు మోహన్.

మోహన్‌లో వచ్చినమార్పు గ్రహించలేనంత తెలివితక్కువదికాదు లలిత. అతని ధోరణికి వింతపడ్డా నిజం గ్రహించి సిగ్గుపడింది.

'ఆస్తిలేకుండా నేను అక్కరలేదన్నమాట నీకు! అత్తయ్య అనేమాటలు నిజమే అని ఇప్పుడు తోస్తూంది. నీకు ముందుగా తెలియడమే మంచిదయిందికదూ మోహన్?' అంటూ చేతిసంచీ అందుకుని లేచి నిలబడింది లలిత.

'చక్కని సాయంత్రం తీవ్రమైన విషయాలను గురించి ఆలోచించి ఎందుకు పాడుచేస్తావు లలితా, హాయిగా సినిమాకి పోదాం. నీకు తలనొప్పి రాకుండా ఉంటే అటునుంచి అటే బీచికి వెడదాం. తరవాత ఇంటికి ఏం?' వంగి లలిత ముఖంలోకి చూస్తూ అడిగాడు.

'పోనీ సినిమా మానేద్దామా?' సంశయంగా అంది లలిత.

'టిక్కెట్లు కొనేశానుగా మానేయడం ఎందుకు రా పోదాం.'

బిల్లు చెల్లించి బయటికి నడిచారు ఇద్దరూ.

ఇద్ద రికిద్దరూ ఎవరి ఆలోచనలో వాళ్ళు

3 నెలలు ఉచిత బహుమతి



స్త్రీలకు అందాన్నిచ్చే కాశ్మీర్ ఆర్ట్ చీరెలు సరికొత్త ఆకర్షణీయమైన నమూనాలతోను రంగులతోను యీ బుటువుకు తగినట్లు వగావగ గలవు. పెద్ద సైజులో మాత్రమే లభించును. 1 డీలక్సు-చీరరు. 11లు; 2కి రు. 20లు; 3కి రు. 28లు; 4కి రు. 36/- రెండు లేక అంతకు పై చీరెలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం

మీ ఆర్డరును పోస్టు పార్సిల్ ద్వారా పంపెదము.

ARVIND AGENCIES (APW-22)
P. B. 1408. Delhi-6.

వచ్చారు.

'మోహన్ రేపు కలుసుకుందామా?' లిబర్టీ ప్రోగ్రామువద్దని సినిమా నుంచి టాక్సీలో ఇంటికి వస్తూంటే అడిగింది లలిత.

'చూద్దాం. రేపు నాకు తెరిపి ఉంటుందో ఉండదో. వీలుచూసుకుని ఉత్తరం రాసి పంపిస్తాను. సరేనా?' టాక్సీ దిగి తలుపు తెరుస్తూ అన్నాడు మోహన్.

'అలాగే' అంటూ నిరుత్సాహంగా లోపలికి నడిచింది లలిత.

'అమ్మయ్య' అని టాక్సీ తలుపు ధాటీగా వేసి ముందుకు సాగాడు మోహన్.

మరునాటి ఉదయమే అత్తయ్య కళ్లపడ నవసరం లేనందుకు సంతోషించింది లలిత. ఆలోచనలతో తల వేడెక్కిపోయింది. ఏడ్చి కళ్లు వాచిపోయాయి. మోహన్ మళ్లీ కలిసిస్తాడన్న నమ్మకం సన్నగిల్లింది లలితకి.

ఉదయంలేచి శుభ్రంగా చన్నీళ్లతో స్నానంచేసింది. స్నేహితులకి ఉత్తరాలు రాస్తూ కూర్చుంది.

'ఆఫీసులేదా అమ్మాయి ?' అని అడిగారు అవ్వగారు.

'ఉందండీ ఒంట్లో బద్ధకంగా ఉంది. ఈ రోజు వెళ్లను.' అంది లలిత.

'రాత్రి బాగా పొద్దుపోయినట్టుందే.' అంది అవ్వగారు.

'అవునండీ. కబుర్లుచెపుతూ ఉండి పోయాను' అంటూ కూర్చున్న చోటనుంచి లేచింది లలిత. ఈ అవ్వగారింకా ఏం ప్రశ్నలువేసి ఆరాలు తీస్తుందో అని భయం వేసింది లలితకి.

'సీతమ్మ వెళ్లి అప్పుడే నాలుగురోజులైందా ?' అడిగింది అవ్వగారు.

'లేదండీ నిన్ననేగా వెళ్లింది ? ఈ రోజింకా రైల్లోనే ఉంటుందేమో !' నవ్వుతూ అంది లలిత.

'అంతేనా. అప్పుడే చూశావా నువ్వెలా డీలా అయిపోయావో ?'

వేళాకోళం చేశారు అవ్వగారు.

'అత్తయ్యతో బాగా అలవాటైపోయింది. ఒక్కరోజు లేకపోయేసరికి ఎలాగో ఉంది' అంది లలిత.

అత్తయ్య తిరిగివచ్చేలోగా మోహన్ ఉత్తరం పంపకుండా ఉంటాడా ? అని లోపల ఊహించుకుంటుంది లలిత. 'ఈ కాలం పిల్లలలో కూడా ఇంత అమాయకులు ఉంటారా.' అంటూ బుగ్గలు నొక్కుకుంది అవ్వగారు. ఎంత వద్దనుకున్నా నిన్నటి మోహన్ ప్రవర్తన వింతగా తోచడం మొదలుపెట్టింది లలితకి. తనేమందని అలా మారిపోయాడు ? అంత సరదాగా ప్రారంభం అయిన సాయంత్రం అంత భారంగా ఎందుకైపోయింది? థియేటర్‌లో కూడా తన ఆలోచనలలో మునిగి మనిషి అక్కడేవున్నా మనస్సు ఎక్కడో ఉన్నట్టున్నాడు మోహన్. 'రేపు వస్తావుకదు' అని అడగలేదు. సరికదా 'మళ్లీ ఎప్పుడు దర్శనం ?' అంటే నేఫోను చేస్తాను.రెండు మూడు రోజులపాటు తొందరపనులు ఉన్నాయి.' అని తప్పించుకున్నాడే గాని 'అయ్యో కలుసుకోలేక పోతున్నాం' అన్న బాధేనా వ్యక్తం చెయ్యలేదు... అన్ని కలిపి ఆలోచిస్తే అసలు అర్థం కావడం మానేసింది లలితకి.

ఎన్నడూ లేనిది ఈ ఆరునెలలలో ఎన్ని అబద్ధాలు చెప్పింది తను ? 'ఏమో రోజూ ఆలస్యం అవుతూంది ?' అని యాధాలాపంగా అత్తయ్య అడిగినా ఉలిక్కిపడింది. ఏవేవో కుంటిసాకులు చెప్పింది. కంపెనీలో ఎక్కువ పని అప్పజెప్పారంది. ఒక అమ్మాయి, జబ్బుపడింది ఆ పిల్లపని కూడా నేనే చేస్తున్నాను అంది. ఓ రోజు అత్తయ్య అవ్వగారితో చెప్తుంటే వింది కూడా, మా లలిత ఈమధ్య బాగుంటోంది అని, పిచ్చి అత్తయ్య. నమ్మించి మోసం చేస్తూ కాలక్షేపం చేస్తుంది— ఈ లలిత అని గ్రహించలేకపోయింది.

అత్తయ్యవన్నీ పూర్వకాలపు ఊహలు. ఆడపిల్లకి పెళ్లి అయేదాకానే ఉద్యోగం అయినా చదువైనా అని నమ్మేమనిషి.

'కష్టాల్లో మనసు పెరిగినంతగా సుఖ సౌఖ్యాలలో పెరగదే' అంటుంది.

'నాకేం డబ్బుంది' అన్న ధోరణిలో ఉంటే వాళ్లు ఎప్పటికీ బాగుపడరు. డబ్బుంటేచాలా అంటుంది. అందుకే చిన్నతనంలోనే తల్లీ తండ్రీ చచ్చిపోయిన లలితని చేరదీసి ప్రాణానికి ప్రాణంగా పెంచింది. చదువు చెప్పించింది. తగిన సంబంధం దొరికేదాకా ఉద్యోగంలో ఉండనీ అనుకుంది. ఆస్తి ఉందన్న నమ్మకం లలితకి ఎప్పుడూ కలగనివ్వలేదు. మామూలు సంసారిలాగా తనూ కాలక్షేపంచేస్తూ ఏదో జాగ్రత్తగా బ్రతకాలి అన్న ఊహను బలంగా లలితలో నాటింది. ఈ అత్తయ్య కూడా లేకపోతే నాగతేమిటి ? అని అప్పుడప్పుడు లలిత ఆలోచించేది. అలాంటప్పుడే తన చదువూ, ఉద్యోగం ఆమెకు ధైర్యాన్ని ఇచ్చేవి.

మోహన్ తొలిరోజు తనని ఇంటికి తీసుకువచ్చిననాడే అత్తయ్యకు నచ్చలేదు.




'భేషజం జాస్తి' అని ఒక్కమాటలో కొట్టి పారేసింది. అందుకే అతను మళ్లీ ఇంటి చుట్టుపక్కలకి వచ్చే అవకాశం కలుగ లేదు. అందుకే లలిత అతన్ని ఆఫీసు అయాకా, లంచ్ సమయంలోనూ, ఆఫీసు ఎగ్గొట్టి కలుసుకునే పరిస్థితి ఏర్పడింది. 'అత్తయ్య మోహన్‌ని లైక్‌చేస్తే ఎంత బాగుండును' అని లక్షసార్లైనా అనుకుని ఉంటుంది లలిత. అదే జరిగితే ఈ మానసికమైన బాధ, అత్తయ్యని మోసం చేస్తున్నానే అనే బెంగ లేకుండాపోయేది. కాని అది కుదరనిమాట అని ఎన్నోసార్లు తేలిపోయింది. 'బస్సులో ఆరోజువచ్చి నాయన కనిపించారత్తయ్యా' అని ఎప్పుడేనా చెప్తే—'పోదూ పోజులరాయుడు! ఏనీ గ్రటా చేయడనుకుంటాను. ఉల్ఫాగా డబ్బుదొరికితే జల్సాగా తిరిగే బాపతులాగా తోచాడు' అంది. చెలరేగిన ఆశలు కాస్తా చల్లారిపోయాయి లలితకి. ఇక అత్తయ్య మోహన్ ఊసు ఎత్తినా వినిపించుకోదని తేలిపోయింది. అందుకనే మోహన్‌కి ఏపాటి దేనా ఆస్తి ఉన్నా, రాబడి ఉన్నా ఎంత బాగుండును, అని పదేపదే అనుకుంది లలిత. అప్పుడేనా అత్తయ్యని ఒప్పించవచ్చునేమో అని కొత్త ఆశ చిగురించింది. కాని అది కాస్తా మొగ్గలోనే తుంచాడు మోహన్. గాలిలో ప్రేమలో హాయిగా బ్రతుకుతాం అని ఎలాగ నమ్మడం? అది సాధ్యమా?.. తనకది సాధ్యమే అనిపించింది. ప్రేమించు కున్న వ్యక్తులు కలిసి బ్రతకకల్గితే ఎటు వంటి కష్టాలనైనా ఎదుర్కోగలరని

ప్రేమించు ప్రేమకై

నమ్మింది. కాని ఆ నమ్మకపు పునాదినే కదలించి వదిలాడు మోహన్. 'ప్రతిక్షణం డబ్బుకోసం, రేపటి భోజనంకోసం బాధ పడుతూ బ్రతకడం నాలక్ష్యం కాదు' అన్నాడు. మరి సంపాదించేపనిలో తీవ్రమైన కృషి ఎందుకు చేయడు? అని ఎన్నోసార్లు ప్రశ్నించుకుంది లలిత. వచ్చిన డబ్బంతా ఖర్చు చేసేస్తాడు. కూడపెట్టే ఆలోచనే చేయడు. ఒకరోజు అడిగిందికూడా. 'పోదూ, ఈరోజు నువ్వు దగ్గరుండి, నాదగ్గర డబ్బుకూడా ఉన్నప్పుడు హాయిగా ఖర్చు చేసుకుందుకు లేకుండా ఎందుకొచ్చిన బెడద? డబ్బు సంగతి జ్ఞాపకంచేసి మన సాన్నిహిత్యం పాడుచేయ్యకు' అన్నాడు. తనంటే ఎంతప్రేమ! అనుకుంది. మరి నిన్న ఎందుకు అత్తయ్య ఆస్తికి వారసురాలిని అనుకున్నాడు? ఆ ప్రశ్న వెర్రితలలువేసి వెక్కిరించింది లలితని. ఎందుకీ డబ్బు గొడవ మధ్య తలెత్తాలి? ఎందుకీ గొడవ? మేం ఎందుకు హాయిగా పెళ్లిచేసుకుని కలోగంజోతాగుతూ బ్రతకకూడదు?... ప్రశ్నల పరంపరతో తల బరువెక్కిపోయింది లలితకి.

ఉదయం పదకొండు గంటలు దాటింది. ఇంకా స్నానమైనా చేయకుండా ఆలోచనలు ముసురుకోగా అలాగే కూర్చుండిపోయింది. చేతిలో తెరచిన పుస్తకం తెరచినట్టే ఉండిపోయింది. ఇంతలో అప్పగారు అమ్మాయి, అని పిలవడం విని



పించి లేచి నిలబడింది. వడిలో పుస్తకం క్రింద పడిపోయింది. అప్పుడు గుర్తు వచ్చింది తను నవల చదువుదామని కూర్చు న్న సంగతి. పిలిచిన అప్పగారు తిన్నగా గది లోకే వచ్చారు. 'ఎవడో జానెడు వెధవ ఈ ఉత్తరం యిచ్చి వెళ్లాడమ్మా. ఉండరా అని కేక వేసినా ఆగలేదు'. అంటూ చేయిజాపి ఉత్తరం చూపెట్టింది. ఆవిడ చేతిలోంచి లాక్కున్నంత త్వరగా తీసుకుంది లలిత ఉత్తరాన్ని. తన ప్రవర్తనకి తనే సిగ్గు పడి 'నా స్నేహితురాలు చీటి పంపిస్తానంది అప్పగారూ అంతే' అంది.

'చదూ—చింపి' అన్నారు అప్పగారు.

ఓ క్షణం తెల్లబోయినా తేరుకుని తేలికగా నవ్వేసింది లలిత.

'ఏముంటుంది అప్పగారూ, ఆఫీసుకి రాలేదేం? వంట్లో బాగులేదా, సాయం త్రం వస్తానులే అని రాసి ఉంటుంది' అంది కవరు చింపకుండానే

'ఏం చోద్యమే. ఆఫీసు వేళదాటి రెండు గంటలుకూడా రాలేదు. అప్పుడే బెంగ పెట్టుకుందా నీ స్నేహితురాలు!' బుగ్గలు నొక్కుకుని వంటింట్లోకి వెళ్లిపోయారు అప్పగారు. వంగి నేలమీది పుస్తకం పైకి తీసింది లలిత—కవరా పుస్తకంలో పెట్టి క్షణంసేపు ఆలోచించింది. ఏం రాసి ఉంటాడు? అని ఆమె గుండె దడ దడ లాడింది. దానిలో తానూహించని విధంగా ఉండాలని లలిత కోరిక. తన వూహలన్నీ అబద్ధం అవాలనీ, మోహన్ తనకోసం పరితపించిపోయి నువ్వులేకుండా నేను ఉండ లేను, అని వ్రాయాలనీ లలిత కోరిక. కాని ఏమో ఉత్తరంలో ఏం రాశాడో అన్న తెలి యని భయం ఉత్తరం తెరవనీయలేదు ... చివరికి ఉత్తరం చూసింది లలిత. తీక్ష ణంగా చదివింది. ఒక్క పేజీలో ముత్యాల లాంటి అక్షరాలతో వ్రాశాడు ... చదివి ఉత్తరాన్ని అతి జాగ్రత్తగా మడిచి పెట్టింది ... అది చాలా ముఖ్యమైనది అన్నట్టు తన భవిష్యత్తు కది ఆటపట్టు న్నట్టు ... లలిత నెమ్మదిగా లేచివెళ్లి మంచంమీద పడుకుంది. తిరిగి ఉత్తరం తెరిచి చదివింది...

డియరెస్టు లలితా,

నిన్న నా ప్రవర్తనకి నొచ్చుకున్నావా? నా మనస్సు బాగా లేదు. ఏదోపని నా

మనస్సుని పట్టి పీడించింది. అందేత అలా అయిపోయాను. ఏం అనుకోవు కదూ. ఇప్పుడిక అసలు విషయం వ్రాస్తాను ... నిన్ను ఏ ముహూర్తంలో చూశానో ఆ క్షణంనుంచీ ప్రేమించాను. కాని నేను దురదృష్టవంతుణ్ణి. ధనం లేనివాణ్ణి. నిన్ను పెళ్ళిచేసుకున్నా సుఖపెట్టలేనివాణ్ణి. కనీసం నీకైనా నాకైనా కొంచెం ఆస్థి ఉంటే ఎంత బాగుండును ? అదే అనుకున్నాను. కాని మీ అత్తయ్య వారసుడు వేరని నీకు ఆమె ఆస్థిలో కించిత్తయినా రాదని చెప్పేశావు. నా ఆశలన్నీ నిరాశలై పోయాయి. నీ ఆస్థికోసం కాదు సుమా నా ఆశ. నిన్ను పెళ్ళిచేసుకోవడం కోసమే. ఏమాత్రం రాబడిలేకుంటే రేపటి భోజనం ఎక్కణ్ణుంచి వస్తుంది? అన్న ఆలోచనతో ఈరోజు కూడా పాడుచేసుకోవడం— నేను ఊహించలేను. నాకీ బ్రతుకు భారంగా తోచే సమయంలో నువ్వూ నామీద ఆధారపడి ఉంటావు. అది మంచిదికాదు లలితా. ఇది ముందే తెలుసుకోవడం నీకూ నాకూ కూడా మంచిదయింది. రేపో చక్కని సంబంధం చూసి నీకు మీ అత్తయ్య వివాహం చేస్తుంది—కనీసం నువ్వైనా సుఖపడతావు? ప్రేమకి ఫలితం కష్టాలూ నిందలూ కావు లలితా. సుఖించడం. అది సాధ్యపడనిచోట ప్రేమ క్షీణించిపోతుంది. మనిద్దరిమధ్యా చిన్నమెత్తు ఆస్థిలేదు. నేనీ జీవితంలో నిలదొక్కుకునేసరికి ఎన్నాళ్ళు ఎన్నేళ్ళు పడుతుందో చెప్పలేను. జీవితంనుంచి తప్పించుకు పారిపోలేం. దాన్ని ఎదుర్కోడమే మంచిది కదా. మన స్నేహం తీయని కలగా ఊహించుకుని నన్ను మరిచిపో. నేను కర్కోటకుడిననీ,ఆస్థికోసం నిన్ను ప్రేమించానని దూషించడంలో నీకు ఉపశాంతి లభ్యం అయితే — అలాగే చేయి లలితా— నేను నీ తిట్లని సంతోషంగా భరిస్తాను అప్పుడేనా నన్ను మరిచిపోవడం నీకు సులభం అవుతుంది. ఏదో ఒకరోజు చక్కని సంసారంలో పడతావు. సుఖపడతావు. అదే నీ పట్ల నా కోరిక. నన్ను మరిచిపోడానికి ప్రయత్నించు లలితా — నేనో వారం రోజులు ఊరువదిలి వెడుతున్నాను —
సి. మోహన్.

ఒకటికి పదిసార్లు ఉత్తరం చదివింది లలిత.


అక్కడక్కడ చదివింది మళ్ళీ చదివింది. ఎంతసేపు ఎన్నిసార్లు ఎన్నిరకాలుగా చదివినా లలితకి దుఃఖం రాలేదు. హృదయం ఒకవిధంగా తేలికైపోయింది. మళ్ళీ ఉత్తరాన్ని అతి జాగ్రత్తగా మడిచింది—నాలుగు మడతలూ సమానంగా లేకపోతే ప్రమాద మన్నంత జాగ్రత్తగా మడతలు పెట్టింది.

అదన్నమాట అసలు సమస్య! అనుకుంది.

హఠాత్తుగా పజిల్‌లో సర్దుకున్న ముక్కలలాగా అంతా స్పష్టంగా కనిపించింది లలితకి. అత్తయ్య ఆస్థికి తను వారసురాలిని అవుతుందని భ్రమించాడు. నిజం తేలిపోవడంతో చెర్లో చేపలాగా బయటపడిపోయాడు. ‘అందుకన్నమాట లానామాట చెప్పినప్పుడు కొద్దిగా అతని ముఖం నల్లబడింది’ ఆక్షణంలో అతని ముఖం జ్ఞాపకం చేసుకోకుండా ఉండలేక పోయింది. అతని కంఠస్వరంలో సంగీతం లోపించడం, అతని అతిమృదుత్వంలో కనీ కనిపించని మొరటుతనం ప్రవేశించడం, తనచుట్టూ తిరిగే అతని ఆలోచనలు దూరానికి ప్రయాణం కావడం అన్నీ... ఒకదానివెనక ఒకటి జ్ఞాపకానికి వచ్చాయి లలితకి.

నవ్వుకుంది లలిత. నిశ్చితంగా ఉన్న నవ్వు తన చెవులకే వింతగాతోచింది లలితకి. స్టుపిడ్ ! ఇది రోమాన్సు. మేలుకో. అని తట్టిలేపినట్టు అనిపించింది. ఏడ్వాలా ? ఏడ్పురాలేదే...లేదు చిన్నపిల్లలు ఏడుస్తారు. మోసపోయినవాళ్ళు ఏడుస్తారు ... తను పెరిగింది. ఈరోజు ఈదెబ్బతో తన హృదయం పెరిగింది—అనుకుంది లలిత. అందుకే ఏడవలేదు లలిత. బాధ భరింపరానిదే అయినా దుఃఖం ముంచుకు రాలేదు. కళ్ళకి ముందున్న పొరలు తొలగిపోయినట్టయింది లలితకి. ‘జీవితంలో ఏమాత్రం అనుభవం ఉన్నా మోహన్ ధోరణి పసిగట్టగలిగేదాన్ని! ఇంట్లోవాళ్ళు ఏమాత్రం పెరిగే అవకాశం ఇవ్వకపోవడంవల్ల కదా ఇలా జరిగింది... అనుకుంది. ఏమైతేనేం...మోహన్‌తో తన స్నేహం ముగిసింది. ఇక తిరిగి ప్రారంభం అవడంకూడా అసంభవం. అందేత ఈ విషయాలు మనస్సులో పెట్టుకుని మళ్ళీ బాధపడకూడదనుకుంది. ఇదొక గుణపాఠం అనుకుంది. అత్తయ్యతో ఇకపై అపద్ధాలు చెప్పడం, అత్తయ్యని మోసగించవలసి రావడంలాంటి వికపై ఉండనందుకు స్వేచ్ఛగా నిట్టూర్చింది. ఇన్నాళ్ళూ అబద్ధపు తెరలు అల్లుకుంటూ మోహన్‌తో తనస్నేహం సంగతి బయిట పడ నివ్వలేదు. పెళ్ళిచేసుకోవాలని గట్టిగా నిశ్చయించుకున్న తరువాత అత్తయ్యతో చెప్పి మొండికేసి పెళ్ళి చేసుకుందా మను కుంది. కాని తొలి అధ్యాయంలోనే కథ అడ్డం తిరిగింది.

(ఇంకా ఉంది)





(రెండవభాగం)

గౌరీపతి స్టాఫ్‌రూం కొచ్చినవేళ సరిగ్గా రెండుగంటలు. అతని కప్పుడు క్లాసులేదు.

బద్ధకంగా కుర్చీలో కూర్చుని కాళ్ళు ఆరజాపాడు. చేతిలోవున్న పదిహేను పైసల కవర్ను టేబిలుమీదుంచి గాజురాయిని దానిమీద బరువుగా వుంచాడు. సీలింగు ఫాన్ గిరగిర తిరుగుతోంది.

గౌరీపతి కొన్నిక్షణాలు కళ్ళు మూసుకొన్నాడు.

—టేబిల్ మీదున్న కవర్ను చేతిలోకి తీసుకొని అందులోని కాగితాన్ని బయటకు తీశాడు.

మరోసారి అతనికళ్ళు ఆ కాగితంమీద రాసున్న అక్షరాలమీదకు పరుగుతీశాయి.

వైజాగ్,
15–4–68

డియర్ గౌరీపతి,

చాలాకాలం తర్వాత నేను రాస్తున్న లెటర్ని చూసి నువ్వు ఆశ్చర్యపడతావను కొంటాను.

గౌరీ! కొన్ని కారణాలచేత రాస్తున్నాను. ప్రస్తుతం నా పరిస్థితి ఏమీ బాగాలేదు. నా బతుకు రోజుల్లోవుంది. ఏక్షణంలో పోతానో అనే భయంచేత రాస్తున్నాను. ప్రతిక్షణం నువ్వే గుర్తొస్తున్నావు. నిన్ను చూడాలని ఆరాటంగా వున్నది.

ప్లీజ్, ఒక్కసారి వస్తావుకదూ?

నిన్నుచూసి మనసారా కళ్ళుమూస్తాను. నా ఈ తుదికోర్కె తీర్చు గౌరీ.

ఇంతకుమించి ఏం రాసేది?

నీ రాకకోసం కళ్ళల్లో వత్తులుంచుకొని ఎదురు చూస్తుంటాను.

నీ
మేరీ.

కాగితాన్ని మడిచి కవర్లో పెడుతూ తలెత్తి చూసేడు గౌరీపతి.

పక్కనే చిరునవ్వుతో సోమయాజులు నించుని వున్నాడు. గౌరీపతి కళ్ళలోకి చూసి భుజం తట్టేడు.

—సాయంత్రం అయిదుగంటలు అవు

తోంది. గౌరీపతి సైకిల్‌దిగి దాన్ని వరండాలో వుంచి ఇంటిలోపల అడుగుపెట్టాడు.

శారద లోపలగదిలో వున్నట్టుంది. అతని రాకతో గబగబ వంటగదికి వెళ్లిపోయింది.

గౌరీపతి బట్టలు విప్పి టవల్ తీసుకొని స్నానాలగదిలోకి నడిచేడు. మొహం కడుక్కొని హాల్లోకొచ్చేసరికి కాఫీ కప్పుతో నించునుంది శారద. అతను కాఫీ కప్పును అందుకొంటూ శారద మొహంలోకి చూశాడు.

శారద కాస్తంత ఆశ్చర్యపోయింది!

గౌరీపతి విసుగుతో కూడిన మాటలేవీ అనకపోవడంచేత శారదకు 'కొత్తదనం' అనిపించింది.

గౌరీపతికి బయటకెళ్ల మనసు కాలేదు. పైజమా, షర్టు వేసుకొని ఈజీఛైర్లో కూర్చున్నాడు. సిగరెట్టు వెలిగించి పొగని దట్టంగా వదులుతున్నాడు. విశ్రాంతి తీసుకోవల్సిన ఆ సమయంలో అతని బుర్ర ఆలోచనలతో సతమతమవుతోంది.

మేరి చావుబతుకుల్లో వున్నది!

గంపెడాశతో—అదీ ఆఖరుసారి తనని చూడాలని రమ్మని రాసింది.

'వెళ్లి చూసిరావాలి' అవుతే అదెలా సాధ్యం?

శారదని పెళ్లి చేసుకున్నాకమేరీ దగ్గర కెప్పుడూ వెళ్లలేదు. వెళ్లకూడదనే అనుకున్నాడు.

కనీసం వుత్తరాలుకూడా రాసుకోలేదు.

'మేరీని ఇప్పుడెళ్లి చూడకపోతే?'

మేరీ పరిస్థితి అయోమయంగా వుండే రాసుంటుంది. మేరీ చచ్చిపోతుంది. తనని చూడలేదన్న అశాంతితో చచ్చిపోతుంది. ఆపాపం తనకి కొడుతుంది. ఎన్నో ఆశలు కలలు కల్పించి, గాఢంగా ప్రేమించిన ప్రియురాలి కడసారి కోర్కె తీర్చలేని తనదీ ఓ బతుకేనా?

మేరీ తనని పలవరిస్తూ ప్రాణాలు వదులుతుంది.

గౌరీపతి మరో సిగరట్టు వెలిగించేడు.

మేరీదగ్గర కెళ్లిచూసి వచ్చేందుకు అతని మనసు అంగీకరించడం లేదు తనని నమ్ముకొన్న శారద కన్యాయం చెయ్యలేడు. పెళ్లయిన తర్వాతకూడా మేరీగురించి ఆలోచనలు వచ్చినా మనసులోనే బాధపడేవాడు మినహాయించి శారదకనేం చెప్పలేదు చెప్పలేడు.

[అయ్యో శారదా! నేన్నీకన్యాయం చేశాను. నన్ను క్షమించు. నీకు చాతనవుతే ఈ రాస్కెల్‌గాడిని చంపిపారేయి. నిన్ను ప్రతిక్షణం కాల్చుకు తింటున్న రాక్షసిన్నేను— ముక్కలుగా కొట్టేయి.

అంతకుమించి శిక్షలేదు.

మేరీ చచ్చిపోయే స్థితిలో వుంది.

వెళ్లి చూసి వచ్చేదా? అవుతే ఎలా వెళ్లేది?

మేరీ దగ్గరకెళ్లి నీ కింతకంటేనా అన్యాయం చెయ్యమంటావా?

చెప్పు శారదా చెప్పు.]

గౌరీపతి కళ్లలో నీరు తిరిగింది.

మెల్లగా డ్రాయర్ దగ్గరకు నడిచేడు. డ్రాయర్ పొరుగులాగి అందులోనుండి ఫోటో ఆల్బం తీశాడు.

మొదట్లోనే ఓ దేవత దర్శనమిచ్చింది!

ఆ దేవత ఒకనాడు గౌరీపతి హృదయానికి రాణి. ఆ రాణి అతని హృదయాన్ని ఏకచ్ఛత్రాధిపత్యంగా ఏలింది.

కొన్ని క్షణాలు ఆ ఫొటోవంక చూస్తుండిపోయాడు అతను.

[లేదు మేరీ! ఈ గౌరీపతిని నువ్వింకా గుర్తుంచుకొన్నావేమోగాని ఈ రాస్కెల్‌గాడు నిన్నెప్పుడో మర్చిపోయాడు.

ఇప్పుడు నువ్వెవరో? నేనెవరో? ఇక ముందుకూడా అంతే!

గతాన్ని తలుచుకోకు. దయచేసి నాకూ దాన్ని గుర్తుచేయకు. నాది అతి సున్నితమైన గుండె. దానికష్టాన్ని భరించేంత శక్తిలేదు. గతం గుర్తుకొస్తే నా కేడుపొచ్చి, నా గుండె పగిలిపోతుంది.

ఒద్దు మేరీ ఒద్దు! నన్నిలా బతకనీయ్.

నీకు తెలీదేమోను, నేనిప్పుడు చాలా మారిపోయాను. నేనిప్పుడు పూర్వం గౌరీపతిని కానేకాదు.]

* * *

కిటికీదగ్గరకు నడిచాడు.

గోడగడియారం ఏడుగంటలు కొట్టింది. బయట సన్నని చినుకులు పడుతున్నాయి. ఆకాశంనల్లగా కాటుక ముద్దలా తయారైంది. మధ్య మధ్య మెరపులు మెరుస్తున్నాయి. చెట్లు గాలికి వూగుతున్నాయి.

మనిషి జీవితంలో మార్పులా వాతావరణంలో క్షణాల్లో మార్పు వస్తోంది. జోరుగా వర్షం సాగింది.

వీధిదీపాలు పోయాయి. కిటికీ రెక్కలు వేసి వెనక్కు తిరిగాడు గౌరీపతి.

శారద గుమ్మంలో నించునుంది.

అతనేం మాట్లాడలేదు.

'వర్షం వస్తోంది', శారద అన్నది.

'అవును,'

'భోజనానికి రండి,'

అతను వెళ్లి టేబిల్‌ముందు కూర్చున్నాడు. శారద వడ్డిస్తోంది. ఆమెనంక చూశాడు. శారద దిగులుగా కనుపించిందతనికి.

ఉరుము వురిమింది.

శారద వులిక్కి పడింది. భర్తముందు సిగ్గుపడ్డందుకు కొంచెం సిగ్గుపడింది.

అతను మౌనంగా భోజనం చేస్తున్నాడు. ఆమె చీరకొంగును వేలికి ముడివేస్తూ గోడకు అనుకొని నించునుంది.

కంచంలో చెయ్యి కడుక్కొని గదిలోకి వచ్చేసేముందు ఓసారి వెనక్కితిరిగి శారద వంక చూసేడు. అతనివైపే అమాయకంగా చూస్తోన్న ఆమె తన చూపుల్ని మరల్చుకొంది,

[నీ అమాయకపు చూపులతో నన్ను చంపేస్తున్నావు శారదా!

నువ్వు నిజంగా మంచిదానివి. నిన్ను మొదటిరాత్రే పూర్తిగా చదివేను.

కానీ నిన్ను సుఖపెట్టలేక పోతున్నాను.

అందుకు పైన దేవుడున్నాడు.

వాడంతా చూస్తూనే వుంటాడు.

ఆ న్యాయమూర్తి కోర్టులో నేను సంజాయిషీ ఇచ్చుకోవాలి. నేను చేస్తున్న పాపాన్ని ఒప్పుకోవాలి. తలొంచాలి. తప్పదు.

ఆల్‌రైట్, నేనో నిశ్చయానికి వొచ్చాను. నేన్నీకి రోజు నిజం చెప్పేస్తాను. అంతే!]

గదిలోకి వెళ్లి మంచంమీద వాలాడు.

గదిలో జీరో వాట్సులైటు తన కాంతిని అధికం చెయ్యాలని ప్రయత్నిస్తోంది.

తల కణతలకి అమృతాంజనం రాసుకొన్నాడు,

కణతలని సవరించుకొంటున్న సమయంలో శారద గదిలోకి పాలగ్లాసుతో వచ్చింది.

నీలాంటి ఒకరు...

'శారదా!' పిలిచాడు.

ఆ పిలుపులోని మెత్తదనానికి ఆశ్చర్యపోయిందామె. పరుగునవెళ్ళి అతని కౌగిట్లో కరిగిపోవాలన్నంత ఆవేశం వచ్చింది శారదకు.

'శారదా!'

'...ఁ' అంది జీరబోయిన గొంతుతో.

'నీకోవిషయం చెప్పేదా?'

'చెప్పండి'

'మేరీ దగ్గర్నుండి లెటరొచ్చింది' శారదముఖ కవళికలని పరీక్షిస్తూ అన్నాడు.

ఆమె అతనివంక చూస్తూ కూర్చుంది.

'మేరీ ఎవరని అడగవేం?' అన్నాడు మళ్ళీ.

'చెపుతున్నారుగదూ? వింటున్నాను'

'అంతేకాని అడిగి తెలుసుకోవాలని నీకు లేదు?'

'మీ మాటల్నెప్పుడూ గౌరవిస్తాను. నా కెక్కువగా మాట్లాడ్డంరాదు. చెప్పండి'

'మేరీ ఎవరో తెలుసుకోవాలని లేదా అంటున్నాను?'

'మీ స్నేహితురాలనుకొంటాను'

'కేవలం స్నేహితురాలే కాదు. మానాన్న అడ్డు తగిలి వుండకపోతే మేరీ నీస్థానంలో వుండేది', అని చురుగ్గా శారద కళ్ళలోకి చూశాడు. అదే సమయంలో శారద కళ్ళనుండి రెండు కన్నీటిబొట్లు టప్మని రాలిపడ్డాయి.

'చెప్పు శారదా చెప్పు! నీకిప్పుడే మనిపిస్తుంది? ఈ గౌరీపతిమీద అసహ్యం వేస్తుందికదూ?' శారద భుజాలు రెండూ పట్టుకొని కుదిపేస్తూ అడిగాడు.

'లేదు',

'నేను చెప్పిందంతా నిజమేనని నమ్ముతున్నావా శారదా?'

'మీరు చెప్పింది నిజంకాదనే సాహసం నాకు లేదు. మీరేం చెప్పినా నమ్ముతాను.'

'మరవుతే మేరీ రాసిన పుత్తరం చూపించమని అడగవేం? మేరీ ఏ విషయాలు రాసిందో తెలుసుకోవాలని లేదా?

నిజానికి నువ్వు బాధపడివుండాలి. గుండె పగిలేలా ఏడ్చివుండాలి. కానీ అదేం చేయడం లేదు నువ్వు. నాముందు నటిస్తున్నావ్.'

'ఆమెగారు ఏం రాసుంటారో నే నూహించుకోగలను. మిమ్మల్నీ సారి రమ్మని రాసుంటుంది. లేకపోతే తనే వస్తున్నానని అయినా కావచ్చు', మెల్లగా అన్న శారద మాటలకి అతను ఆశ్చర్యపడ్డాడు

'అదేం కాదు...కావాలంటే ఈ ఉత్తరం చదువుకో', అంటూ అందించాడు.

బయట వర్షం జోరుగా సాగుతోంది!

మెరుపులకాంతి కిటికీగుండా పడుతోంది. ఉరుములు అడవి సింహాల్లా గర్జిస్తున్నాయి.

టేబిల్మీదున్న పుస్తకంలో పేజీలు రెపరెప లాడుతున్నాయి.

'వెళ్ళి మేరీని చూసిరండి', అంది శారద పుత్తరం తిరిగి ఇచ్చేస్తూ:

'శారదా! ఏమిటి నువ్వంటున్నది? నిజమేనా, ఎందుకలా అంటున్నావ్?'

అప్పుడు శారద అన్నది.

'ఆపదలో వున్న స్నేహితుల్ని పరామర్శించడం మీ ధర్మం. మేరీని చూసి రండి.'

'శారదా! నువ్వు నిజంగా మంచిదానివి...' అని ఇంకా ఏమో అనబోతున్న గౌరీపతి మాటలకి చలించింది శారద. అక్కడ్నుండి పక్కగదిలోకి పరుగెత్తింది.

ఆమె వింత ప్రవర్తన గౌరీపతి కర్థం కాలేదు.

[నువ్వు అతిమంచి ఆడపిల్లవి. సున్నితమైన హృదయం నీది. అనుకున్నాను గానీ నువ్వు నటించలేవు.

—నా విషయం వేరు. నేను గొప్ప నటుడ్ని. ఊసరవెల్లిని, మనిషిని చిత్రవధ చేయడం తెలిసిన కసాయివాడిని. చిత్రమైన జాతకాలు మనవి. ఐ పిటీ యూ.]

—మర్నాడు గౌరీపతి కాలేజికెళ్ళి సెలవుపెట్టాడు.

అతనక్కడ విన్నమాటలకి, అతని మనసు చివుక్కుమన్నది!

'సోమయాజులుకు హార్టుఎటాక్ వచ్చిందనీ, హాస్పిటల్లో ఎడ్మిట్ చేశారని.'

అక్కడ్నుండి హాస్పిటల్ కెళ్ళాడు.

సోమయాజులు అతి నీరసంగా అగుపించేడు. అతని తలవేపున శంకర్రావు నిలబడివున్నాడు.

సోమయాజుల్ని పరామర్శించి తను విశాఖపట్నం వెళుతున్న సంగతి చెప్పాడు.

సోమయాజులు చిత్రంగా నవ్వేడు.

'ఆవిషయం నాకుతెలుసు. విష్యూ హాపీ జర్నీ. మీరు తిరిగొచ్చేవేళకి నేను మామూలు మనిషినై మీకు స్వాగతంచెబుతాను'అన్నాడు సోమయాజులు.


* * *

డేవిడ్ డ్రస్ చేసుకొని గుమ్మంవరకెళ్ళి టపీమని ఆగిపోయాడు.

వెనక్కి తిరిగిచూశాడు.

రేడియో బల్లపక్కనే పేముకుర్చీలో కూర్చునివున్న మేరీ 'ఏం ఆగిపోయావ్?' అన్నట్లు చూపింది.

డేవిడ్ చేతివాచీవంక ఓసారి టేబిల్ మీదున్న అలారం టైంపీసు ఇంకోసారి



చూశాడు. టైము రెండింటిలోనూ పదికి అయిదు నిముషాలు తక్కువ చూపుతోంది.

డేవిడ్ వెనక్కు వచ్చి మేరీ ఎదురుగా వున్న మరోకుర్చీలో కూర్చున్నాడు.

'ఏం ఆఫీసుకెళ్లవా?' అడిగింది మేరీ.

'తలనొప్పిగా వుంది వెళ్లను' టేబిల్ మీదున్న పత్రికను చేతిలోకి తీసుకొన్నాడు.

'బాగానే వుంది వరస'

'చిన్న రిక్వెస్ట్' అన్నాడు

'ఏమిటి?'

'ఏం?'

'నేను సినిమాలు చూడ్డం మానేసి సంవత్సరం అవుతోంది.'

'అవును నేను మానేసీ సంవత్సరమే అవుతోంది.'


సరిగ్గా అప్పుడే ఆ ఇంటిముందు ఓ రిక్షా ఆగింది.

ఆ రిక్షాలోంచి గౌరీపతి దిగేడు.

'హల్లో,' అంటు మేరీ ఇంచుమించు పరుగెట్టుకెళ్లి గౌరీపతి చేతులు పట్టుకొంది.

గౌరీపతప్పుడు అమితంగా ఆశ్చర్య పడ్డాడు.

'...రే ఆశ్చర్యంగా వుందే! నువ్వు



బెడ్ మీదున్నావనీ, ఇక్కడేదో భయంకర మైన సీను చూడాల్సొస్తుందని భయపడి వచ్చాను. ఇదంతా ఏమిటి?'

'నథింగ్, అదంతా తర్వాత చెబుతాను. ప్రయాణం అదీ సుఖంగా జరిగిందా?', కళ్లల్లో ఆనందం నింపుకొంటూ అడుగు తూనే లోపలికి తీసుకొచ్చింది.

గౌరీపతి, మేరీ కూర్చున్నారు.

'ఏమిటి మేరీ నాటకం?' చిరుకోపం నటించేడు గౌరీపతి.

'నిన్ను చూడాలని,'

'అందుకని.........?'

'నాపేరు డేవిడ్...', అన్న మాటలకి గౌరీపతి తలెత్తి చూశాడు డేవిడ్ చేతుల్లో ట్రే వుంది.

'మా వారు', అన్నది మేరీ.

'నా పేరు గౌరీపతి', అన్నాడు కాఫీ కప్పు అందుకొంటు. మేరీ తనో కప్పు అందుకొంది.

'ఆల్‌రైట్, కాఫీ తాగింతర్వాత స్నానం చేయండి. హాట్ వాటర్ రడీగా వుంది,' అన్చెప్పి వీధి గుమ్మం వేపు నడి చాడు డేవిడ్.

'ఎక్కడికి డేవిడ్?' అడిగింది మేరీ.

'ఆఫీసుకు,' అని గబగబ మెట్లు దిగి పోయాడు.

గౌరీపతి స్నానాల గదిలోకి వెడుతూ ఆ

నీలాంటి ఒకరు...

మాటలు విన్నాడు.

—సాయంత్రం ఆరుగంటలు దాటు తున్న వేళ డేవిడ్ ఇంటికొచ్చాడు. తలు పుకువేసి వున్న తాళం అతన్ని పరిహ సించి నట్టయింది.

డూప్లికేటు తాళంచెవితో తాళం తీసి లోపలకు వెళ్లాడు.

టేబిల్‌మీద చిన్న స్లిప్పు వుంది. దాని మీద ఇలా వున్నది.

'నేనూ గౌరీపతిగారు కలిసి సినిమా కెళుతున్నాం.'

'మేరీ'

డేవిడ్ బీరువా తలుపులు తెరచాడు.

అతనికళ్లకి మేరీ డైరీ అగుపించింది.

— అదేసమయంలో :

సినిమా జోరుగా సాగుతోంది.

గౌరీపతి చేతిమీద తన చేతినుంచి సినిమా చూస్తోంది మేరీ.


'పూర్వం మనమిదే హాలుకొచ్చేం, గుర్తుందా?' అడిగింది మేరీ.

'అవును— 'గన్స్ఆఫ్ నవరోన్' కదూ?'

'అవును కరెక్టుగా చెప్పావు,'

'...........,'

'అప్పుడు మధ్యలో నిన్నేంచేశానో గుర్తుందా?' గౌరీపతిచేతిని గటి గా



నొక్కుతూ అడిగింది:

గౌరీపతి మాట్లాడలేదు.

'సరిగ్గా అప్పుడూ యిల్లాగే మాటూ పలుకూ లేకుండా కూర్చున్నావు.'

'సినిమా బాగోలేదు. పోదాం, లే,' అన్నాడు.

ఇద్దరూ హాల్లోంచి బయటకొచ్చేరు.

బయట చల్లని వెన్నెల కురుస్తోంది. చల్లనిగాలి వీస్తుంది.

'బీచికెళదామా,' అడిగింది.

'నీయిష్టం'

—రామకృష్ణమఠం బీచి నిర్మానుష్యంగా వున్నది. తెల్లటి వెన్నెల్లో నురగలు కక్కుతూ ముందుకొస్తూంది సముద్రం.

గౌరీపతి, మేరీ మెత్తటి ఇసుకలో దగ్గర దగ్గరగా కూర్చున్నారు.

క్వాలిటీ రెస్టారెంట్లో లైట్లు వెలుగు తున్నాయి.

యూనివర్శిటీ గరల్స్ హాస్టల్లో లైట్లు కనబడుతున్నాయి.

మేరీ గౌరీపతివడిలో తలబెట్టుకొని పడు కొంది. గౌరీపతి రెండుచేతుల్నీ తనచేతుల్లోకి తీసుకొని ప్రేమగా తన చెక్కిళ్లకు రాసు కొంటూ కొన్ని క్షణాలు అతని కళ్లల్లోకి చూస్తూ వుండిపోయింది.

మేరీ కళ్లలో నీరు గిర్రున తిరిగింది. ఆమెకేన్నో పాతసంగతులు గుర్తు కొస్తు న్నాయి.

'గౌరీ ! నీకు గుర్తుందా ?' అడిగింది.

'ఏమిటీ ?'

'అరవైఆరు డిశంబర్లో—తేదీ ఏడు, ఇదే బీచిలోమనం...' ఇంక మేరీ చెప్పలేక పోయింది.

'అవేం గుర్తుచేయకు మేరీ. ఆ రోజులు మళ్లీ రావు. ప్రయత్నం చేయడవూ మంచిది కాదు. అంతే! పద ఇంటికెళదాం'.

ఇద్దరూ రోడ్డుమీద కొచ్చేరు.

గౌరీపతి తన కేర్పాటుచేసిన గదిలోకి వెళ్లిపోయాడు.

డేవిడ్ పెద్ద లైటార్పేసి బెడ్‌లైట్ వెలిగించేడు. పక్క మంచంమీద పడుకొని వున్న మేరీ అనవసరంగా నవ్వింది.

డేవిడ్ సిగరెట్టు వెలిగించాడు.

'మన గెస్టు మీద నీ అభిప్రాయం ఏమిటి ?' అడిగింది మేరీ.

'పిచ్చివాడు', అన్నాడు డేవిడ్.

మేరీ కొన్నిక్షణాలు డేవిడ్ మొహంలోకి చూసింది.

'నీదుత్త జెలసీ; అతను మంచివాడు' అన్నది.

డేవిడ్ మాట్లాడలేదు. సిగరెట్టు కాలుస్తున్నాడు.

డేవిడ్‌కి నిద్రపట్టక గదిలో పచార్లు చేశాడు.

మేరీ మంచందగ్గరకు నడిచేడు. మేరీ నిద్రపోతోంది,

చలిగాలి వీస్తుంది.

హాల్లోకొచ్చాడు. గౌరీపతి పడుకున్న గది తలుపులు తెరచివున్నాయి.

డేవిడ్ ఓ క్షణం ఆలోచించి ఆ గదిలోకి నడిచాడు.

గౌరీపతి నిద్రపోతున్నాడు.

మెల్లిగా అతని దగ్గరకు నడిచాడు.

పక్కనేవున్న దుప్పటినితీసి గౌరీపతికి కప్పాడు.

తర్వాత బయటకొచ్చి తలుపులు చేరగిల వేసి తన గదిలోకి వెళ్ళిపోయాడు డేవిడ్.

* * *

'చూడు డేవిడ్, గౌరీపతి వెళ్ళిపోతానంటున్నాడు' అన్నది మేరీ పుదయం కాఫీ తాగేటప్పుడు.

'అవును ఈరోజు వుండండి, నిన్ననే కదా వచ్చారు' డేవిడ్.

'లేదు...వెళ్ళిపోవాలి' అన్నాడు గౌరీపతి

'మీ ఇష్టం'

'రే! అదేమిటి డేవిడ్. వారు వెళ్ళిపోతానంటుంటే మీఇష్టం అంటావ్' కాఫీ కప్పు టేబిల్ మీదుంచుతూ అన్నది.

డేవిడ్ తిన్నగా రేడియోదగ్గరకు నడచి ఇంగ్లీషు సిలోన్ ట్యూన్ చేశాడు.

పావెంకా పాడిన 'డయానా! ఐ లవ్‌యూ బట్ యూ లవ్‌మీ' వినబడుతోంది.

గౌరీపతి మాటకి అడ్డుచెప్పలేక పోయింది మేరీ.

గౌరీపతి రిక్షా ఎక్కాడు ఆ సాయంత్రం.

మేరీ కళ్ళలో నీరు గిర్రున తిరిగింది. రిక్షా కదుల్తుండగా డేవిడ్ అదే రిక్షా ఎక్కి కూర్చున్నాడు.

'నన్ను మర్చిపోవుకదూ?' అంది మేరీ కదిలి వెళుతున్న రిక్షాలోవున్న గౌరీపతి ముద్దేసించి.

రైలు కదలడానికి సిద్ధంగా వున్నది.

గౌరీపతి కిటికీదగ్గర కూర్చున్నాడు. కండక్టర్ స్లీపర్‌కోచ్‌లో బెర్తివ్వడంచేత తేలికైంది.

రెండు నిమిషాలకి రైలు కదులుతుందనగా డేవిడ్ గౌరీపతితో అన్నాడు.

'గౌరీపతిగారూ! నన్ను మేరీఫాదర్ జోసఫ్ చదివించేడు. ఆయనే వాకీ వుద్యోగం ఇప్పించేడు.

ఆచేత్తోనే మేరీని నాకిచ్చి పెళ్ళిచేశాడు.

నేను కొన్ని ఆశలమధ్యా కలలమధ్య బతుకుతున్న మనిషిని. ఆ ఆశలూ కలలూ అన్నీ మేరీ!

అలాటి నా మేరీ హృదయంలో నా స్థానానికి ఏలోపం వచ్చినా మనిషిగా బతకలేన్నేను.

నా సుఖాన్ని తినే మనిషిని నేను సహించను. దయచేసి నన్ను మనిషిగా బతకనీయండి. ఇది మీ క్షేమాన్ని కోరి చెబుతున్నాను.'

రైలు కదిలింది.

* * *

మేరీ బీరువా దగ్గరకు నడిచి తలుపులు తెరచింది. తన డైరీలో క్రితం రోజు పేజీ మీద డేవిడ్ రాసిన అక్షరాలు చూసి ఆశ్చర్య పడింది.

'పిచ్చి వేషాలు వేయకు మేరీ — నేను మంచివాడిని కాదు,'

డేవిడ్.

మేరీ వెనక్కు తిరిగింది—చప్పుడైతే.

డేవిడ్ సిగరెట్టు కాలుస్తూ గుమ్మంలో నించుని వున్నాడు!

(ముగింపు పైవారం)

డాక్టర్ కబుర్లు

త్వరగా నిర్ణయాలు తీసుకుంటే ఆదుర్దా తక్కువ

త్వరగా నిర్ణయాలు తీసుకునే వారికి మనస్సు నిలకడ ఎక్కువగా ఉంటుంది.

ఒకనిర్ణయం తీసుకోనవలసి వచ్చినప్పుడు ఆదుర్దా ఎక్కువ అవుతుంది. నిర్ణయం తీసుకోనటానికి ఆలస్యం చేసినకొద్దీ కలవరపాటు అధికం అవుతూ ఉంటుంది.

చిన్న ఆపరేషను ఏదయినా చేసుకోవాలనుకోండి. చేసుకుందామా వద్దా అనే సందేహం మన మానసికాందోళనని అధికం చేస్తుంది!

అందుకనే ఇటువంటి విషయాలలో శీఘ్రనిర్ణయం మంచిది. శస్త్రచికిత్స ఎన్నో చిక్కులని రానివ్వకుండా చూస్తుంది.

దైనిక సమస్యల సంగతికూడా అంతే. భోజనానికి వంట ఏమి చెయ్యాలి, ఒక ఆహ్వానం స్వీకరిద్దామా వద్దా, ఏసినిమా చూడాలి —ఇటువంటివిగూడా ఎన్నో ఆందోళనలకి దారితీస్తాయి కొందరికి. తప్పునిర్ణయం ఎక్కడ చేస్తామో అనే భయంతో జీవితమంతా బాధ



పడుతూ ఉంటారు. కోపంఎక్కువ అయి చిన్నచిన్న రోగ లక్షణాలు కూడా కనిపిస్తాయి!

హెచ్. ఎల్. హార్నెన్‌సోన్

(కాపీరయిటు)

తాయిలాండు రాజులు యీనాటికీ ప్రవక్తలే!

హాంకాంగులో మధ్యాహ్నం 1—30 కు బయలుదేరి నాలుగు గంటలకు బ్యాంకాక్ చేరాను. బయలుదేరటానికి రెండు మూడు రోజులు ముందు నుంచి హాంకాంగులో విపరీతమైన చలి, గాలితో బాధ పడ్డాను. మొదట ఉన్న హుషారు, ఉత్సాహం కనిపించేది గాదు. యిచటి చలే కారణం. హాంకాంగు నుండి బ్యాంకాకు వచ్చేటప్పటికి పూర్తి మార్పు కనిపించింది. చలి కాలం నుండి వేసవి కాలానికి గంతువేసినట్లైంది.

బ్యాంకాక్ విమానాశ్రయం వూరికి 25 మైళ్ళు ఉంటుంది. విమాన కంపెనీల వాళ్ళు ప్యాసింజర్లను ఊళ్ళోకి తీసుకొని వెళ్లే బాధ్యత వహించరు. వ్యానులో, టాక్సీలో వెళ్ళాలి. విమానాశ్రయం నుండి రోడ్డు విశాలంగా చక్కగా ఉంటుంది. అక్కడక్కడా నూతనంగా నిర్మాణం చేసిన పరిశ్రమలు కనిపించుతుంటాయి. టాక్సీవాని దయ మీద యింపీరియల్ హోటలు చేర్చాడు.


ఒక హోటలులో ఫలహారాలు సేవించుటకు వెళ్ళాను. ఆంధ్రదేశంలో ఉడిపి హోటళ్ళు ఉన్నట్టు చైనా హోటళ్ళమయం యిచట. సన్నకారు హోటళ్ళన్నీ వీళ్ళవే. బ్యాంకాక్ నగరం వీధులు విశాలంగా అనేకమైన నూతన కట్టడాలతో శోభాయమానంగా ఉంటుంది. తాయి ప్రజలు గూడా పుల్లలతో పే భోంచేస్తారు. నాకు యీ హోటల్లో ఒక పరీక్ష నెగ్గినట్లైంది, యీ 'చాప్ స్టిక్కుతో' ఫలహారాలు సేవించి బయట పడేటప్పటికి.

ఈ నగరంలో మన పట్టణాలవలె బీద ప్రజలు గూడా సమానంగా కనిపించుతున్నారు. పాతబజార్లు రద్దీగా ఉండే అనాగరిక పేటలు కూడా అనేకం ఉన్నాయ్. దాదాపు మన దేశం చేరినట్టనిపించింది.

తాయిలాండుకు భారత దేశానికి అనేకమైన సాంస్కృతిక బంధాలు ఉన్నాయ్. యీ దేశం అశోకుని కాలం నుండి బౌద్ధమతాన్ని స్వీకరించింది. నేటికీ నూరుపాళ్లు బౌద్ధదేశం. థాయిలాండును పరిపాలించిన రాజులందరూ బౌద్ధమతస్థులే. మన సంస్కృత భాషలోని పదాలు తాయిభాషలో నూటికి 70 వంతులు గలవు. భారతదేశంలో కేరళ, ఆంధ్ర, వంగ మహారాష్ట్రాలలో వివిధ భాషలు ఎలా ఉన్నాయో, యీ భాషలలో సంస్కృతపదాలు ఏమాదిరిగా ఉన్నాయో, తాయిభాషలోనూ అంతే. యింగ్లీషులో కనిపించే దుకాణాల మీది పేర్లు చదువుతుంటే మూడొంతులు మనకు అర్థమవుతుంది వారి భాష.

యిచట తిరుగుతుంటే మన దేశంలోని పరిచయమైన రాష్ట్రాలలో తిరుగుతున్నట్టు అనుభూతులు కలుగుతాయ్. యిచటి శీతోష్ణ పరిస్థితి గూడా పూర్తిగా మనవలే ఉంటుంది. అంతకు ముందు తిరిగిన దేశాలలోని ప్రజలు పూర్తి సూటును ధరించి ఉంటే మనం గూడా టిప్‌టాప్‌గా నెక్ టైతో సహా ధరించి వారితో మెలగాల్సి ఉండేది. యిచట మన దేశంలో మాదిరి మన యిష్టమైన దుస్తులు ధరించ వచ్చు. హెచ్చు మంది మామూలు నూలు దుస్తులు ధరించే ఉంటారు. ఎండలు మన మాదిరే ఉంటాయ్. అనేక మంది భారతీయులు కనిపించుతూ ఉంటారు. అన్ని రకాల వ్యాపారం చేస్తున్నవారు ఉన్నారు. యిచటి స్త్రీలు మన కేరళ రాష్ట్రంలోవలె అడ్డగుడ్డలు కట్టుతారు, అయితే సిలోనులో వలె రంగు రంగుల అద్దకాల అడ్డ గుడ్డలు, యివి. మంచి అందమైన వారు. చాయ గలిగిన మనుష్యులు.

యిచట అనేకమైన పురాతన బౌద్ధ దేవాలయాలు మన దక్షిణదేశంలో ఉన్న హిందూ దేవాలయాలంత పెద్ద కట్టడాలు ఉన్నాయ్. 30, 40 అడుగుల ఎత్తుగల బౌద్ధ విగ్రహాలు ప్రతి దేవాలయంలోనూ వున్నాయి. తాయి చిత్రకళ యీ దేవాలయాలపై నడుట్టిపడుతూ వుంటుంది. మన నలందా విశ్వవిద్యాలయం ఒకనాడు విద్యావిజ్ఞాన కేంద్రంగా ఏవిధంగా విరాజిల్లినదో, యీనాటికీ గూడా యీ భూమిలో యీ దేవాలయ ప్రాకారాల్లో అమర్చిన విద్యాసంస్థలు సజీవమై సచేతనమై సముచిత విద్యా గంధాన్ని వెదజల్లుతన్నాయ్. యీ బౌద్ధ దేవాలయాలు తిలకించేటప్పుడు మనకూ ఆ ప్రజలకున్న సన్నిహితబంధాలు ఏవో మాటి



వట్టుగా ఉంటాయ్.

దూర ప్రాచ్య దేశాల్లో బౌద్ధమతం సర్వ వ్యాపితమైంది. క్రైస్తవమతం చాలా కొద్ది. జపాను, చైనా, తాయి, దేశస్థులతో తిరుగుతున్నప్పుడు మొదట ఎంత కొత్తగా ఉంటుందో ఆ తరువాత అంత అనుబంధాలు ఏర్పడుతాయ్. మనరాష్ట్రం నుండి యింకొక రాష్ట్రం పోయి అచటి ప్రజలతో మెలిగేటప్పుడు గూడా అంతే అనుభవం వస్తుంది.

తాయిలాండులో మనకు మన స్వాతంత్ర్య చరిత్రకు సంబంధించిన ఎ.రపురాని సంఘటన కద్దిగా జ్ఞప్తి చేసుకుంటాం. ఇచటనే నేతాజీ సుభాస్ చంద్రబోస్ తాత్కాలిక ప్రభుత్వకేంద్రాన్ని స్థాపించారు. ఈ బ్యాంకాక్ నగరంనుండే ఆజాద్ హింద్ సైనికులకు తాకీదుల యివ్వబడినాయ్. స్వాతంత్ర్య సైన్యాలకు కవలసిన ఆహారపదార్థాలు, ధన ధాన్యాలు సమకూర్చిన పుణ్యభూమి ఇది. భారత విప్లవ వీరుల స్వాతంత్ర్య గీతికలు ఆలపించి మన్ని నిదుర మేల్కొల్పిన పోతుగడ్డ యిది. దూరప్రాచ్యంలోని స్వాతంత్ర్యపిపాస గలిగిన భారతీయు లందరికీ ఆశ్రయం గలిపించిన పవిత్ర దేశం యీ తాయిలాండు.


రెండవ ప్రపంచ యుద్ధసమయంలో 1941లో జపాను సామ్రాజ్య సైన్యాలు తాయిలాండును ఆక్రమించినప్పుడు, తరువాత నేతాజీ 1943 నుంచి 1945 వరకు ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని బ్యాంకాంక్‌లో స్థాపించినప్పుడు అచట రాజుగా ప్రధానమంత్రిగా ఉన్న శ్రీ విపుల సంగ్రాంను మనం జ్ఞప్తి చేసుకోవాలి. మొదటినుండి నేటి వరకు తాయిలాండురాజులు మన నాగరికతనువారు ఎంతో విజ్ఞానం నీతి నియమాలు, ఆత్మవిశ్వాసం గలిగిన వారు. రెండవ ప్రపంచ యుద్ధంలో శ్రీ విపులసంగ్రాం గూడా అంతటి దక్షతను చూపించారు. మన స్వాతంత్ర్య పోరాటానికి ఎంతో సహాయం చేశారు. అప్పుడప్పుడు జపనీయులు భారతీయులకు యిచ్చే సహాయంలో కొంత నష్టం పెట్టారు గాని, శ్రీ విపులసంగ్రాం ఏమాత్రం వెనుదీయలేదు.

ఈనాటి తాయి ప్రభుత్వం గూడా దానికి అధినేతగా ఉన్న రాజు గూడా, దూరప్రాచ్యంలో యింతటి సర్వ స్వతంత్రుడు, ఆత్మాభిమాని లేడనే కీర్తి యశస్సులు సంపాదించాడు. అటు ఎర్రచైనా తెచ్చిన వత్తిడికి బెదరలేదు. యిటు అమెరికా వారిని కౌగలించుకోనివ్వలేదు. తన దేశ శ్రేయస్సు దృష్ట్యా ఎంతవరకు తను అమెరికను ప్రభుత్వంతో సంబంధాలు పెట్టుకో దలచినాడో అంతవరకే ఉన్నాడు. లేకుంటే పేదు వియత్నాంలో యింత భీషణ సంగ్రామం జరుగుతుంటే, లావోస్, కాంబోడియాలు విశ్వసిస్తులైతే తాయి ప్రభువునే ఆసియా ఖండం మొత్తం శ్లాఘించుతుంది.

తాయిలాండులో కర్రతో తయారు చేసిన నగిషి వస్తువులు, చర్మం ఊని తయారుచేసిన వస్తువులు చాలా మనోహరంగా, ప్రత్యేకంగా సుందరంగా ఉంటాయ్. విదేశీయులు యీ వస్తువులు విపరీతంగా కొంటుంటారు.

తాయిలాండు విస దాలకు పేరొన్నిక గన్న నగరం. అనేకమంది విదేశీయులు వస్తుంటారు. చాలా అధునాతనమైన పెద్ద హోటళ్ళున్నాయి. నైట్ క్లబ్బులు, వినోదాలు కోకొల్లలు. వియత్నాంలోని అమెరికను సైనికులు విశ్రాంతి కాలం యీ నగరంలో గడపుతుంటారు. అందువల్ల యీ హోటళ్ళు సుంచి గిరాకిగా ఉంటాయ్. టూరిస్టులు బస్సులలో గ్రామాలు సందర్శించి వస్తూ ఉంటారు.

—వి. ఎల్. సుందరరావు



రుక్కు-చిన్నచిక్కు

ముద్దా చిట్టిబాబు



కొత్తగా కాపరాని కొచ్చింది రుక్కు. ఇంకా ముక్కుపచ్చలారని పిల్ల. అశమూ శుభమూ, మంచీచెడ్డా, శరుగూ పొరుగూ—ఏమీ తెలీవు.

రుక్కుకి వాళ్లవాళ్లు బొత్తిగా చదువు సంధ్యలు చెప్పించకపోలేదు. పత్రికల్లో కథలూ, డిటెక్టివ్ నవలలూ చదవగలదు. ఉత్తరాలొస్తే చదవగలదు. వాటికి జవాబులూ రాయగలదు. కనక పరవాలేదని గుండె నిబ్బరం చేసుకున్నారు, తల్లీ తండ్రీ.

ఇదివరకే ఓ రెండ్నెల్లు అత్తారింట్లో వుండి వచ్చింది గనక రుక్కుకి కాస్త బెరుకు తగ్గింది. మూడుముళ్ల బంధంతో తనని భార్యగా చేసుకున్న రావంటే బెదురు పోయింది. తనభర్త, తన సంసారం అనే యావ పుట్టింది. తన జీవితం ఇలాగే—ఈ అనురాగాలతో గడిస్తే చాలుననుకుంది. అంతకుమించి వైరిమ్మొరి కోరికలేం కోరుకోలేదు. గంపెడేసి ఆశలు కడుపులో పెట్టుకోలేదు.

ఆడే పాడే యీడప్పుడు తన స్నేహితురాళ్లంతా ఎన్నెన్నో గాలిమేడలు కట్టేవాళ్లు. కారులేని మగాడ్నిగాని చేసుకోనంది, కాంతం. పెద్ద బంగళా, ఓ వంటమనిషీ, తనకీ మొగుడికీ తిరిగేందుకు ఓ స్కూటరూ కోరుకుంది—విశాల. గొప్ప డాక్టరునో, తప్పితే ఇంజినీర్నోగాని వొల్లనంది కమలం. ఏవీటో వాళ్ల పిచ్చిగాని, వాళ్ల కోరికలేమైనా తీరాయా?—ఉహుం—రుక్కు మాత్రం ఇలాంటివేం కోరలేదు. అమ్మా నాన్నా ఏ సంబంధం కుదిరిస్తే అదే చేసుకుంటానంది.

ఆ నాడే కాదు. ఈ నాడూ అంతే. తన నాథుడు పెద్ద ఆఫీసరు కాలేదని ఎన్నడూ విచారించలేదు. రెండు చేతులా సంపాదించటంలేదని కుమిలి పోలేదు. తనకి అవీ ఇవీ కొనలేదని దిగులుపడలేదు. కలిగినంతలో సంసారం ఒడుదుడుకులు లేకుండా జరిగితే చాలు ననుకుంది. భర్తని నొప్పించకుండా, తను మాట పడకుండా జీవితం హాయిగా గడిస్తే అదే పదివేలనుకుంది.

ఇప్పుడు రుక్కు మనస్సులో వున్న ఆరాటవల్లా ఒక్కటే—ఆఫీసుకి వెళ్లిన తన పతి దేవుడు ఎంతట ఇంటికి వస్తాడా?—అని.

* *

ప్రొద్దు న్నే అతను లేవగానే కాఫీకలిపి ఇచ్చింది. స్నానానికి వేన్నీళ్లు తోడింది. మామిడికాయ పప్పూ, మెంతి మజ్జిగతో అన్నం పెట్టింది. మధ్యాన్నానికి కాస్తంత ఉప్మాచేసి పొట్లంకట్టి ఇచ్చింది.

రావు ఇంట్లో ఉన్నంతసేపూ కాస్త నవ్వుతూ లయినా మాటాడకపోయినా ఏదో మనిషికి మనిషితోడు ముంగిలాగా మాటాడ

కుండా వుండటం కొందరి స్వభావం అని సరిపెట్టుకుంది. ఆ మనిషికూడా అలా ఆఫీసుకు పోగానే రుక్కుకి అసలేం తోచలే. ఏపనిమిదికీ ధ్యాసపోలే. ఇల్లు అంకంత లేక పోయినా తనొక్కదానికీ ఏంతోస్తుంది?—రోజురోజల్లా—మళ్లీ రావు వచ్చేదాకా ఎలా గడవటం?— ఎలా గడవటం?— ఏమీ పాలుపోలే. వస్తూవస్తూ ఊరినించి తెచ్చుకున్న పుస్తకాలు నాలుగు ముందేసుకు కూచుంది.

* * *

ఉసూరుమంటూ కూచున్న రుక్కు ఉలిక్కిపడింది. ఎదురుగా ఎవరో ముసలమ్మ!— పిలిచినట్టు వచ్చి కూచుంది.

'ఎక్కడుంటున్నారు మామ్మగారూ, మీరూ?' అడిగింది, రుక్కు.

ఆవిడ పొరుగింటికి పొరుగింటావిడ. ఉండటం పొరుగునే అయినా ఆ వీధి భోగట్టాలన్నీ ఆవిడికి ఎప్పటికప్పుడు తాజాగా తెలుస్తూవుంటాయ్. వాటిని అప్పటికప్పుడే ప్రసారం చేసేస్తుందావిడ. ఆవిడ నిర్వహించే ప్రసార విశేషాలలో భార్యాభర్తల్ని విడదీసే సంగతులుండవచ్చు. తల్లీ కూతుళ్లనీ, తండ్రీ కొడుకుల్నీ ఒకళ్ల నొకళ్లు నమ్మకుండాచేసే మెస్మరిజం ఉండవచ్చు. ఇంటికీ ఇంటికీ మధ్యన ఉన్నట్టుండి భగ్గుమనే ఇంద్రజాలం ఇమిడి వుండొచ్చు. వాటన్నిటి సంగతికేం గాని, ఇప్పుడు రుక్కును ఆకట్టిన సంగతి ఒక్కటే ఒక్కటి. అదీ ఓ పట్టాన నమ్మలేకపోయింది. మామ్మ చెబుతున్న ఒక్కొక్కమాటా వింటూంటే రుక్కు మొహం వెల వెల బోయింది.

'నా మాటమీద నమ్మకం లేకపోతే—నడూ మా మేడమీదికి, చూపిస్తా'నంది మామ్మ.

ఇద్దరూ మేడమీదికి వెళ్లారు.

నిజమే!— అదిగో — అల్లదిగో— ఆ వీధిలో రంగులమేడ. మనకి సరిగ్గా ఎదర వరసలోనే వుంది. కలకల్లాడుతూ వుంది. జనం కిలకిల్లాడుతూ వున్నారు. ఇంకాస్త పరిశీలనగా చూడండి—కార్లూ, టాక్సీలూ వస్తున్నాయ్, వెళ్తున్నాయ్. రుక్కుకి నిజంగానే భయం వేసింది. కళ్లనిండా నీళ్లు నిండాయ్.

ఒక్కసారి రుక్కుని చూసింది మామ్మ.

'ఏం చెప్తావ్, వెర్రి పిల్లవు-ఏడవకు. తెలిసో తెలీకో నీ గొంతుకోస్తారు, మీ వాళ్లు నీ జాగర్తలో నువ్వుండు. అంతే ఎవరు చెప్పినా —'అంటూ మామ్మ గుమ్మం దిగింది.

సాయంత్రం ఆరయినా రావు ఇంటికి రాలే. వంట చేసుకుని కాసుక్కూచుంది, రుక్కు. ఇంతకీ లేదు అంతకీ లేదు. రావు జాడే లేదు రుక్కు బిక్క చచ్చిపోయింది. ఆకలీ వేస్తూంది. తింటే వోటికిపోదు. ఒకే భయం...ఆరాటం....

రాత్రి పదింటికి కాబోలు, రావు తలుపు తట్టాడు. తలుపు తీసి, 'మంచినీళ్లు కావాలా?—' అని అడిగింది, రుక్కు. రావు మాటాడలే.

'ఇంత ఆలస్య మయిదేం?—'

'పనుంది.' అంతకు మించి మాటాడలే. తినీ తిననట్టు నాలుగు మెతుకులు నోట్లో వేసుకున్నాడు. పడుకున్నాడు.

రావు సంగతంతా అయోమయంగా వుంది, రుక్కుకి.

* * *

మర్నాడు సాయంత్రం—ఐదింటికల్లా మేడమీద కాపలా కాసింది. ఓ పావుగంట కల్లా—అదుగో రావు—రావే. అల్లంత దూరాన ఆ మేడలోకే వెళుతున్నాడు. అవును. సందేహం లేదు. ఆ టెరిలిన్ పాంటూ, చారలచొక్కా, నొక్కులజుత్తూ, ఆ చేతిసంచీ, అతను రావే. మరెవరూ కాదు.

రాత్రి పదింటికి ఇంటికి వచ్చాడు, రావు.

'ఏవిటీ మి వరసా?—రోజూ మరీ పదయితేనేగాని రాకపోవటం?—ఇదేమీ బాగా లేదు. పొద్దుట్నుంచీ నాకేమీ తోచక చస్తున్నా.'

'నీ కోసమని అవతల పనులు మానుకోమంటావా?—' కరుగ్గా అడిగాడు రావు.

'అబ్బో ఏమిటంత రావకార్యాలూ?—' చురుగ్గా చూసింది రుక్కు.

'ఏం?—నీ కవన్నీ చెప్పాలా?—' కనుబొమలు ముడివేశాడు రావు.

'వద్దు లెండి, ఊరికే అడిగాను. మీరు అయిదింటికే ఆ వీధి మొగిని కనబడ్డారంటేనూ....'

'ఎవరూ?—ఎవరా అన్నది?—' రావు దృష్టి చాలాదూరం పోయింది.

'ఎవరైతేనేంలెండి.'

'ఎవరన్నారో చెప్పు ముందు'


'నేనే నా కళ్లతో చూశా. మేడమీది నించి.'

'అయితే అన్నీ డిటెక్టు చేస్తున్నావన్న మాట. ఏం?—'

'ఆ మాటకేంగాని మీరు రోజూ ఇలా ఆలస్యంగా వస్తేమాత్రం...'

'ఏం?—ఏంచేస్తావేం?—మీవాళ్లింటికి పోతావా?—'

'పోను'



లిట్ క్విజ్ నెం. 42 – 18 క్లూలు

1. ఆచారానుసారం మానవుడు ఏమి చేసినా అది పరివర్తన / నిర్ణయం కానేరదు.

2. ఏ దర్శనమైనా మహత్యపూర్ణ మరియు నిజమైన ప్రక్రియారూపంలో ప్రేమ మరియు సృజనశీలత ముఖ్యమని సమ్మతింపక వివరింపకయున్నయడల విశ్వాసనీయం / ప్రశంసనీయం కానేరదు.

3. మనం దైవీ / దయాళు సహజ ప్రేరణలో పరిపూర్ణులం; కాని అనాథులం మరియు చుక్కాని రహితులం.

4. ప్రభావం / సంఖ్యలు లేని యధార్థాలు. జ్ఞానముయొక్క సర్వస్వములు కానేరవు.

5. ప్రయత్నం / ఉత్సాహం లేనిదే ఏ ఘన కార్యమైనా ఎన్నడు / సిద్ధించి యుండలేదు.

6. కాల మహత్తు మరియు పరివర్తనా బోధ మానవఅస్తిత్వం/అనుభవంలో సమ్మిళితమైయున్నవి.

7. ఇతరుల విఫలతల / దౌర్బల్య ప్రతిబింబము కనపరచే బూటకపు అద్దంలో లోకులు తమను చూచుకొన ఇచ్ఛగింతురు.

8. మనం పరమాత్మ బదులు దేవతలు / వస్తువులయందు ఆధారపడి యున్నాము గనుక ప్రపంచంలో ఇంత నిరాశ ఏర్పడియున్నది.

9. ఘనత / ఐక్యతయొక్క అభ్యాసక దృష్టిలో గాకుండా నైతికశిక్ష అసంభవం.

10. మానవత / నైతికత మేలుకు ప్రతి ప్రేమ గాకపోయినయడల అది శూన్యం.

11. ప్రకృతియందు ఏదిన్ని స్థిరమైనది లేక పూర్ణమైనది / శుద్ధమైనదిలేదు. మరియు వికాస క్రమంలో ప్రతి గర్భకోశమందును స్వయం విధ్వంసక క్రిములున్నవి.

12. సమాజసేవ మోక్ష మార్గమైయున్నది. మరియు పరంపరాగత ధార్మిక ఆచారం / దురాగ్రహం కేవల వ్యాపక అజ్ఞానం అయివున్నది.

13. మానవుడు తన మూల్యంపట్ల, తన సదాచారంపట్ల, తన కళ మరియు తన సౌందర్య బోధపట్ల తన సామాజిక మరియు ఆర్థికసృష్టి మరియు తన ధర్మంపట్ల వ్యవహారపూర్ణ / వైజ్ఞానిక దృష్టి నుంచవలెను.

14. వివేక పూర్ణ విశ్వాస సృజనశీల బౌద్ధిక మరియు భావనాత్మక క్రియలో ప్రతిబింబితమై / దృఢమూలమైయున్నది.

15. సంవేదన / స్థిరత మరియు లచిలాపన ఈ రెండు విశేష గుణముల సహాయోగం లేనిదే జీవనం మనకు తెలిసినట్లు అభివృద్ధిగాంచనేరదు. మరియు కళ / కూడ అంతే.

16. న్యాయం, ప్రేమ మరియు సేవ / సహనశీలతా బావన నిజమైన సంపన్నత మరియు శాంతికి మూలములు.

17. ప్రపంచమంతట్లో నిష్కపట అజ్ఞానం మరియు మనస్సా దాస్యభావం/మూర్ఖతను మించిన ప్రమాదకరమైన దింకేమీలేదు.

18. భావ ప్రేరితం కానిది / కృత్రిమమైనది అయినప్పుడు కళ నిష్ఫలితమౌతుంది. మరియు జీవనానందం శుష్కించిపోతుంది.

No. 42: 18 CLUES

1. He who does anything because it is the custom, makes no **Change / Choice**.
2. Probably no philosophy can be **Credible / Creditable** which does not recognize and explain the possibility of love and creativity as important and real phenomena.
3. We are full of **Divine / Humane** instincts, but adrift and rudderless.
4. Facts without **Effects / Figures** are no longer the be-all and end-all of knowledge.
5. Nothing great was ever achieved without **Endeavour / Enthusiasm**.
6. The sense of time and perception of change are inextricably linked in human **Existence / Experience**.
7. Men love to see themselves in the false looking glass of other men's **Failings / Frailties**.
8. There is so much frustration in the world because we have relied on **Gods / Goods** rather than God.
9. Moral education is impossible apart from the habitual vision of **Greatness / Oneness**.
10. If **Humanity / Morality** is not a love of goodness it is nothing
11. Nothing is permanent or **Perfect / Pure** in nature and every stage in the course of evolution has within its womb the germs of its own destruction
12. Social service is the way to salvation, and traditional religious **Practices / Prejudices** are but mass ignorance.
13. Man must take a **Pragmatic / Scientific** look at his values, at his ethics, at his art and Aesthetics, at his social and economic organization, and at his religion.
14. Rational faith is **Reflected / Rooted** in productive intellectual and emotional activity.
15. Without the collaborarion of these two characteristics, **Sensibility / Stability** and elasticity, life as we know it could not proceed: neither could art.
16. Justice, love, and the spirit of **Service / Tolerance** are the foundation of true prosperity and peace.
17. Nothing in all the world is more dangerous than sincere ignorance and conscientious **Servility / Stupidity**.
18. Art becomes sterile and the joy of life withers when they become **Unemotional / Unnatural**.

గమనిక: పై క్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరు వేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తో పాటు లిట్‌క్విజ్ సీక్వెల్లో ప్రచురించబడును.

రుక్కు—చిన్నచిక్కు

'విడాకు లిస్తావా ?—'

'ఊహుఁ—'

'మరేం చేస్తావ్?—'

'నేనిప్పుడెలా బాధపడుతున్నానో...'

'నలుగురితోనూ చెప్పి నాకు గడ్డెట్టిస్తావా?—నన్ను వీధికీడుస్తావా ?—'

'ఊహుఁ—మీరూ ఇలాగ్గే నాలాగే బాధపడవలసి వస్తుంది.'

'శాపనార్థాలెడుతున్నావా?—'

'నేనేం దేవతనికాదు'

'నువ్వు దేవతవయినా దెయ్యానివయినా, ఇదిగో ఇలా చూడూ—నాకేం భయంలే. నువ్వు నన్నేం చెయ్యలేవ్. ఇవాళ నువ్వు వచ్చావని నా స్నేహితుల్నీ, క్లబ్బుల్నీ వదులుకోమంటావా?—' దురుసుగా దూకుడుగా కసిరిగొట్టాడు, రావు.

ఆ రాత్రి తిండేనా తినకుండా పడుకున్నాడు. తలగడాలో ముఖం కుక్కుకుని కుమిలి కుమిలి ఏడ్చింది, రుక్కు.

* * *

వసంతశోభతో ఉగాదిపండగ వచ్చింది. అందరిచేతా షడ్రుచులతో ఉగాది పచడ్చి తినిపించినది. రుక్కుతో మాత్రం ఒకానొక రహస్యం చెప్పింది.

రావు పొద్దున్నే ఎక్కడికో బయల్దేరాడు.

'నా దొక్కమాట వినండి. ఇవాళ ఉగాది పండగ. పచ్చడి తినకుండా ఏపనీ చెయ్యకూడదు. ఎక్కడికీ వెళ్ళకూడదు. ఇదిగో— ఈ పచ్చడి కొస్త తీసుకొండి' వెండిగిన్నెతో పచ్చడీ, చెంచా అందించింది.

ఒక్కచెంచాడు నోట్లో వేసుకుంటూనే ఒక్కలొట్ట వేశాడు. 'అబ్బా, ఏమిటిదీ?— పులుపురొడ్డు. చేదు కషాయం. కారంముద్ద, నీ మొహం. నీకసలు ఉగాది పచ్చడి చెయ్యటమే రాదు' విసుక్కున్నాడు.

ఈ విసుగులు రుక్కుకి మామూలే. ఖాతరు చెయ్యలే. 'వీధిలోకెళ్ళే మగాళ్ళ నవరుచులూ చూస్తూంటారు. వాటి ముందు మీకివేం నచ్చుతాయిలెండి.' అంది. అంతే.

రావుకి ఈ మాట మాటెగా తగిలింది. గిరుక్కున తిరిగాడు. రుక్కుకేసి చురుక్కున చూశాడు. గర్వంగా మెట్లు దిగి వెళ్ళిపోయాడు.

* * *

15 భాషలు 130 ఏజెంట్లు 240 పత్రికలలో ప్రకటనలు

LitQuiz NO. 42

Rs. 41,000

FIRST PRIZE Rs. 21000

RUNNERS-UP Rs. 10000

MINIQUIZ (A) Rs. 2,500

MINIQUIZ (B) UPTO 2 ERRORS Rs. 6,500 EVERY ALL CORRECT WILL GET A SILVER CUP

CHARITY — Rs. 1000

బంపర్ నెం. 40 లో ఒక్క ఆల్ కరెక్టు ఎంట్రీ కూడా రాలేదు, ఒక తప్పుగల 11 మంది విజేతలు మొదటి బహుమతి రూ. 25000/— ను ఒక్కొక్కరు రూ. 2273 వంతున పంచుకొనిరి. "మినిక్విజ్" నందు 3 విజేతలు ఒక్కొక్కరు రూ. 1000 నగదు మరియు రూ. 600/— ల సిల్వరు డిష్ పొందిరి.

లిట్ క్విజ్ నెం. 42 అధికార ఎంట్రీ ఫారము

ఆఖరు ముగింపు తేదీ 4-12-68 బుధవారం

ADDRESS: LITQUIZ No 42, ALANKAR, BALARAM STREET, BOMBAY-7. (W B)

గమనిక: (1) ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే పదమును కొట్టివేయుండి. (2) ఒక కూపన్‌మాత్రం పంపినచో ఇతర కూపనులను కొట్టివేయుండి. (3) ఎంట్రీరుసుము M.O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండిపొందిన M.O. రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను. M. O. రసీదు లేని ఎంట్రీలు నిరాకరింపబడును. (4) I. P. O. క్రాస్ చేయవద్దు. అది లిట్‌క్విజ్ నెం. 42, బొంబాయి—7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.

No.	1 (Re. 1)		2 (Re. 1)		3 (Re. 1)		4 (Re. 1)	
1	CHANGE	CHOICE	CHANGE	CHOICE	CHANGE	CHOICE	CHANGE	CHOICE
2	CREDIBLE	CREDITABLE	CREDIBLE	CREDITABLE	CREDIBLE	CREDITABLE	CREDIBLE	CREDITABLE
3	DIVINE	HUMANE	DIVINE	HUMANE	DIVINE	HUMANE	DIVINE	HUMANE
4	EFFECTS	FIGURES	EFFECTS	FIGURES	EFFECTS	FIGURES	EFFECTS	FIGURES
5	ENDEAVOUR	ENTHUSIASM	ENDEAVOUR	ENTHUSIASM	ENDEAVOUR	ENTHUSIASM	ENDEAVOUR	ENTHUSIASM
6	EXISTENCE	EXPERIENCE	EXISTENCE	EXPERIENCE	EXISTENCE	EXPERIENCE	EXISTENCE	EXPERIENCE
7	FAILINGS	FRAILTIES	FAILINGS	FRAILTIES	FAILINGS	FRAILTIES	FAILINGS	FRAILTIES
8	GODS	GOODS	GODS	GOODS	GODS	GOODS	GODS	GOODS
9	GREATNESS	ONENESS	GREATNESS	ONENESS	GREATNESS	ONENESS	GREATNESS	ONENESS
10	HUMANITY	MORALITY	HUMANITY	MORALITY	HUMANITY	MORALITY	HUMANITY	MORALITY
11	PERFECT	PURE	PERFECT	PURE	PERFECT	PURE	PERFECT	PURE
12	PRACTICES	PREJUDICES	PRACTICES	PREJUDICES	PRACTICES	PREJUDICES	PRACTICES	PREJUDICES
13	PRAGMATIC	SCIENTIFIC	PRAGMATIC	SCIENTIFIC	PRAGMATIC	SCIENTIFIC	PRAGMATIC	SCIENTIFIC
14	REFLECTED	ROOTED	REFLECTED	ROOTED	REFLECTED	ROOTED	REFLECTED	ROOTED
15	SENSIBILITY	STABILITY	SENSIBILITY	STABILITY	SENSIBILITY	STABILITY	SENSIBILITY	STABILITY
16	SERVICE	TOLERANCE	SERVICE	TOLERANCE	SERVICE	TOLERANCE	SERVICE	TOLERANCE
17	SERVILITY	STUPIDITY	SERVILITY	STUPIDITY	SERVILITY	STUPIDITY	SERVILITY	STUPIDITY
18	UNEMOTIONAL	UNNATURAL	UNEMOTIONAL	UNNATURAL	UNEMOTIONAL	UNNATURAL	UNEMOTIONAL	UNNATURAL

SEND FIRST TWO COUPONS & ENTER MINIQUIZ (A) FREE — NO. 42 — SEND FOUR COUPONS & ENTER BOTH MINIQUIZ (A & B) FREE

6 CLUES FREE COUPON

MiniQuiz (A)

CHANGE	CHOICE
CREDIBLE	CREDITABLE
DIVINE	HUMANE
EFFECTS	FIGURES
ENDEAVOUR	ENTHUSIASM
EXISTENCE	EXPERIENCE

12 CLUES FREE COUPON

MiniQuiz (B)

FAILINGS	FRAILTIES	PRAGMATIC	SCIENTIFIC
GODS	GOODS	REFLECTED	ROOTED
GREATNESS	ONENESS	SENSIBILITY	STABILITY
HUMANITY	MORALITY	SERVICE	TOLERANCE
PERFECT	PURE	SERVILITY	STUPIDITY
PRACTICES	PREJUDICES	UNEMOTIONAL	UNNATURAL

42 (ASVP)

ఈ క్విజ్ ప్రవేశమునకు చెందిన నిబంధనలను, షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను. మరియు కాంపిటీషన్ ఎడిటరు గారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాను. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/—. ఈ పూర్తి ఎంట్రీ ఫారము (4 కూపనులకు) ఫీజు రు. 4/—. M. O. రసీదు/I.P.O./లిట్‌క్విజ్ క్యాష్ రసీదు/ప్రైజు కార్డు జతపరుస్తున్నాను. వాటి నెం.............

CAPITAL LETTERS

NAME ....

ADDRESS ....

....

ఈ పూర్తి ఫారమును కత్తిరించి పంపవలెను

ఆఖరు ముగింపు తేదీ: 4—12—68.

ఫలితాలు ఆంధ్రపత్రిక: 8-12-68

* ఫలితాలు వెంటనే పొందుటకు 10 పైసల స్టాంపు, స్వంత అడ్రసు గల కార్డును వెంటనే పంపవలెను.

* లిట్ క్విజ్ విక్లి 8 సంచికలకు రు. 2/- పంపవలెను.

[illegible] బొద్దెక్కింది. రావు కళ్ళు నులుముకుంటూ లేచాడు. ఎదురుగ్గా—రుక్కు. పరగడుపున పచ్చి మామిడికాయ ముక్కలు—ఉప్పులో అద్దుకు తింటూంది. రావు మళ్ళీ కళ్ళు నులుముకుని చూశాడు. పరుక్కు పరుక్కుమని ఫలహారం చేస్తూంది—రుక్కు. ఆలోచనలో పడ్డాడు రావు.

దొడ్లో రావు స్నానం చేస్తూవుండగా—బాత్‌రూంలో రుక్కు డోక్కుంటోంది. రావుకేదేమి పాలు పోలే! —

'వంటో బాగాలేదా?'—అడిగాడు.

'బాగానే ఉంది'

'మరి తిరిక్కూమని డోక్కుంటున్నావేం?—'

'అది అంతే లెండి'

'నాకు అర్థం కావటంలే —'

'బాగానే వుంది. ఇంకా విడమరచి ఏం చెప్పనూ?—బ—దూ—' అంటూ సిగ్గుపడంది, రుక్కు.

రావుకి అన్నం సయించలే. చెయి కడుక్కుంటూ ఏదో లెక్కపూసుకుంటున్నాడు.

'ఏమిటీ వడ్డీ లెక్కలు కడుతున్నారూ?—'

'ఇంకా మీకు విసరంగా చెప్పాలా?—మన పెళ్ళయి ఎన్నాళ్ళయింది?—'

'మూణ్నెల్లు'

'మరి ఏకిప్పుడు ఏదో నెల అంటున్నావూ...నువ్వు...నువ్వు...' పళ్ళు పటపట కొరికాడు.

రుక్కూ—చిన్నచిక్కూ

'ఆగండాగండి—ఎంత మగవారయినా మరీ అంత దూకుడు పనికిరాదు. కాస్త తమాయించండి. ఆ రంగుంమేడలో ఉంటున్న వెధవావిడకే తొమ్మిదినెలలవిూదా తొమ్మిది రోజాలుట. ఇంకా పెళ్ళి పెటాకులూ ఏమీ లేకుండానే ఆవిడ చెల్లెళ్ళు ఓపలేకుండా ఉన్నారుట. ఇక విూతో నిక్షేపంగా కాపరం చేసుకుంటున్న నాకు ఇందులో తప్పేమిటో తెలీటం లేదు...'

రావు ముఖాన కత్తివాటుకు నెత్తురు చుక్కలేదు.

* * *

రావు ముఖంవాడి వత్తైవుంది. తిండీ—తిప్పలు సరిగాలేక, మనోవేదనతో మరింత నీరసించిపోయాడు. ఎప్పుడూ తన గదిలోనే ఏదో ఆలోచిస్తూ వుంటాడు, ఇదే అతని దైనందిన కార్యక్రమం. ఇది వరకటిలా కాదు. ఇప్పుడు కట్టుబ్బ ముఖమే చూడటం లేదు. స్నేహితులమాట ఎత్తటం లేదు. ఎవరేనా పలకరించినా ముఖం దించేసుకుంటాడు. అతని దోవే అతనిది. ఆఫీసూ, ఇల్లూ, తనగదీ, తన ఆలోచనా—ఇదేలోకం. ఇదే అతని ధోరణి.

రుక్కు ఎప్పటిలాగా ఖులాసాగానే వుంటూంది. పతి దేవుడికి ఎప్పటిలాగా అన్నీ అమర్చిపెడుతూనే వుంది. మాటాడిస్తే మాటాడుతుంది. లేకపోతే అదీలేదు.

* * *

[illegible] అర్ధరాత్రి. వీధిలో జన సంచారం అప్పుడు లేదు. గజగజలాడించే ఆ చలిలో ప్రతి జీవుడూ ఏదో ఓ పంచని ఆశ్రయించింది. వళ్ళుమరచి నిద్దరోతోంది.

కాని రావూ?—బయట మంచం వేసుకు పడుకున్నాడు.

కృష్ణపక్షం. చంద్రుడు నైటు బల్బు కంటె అతినీరసంగా వెలుగుతున్నాడు. నక్షత్రాలు దీనంగా చూస్తున్నాయ్. ఈదురు గాలి హోరుమంటూ భయంకరంగా ఉంది.

ఎంత ప్రయత్నించినా — నిద్రపట్టక రావు మనస్సులో బాధను నెమరు వేసుకుంటున్నాడు.

టప్ !— ఉలిక్కి పడ్డాడు—రావు !—ఏమిటది ?

ఏదో కవరు !— ఎక్కడ్నించి ?—ఎవరో?—చుట్టూ టార్చివేసి చూశాడు. పిట్ట అలికిడి లేదు. వళ్ళంతా చెమటలు. నోరెండిపోయింది. నాలికతడి ఆరిపోయింది. వణుకుతున్న చేతులతో కవరందుకున్నాడు. కవరు తెరిచేవుంది. లోపం ఏదో కాయితం!

టార్చి వెలుగులో చూశాడు :

'శ్రీ నారికి—మీ రింత పిరికి వారనుకోలేదు. నాకే జాలేస్తోంది. పాపం !—మీరు ఓడిపోయినందుకు ఇదే నా సానుభూతి.

ముత్యంగా మూడు రోజులపాటు మీకే శిక్ష చాలు. నాకూ చాలు. విూకే శిక్ష విధించక తప్పలేదు. నన్ను క్షమించండి.

ఒకే ఒక్క రోజు నాటకానికే మీ రిలా జడుసుకుంటారనుకోలేదు. మీ మొండి ధైర్యం, బుకాయింపులూ, విసుగులూ... అవన్నీ ఎందుకులెండి, తవ్వటం ?—


ఇక—అసలు సంగతి. —

నాకు నెలా లేదు. తప్పటమూ లేదు. అంతా ఉత్తనాటకం. పచ్చి మామిడికాయ చెప్పింది నాకీ ఉపాయం. అయినా— పతి దేవుని పొత్తులేకుండా... అదెట్లు సాధ్యమవ్వునా ?—

* * *

—అంతే ఆ పైని మరి ఉత్తరం చదవలేదు, రావు.

ఉన్న పళంగా లేచి ఇంటోకి వెళ్ళాడు. తలుపులు రెండూ కలుసుకున్నాయ్! —





వి. వి. రంగయ్య, గుంతకల్లు

ప్ర: మీరు యింతవరకు యెవరినయినా ప్రేమించారా? 'ప్రేమ—పిచ్చి'—వీటిపై మీ అభిప్రాయమేమిటి?

జ: నా 'నీడ'ను నేను ప్రేమిస్తాను, 'ప్రేమ' ముదిరితే 'పిచ్చి' అవుతుంది.

ఎం. ఉదయకాంత్, హైద్రాబాదు

ప్ర: స్త్రీకి సిగ్గే ఆభరణం అనేవారు ఆ రోజుల్లో—మరి యీ రోజుల్లో...?

జ: స్త్రీని దైవ సమానురాలు అనేవారు ఆ రోజుల్లో— మరి యీ రోజుల్లో...!

బి. చంద్రశేఖరరావు, గుంతకల్లు

ప్ర: ప్రేమ మీద మీ అభిప్రాయం?

జ: ప్రేమ పవిత్రమయినది; ప్రేమ గుడ్డిది కూడ.

ఆర్. వి. చలపతిరావు, పూనా

ప్ర: హింది చిత్రాల్లో నటించ బోతున్నారని విన్నాను. ఎంత నిజం?

జ: నటించడానికి అంగీకరించాలే గాని — చిత్రాలు కో—కొల్లలుగ వస్తాయి; ఇక్కడే తీరిక దొరకడం లేదు. మరి బొంబాయికి యెలా వెళ్ళడం?

కుమారి రాగతి పండరీబాయి, విశాఖపట్నం

ప్ర: మీ జవాబే పదివేలు, ఇంక పది రూపాయల బహుమతి యెందుకండీ?

జ: వా జవాబుకు మీరు కట్టే విలువ అంతేనా! ఇక పదిరూపాయల బహుమతి మీ తెలివయిన ప్రశ్నలకు మెచ్చి యిచ్చే పత్రికాధిపతుల పారితోషికం—అంతే.

ఎం. మదన్‌మోహనరావు, సూర్యాపేట

ప్ర: 'నేతి బీరకాయ, వంటి సినిమా పరిశ్రమ' 'దూరపు కొండలు నునుపు' అనే సామెతను ధ్రువపరుస్తుందనే సత్యాన్ని మీలాంటివాళ్ళు చాటినట్లయితే, సినిమాల్లో చేరాలని వ్యామోహం గలవారి సంఖ్య తగ్గుతుందేమో?

జ: 'ఆడలేని ... మద్దెల వోడేలే' అన్నట్టు మీకు చేతకానంతమాత్రాన మిగతవాళ్ళు సినిమాల్లో చేరకూడదనే సిద్ధాంతం యెక్కడయినా వుందా! 'కానున్నది కాకమానదు' అన్నట్టు యెవరికి యెప్పుడు యేలా యేమి జరుగుతుందో మనం వూహించలేం.

బహుమతి పొందిన ప్రశ్న

ఆదినారాయణ, క్రిష్ణ, అలహాబాదు

ప్ర: హాలివుడ్ నటిగా వుండి, పాశ్చాత్య నాగరికతకు జీవం పోయాల్సిన మీరు, తెలుగు నటిగా రాణించడం నిజంగా మా దురదృష్టం; మరి మీరేమంటారు?



జ: పాశ్చాత్య నాగరికతపై మీరు రిసెర్చి చేసారా? తెలుగు నటిగా రాణిస్తున్నప్పుడు దురదృష్టంగా భావించే మీరు హాలివుడ్ నటిగా నేను కనపడితే అదృష్టవంతులవుతారనే నమ్మకం నాకు కుదరడంలేదు.

పై వారమే ప్రారంభం:

1969 లో మీ రాశిఫలం

ప్రతివారం రెండేసి రాసులచొప్పున

ప్రచురించ బడుతుంది

కుంకుమ బరిణె

కేవలం 'అపరాధ పరిశోధన' కథాంశమైతే తెలుగు ప్రేక్షకులకి నచ్చదేమో అని నిర్మాతల భయం. అందుకే దానికి చిలవలూ పలవలూ కల్పించి, ఆపైన శృంగారం చిలికించి నానా హంగామాచేసి — ఇదీ ప్రేక్షకులకి కావలసిన చిత్రం! అని సంతృప్తి పడుతున్నారు. దీన్ని ప్రేక్షకులు నిజంగా ఆమోదిస్తున్నారా?

ప్రేక్షకుల అభిరుచులమేరకు 'కుంకుమ బరిణె'ని తయారుచేయాలని చిన్ని బ్రదర్సు వారి సంకల్పం కావొచ్చు. అందుకే ఇది నవరసాలను సరసంగా నింపుకున్నది!

కథ పూర్తిగా కుంకుమ బరిణ చుట్టూ తిరిగితే అది పట్టి పరిశోధక చిత్రంగా మిగిలివుండేది. కాని, ఇందులో రొమాన్సు, నృత్యాలు, ఇతర వినోదాలూ చేరసి కథని మనోజ్ఞంగా పొడిగించడానికి చక్కని వేయూత నిచ్చాయి.

కోహినూర్ వజ్రానికి తీసిపోని వజ్రమొకటి వుందని దాని గురించి పరిశోధన చేస్తుంటాడు ఒక ప్రొఫెసరు. దాన్ని కాజెయ్యాలని చూసే అమరనాథ్ ప్రొఫెసర్ని హత్య చేస్తాడు. ఈ హత్యానేరం అతని మేనేజరు మీద మోపుతాడు. అమరనాథ్ కుమార్తె (పిచ్చిదా?) మేనేజరు తమ్ముడ్ని (కథానాయకుడు) అంతకు ముందే — తన మీద అత్యాచారం జరిపేడని నిందమోపుతూ వూరునుంచి వెళ్ళిపోయేట్టు చేస్తుంది. ఇక పంటరిగా మిగిలింది మేనేజరు భార్య విజయ. ఈమె ఆ వజ్రానికి అసలు వారసురాలు. అందువల్ల చాలా ఇబ్బందుల్లో ఇరుక్కుంటుంది. అటు భర్తని జైలునుంచి విడిపించడానికి, వజ్రం వివరాలు సేకరించడానికీ ఎన్నో వేషాలు మార్చి కథానాయకురాలిగా ప్రేక్షకుల మనస్సుల్లో నిలిచి పోతుంది.



'కుంకుమ బరిణె'లో రాజశ్రీ, గీతాంజలి.

నృత్యాలు కొన్ని అనవసరంగా కనిపించినా వాటి చిత్రీకరణలో శృంగారం, అందించిన ఉల్లాసమైన సంగీతం ఈ చిత్రానికి అవసరమే అనిపిస్తాయి!

విజయగా అంజలీదేవి నటన చిత్రం విలువను పెంచింది. కాంతారావు, శోభన్‌బాబు, యస్. వి. రంగారావు, రాజనాల, పద్మనాభం, రాజశ్రీ, విజయలలిత మున్నగువారు ముఖ్యపాత్రలని సమర్థవంతంగా పోషించి చిత్రానికి వన్నె తెచ్చారు.

అంజలీదేవి సమర్పించిన 'కుంకుమ బరిణె'కి సంగీత దర్శకుడు ఆదినారాయణరావు. దర్శకుడు వేదాంతం రాఘవయ్య.

—సికరాజు

సినిమా డైరీ

● సుగంధి పిక్చర్స్ "గ్రామదేవతలు" రీ-రికార్డింగు విజయాగార్డెన్స్‌లో నవంబరు 12 న ప్రారంభమైంది.

● మాధవి పిక్చర్స్ "బందిపోటు దొంగలు" చిత్రానికి సంబంధించిన డబ్బింగు కార్యక్రమం ఎ. వి. ఎం. స్టుడియోలో నవంబరు 13 నుండి వరుసగ నాల్గురోజులు జరిగింది. ఇందులో నాగేశ్వరరావు జమున, కాంచన, జగ్గయ్య, ప్రభాకరరెడ్డి, గుమ్మడి మరియు ఎస్. వి. రంగారావులు పాల్గొన్నారు.

● జగపతి పిక్చర్స్ "అదృష్టవంతులు" షూటింగు (ఔట్‌డోర్) లో నాగేశ్వరరావు, జయలలితలు, పాల్గొన్న సన్నివేశాల్ని దర్శకుడు వి. మధుసూదనరావు నవంబర్ 13, 14 తేదిల్లో చిత్రీకరించారు.

● బాలాజి కంబైన్స్ నిర్మిస్తున్న "నాయిక్ తెరిందవర్" పతాక సన్నివేశాల్ని దర్శకుడు అరుణ వాహిని స్టుడియోలో చిత్రీకరించారు. ఇందులో రవిచందర్, కాంచన పాల్గొన్నారు.

● చిన్ని బ్రదర్స్ "కుంకుమ బరిణె" ఒక్కీ ఫిలింస్ ద్వారా నవంబర 15 న విడుదలైంది.

● ప్రముఖ హిందీనటి షర్మిలాటాగూర్‌కు, క్రికెట్ వీరుడు పటౌడీనవాబ్‌కు డిసెంబర్ 27 న వివాహం జరుగబోతుంది.

సినిమా

శివాజిగణేశన్ కూతురు శాంతినాయకి వివాహానికి నాగేశ్వరరావు హైదరాబాదు నుండి 2 వ తారీఖురాత్రి మద్రాసుకు వచ్చి, మూడవతేది ముహూర్తానికి హాజరై నాల్గవతేది వుదయం సారథి స్టూడియో పిక్చర్ షూటింగులో పాల్గొనడానికై హైదరాబాదు వెళ్ళి అక్కడ 9 వరకు షూటింగులో పాల్గొని, 10 వ తేది రాత్రి మరలా మద్రాసుకు వచ్చేసాడు; ఈసారి వచ్చింది ఎ. వి. ఎం. వారి 'మూగనోము' షూటింగులో పాల్గొనేందుకు.

నేను 12 వ ఎ. వి. ఎం. కు వెళ్ళాను. సెట్టులో నాగేశ్వరరావు బ్లాక్‌సూటులో టిప్‌టాప్‌గ నిలబడి, దర్శకుడు యోగానంద్‌తో యేదో చర్చిస్తూ మధ్యలో నన్ను చూచి కూర్చోమని సంజ్ఞచేసాడు; సెట్టులో భాస్కర్ తన కెమరాను సెట్ చేసుకుంటూ, లైటింగ్ యేర్పాట్లను పరిచేసుకుని షాట్ చిత్రీకరణకు సిద్ధమయ్యాడు; ఇంతలో దర్శకుడు యోగానంద్ చిరంజీవి బ్రహ్మాజీకి హార్లిక్స్ త్రాగించి 'బాగా చేస్తావా' అంటూ నాగేశ్వరరావు దగ్గరికి తీసికొచ్చి వదిలేసి తను దూరంగా నిలబడి 'రెడీ, ఏదీ చెయ్యమ్మా చూద్దాం' అన్నాడో లేదో అముద్దులొలికే పాప తన బుజ్జికళ్ళను పెద్దవి చేసి యిల్లంతా తన కనుపాపలతో చుట్టేసి 'యిది పెద్దయిల్లు బాగుందే'నని అక్కినేనితో అంటుంది; నాగేశ్వరరావు మౌనంగా వుంటాడు; ఆపాప యిలా మాట్లాడ సాగింది; 'ఈ యింట్లో యెంతమంది వున్నారండీ' అని హీరోను ప్రశ్నిస్తుంది; నాగేశ్వరరావు: నేను, మానాన్న మేం యిద్దరిమే నంటాడు; పాప: మరి, మీకు అమ్మ, అక్క, తాత, అవ్వ యెవ్వరూ లేరా? అక్కినేని: లేరు; పాప: మీరుకూడ నాలాగ దిక్కులేనివాళ్ళే నన్నమాట— అంటుంది; ఆ పాప మాటలకు నాగేశ్వరరావు వుబ్బి, తబ్బిబ్బవుతాడు. ఆనంద పారవశ్యంలో ఆ పాపను చుట్టేసుకుంటాడు; మొదటే, రెండు టేకులు పాప డైలాగులు సరిగ్గా వినపడనందువల్ల, మూడవటేకును ఓ. కే. చేసాడు దర్శకుడు; ఈ సన్నివేశం మురుగన్ ఫిలింస్ నిర్మిస్తున్న 'మూగనోము' చిత్రంలోనిది.

నిశ్చలం, నిరంతరం

లైటింగ్ మార్చుకునేందుకు కనీసం పదినిమిషాలయినా అవుతుంది; ఈ మధ్యలో అక్కినేని నా ప్రక్కన వచ్చి కూర్చుని కోటు జేబునుండి సిగరెట్ తీసి వెలిగించి సూటిగా నా కళ్ళలోకి చూచారు; 'కంగ్రాచ్యులేషన్స్' అన్నాను; 'థ్యాంక్యూ' అన్నారు; 'సుడిగుండాలు'కు గోల్డు మెడల్ వస్తుందని చాలామంది వూహించారండీ; మరి మీరు అనుకోలేదా? అని ప్రశ్నించాను; 'లేదు—మనం యెలా నిర్ణయిస్తాం చెప్పండి; మనం మిగతా చిత్రాలను చూడకుండా మనచిత్రంపై పేరాశ పెట్టుకోవడం యెలా' అన్నాడు; 'మీరు రజతోత్సవ సంరంభాన్ని పెద్ద యెత్తున జరుపుకోదల్చారా?' అన్నాను. 'ఇప్పట్లో యేమీ చెప్పలేను; ఇంకా చాలాకాలం వుందిగా, మే 8 న జరిగేదాన్ని గురించి యిప్పుడే యెలా ప్రకటించేది' అని జవాబిచ్చారు; ఇద్దరిమధ్య కాస్సేపు మౌనం సాగింది; అక్కినేని యిలా అన్నారు; 'పరిశ్రమ నిశ్చలమైనదిగాను, నిరంతరమయినదిగాను వుంటుంది; మనం వస్తుంటాం, పోతుంటాం నిజమేనంటారా' అని నన్ను ప్రశ్నించారు. తలూపక తప్పిందికాదు; 'మద్రాసులో యెన్నిరోజులుంటారు' అని అడిగాను 'నవంబరు 22 సాయంకాలం వరకు షూటింగు వుంది; మరునాడే ప్రయాణం' అన్నారు.

మేం మాట్లాడుతున్న సమయంలోనే సి. ఎ. పి. సుబ్బారావు, ప్రత్యగాత్మ, విజయభట్, విడమర్తి సత్యం నాగేశ్వరరావుతో మాట్లాడేందుకని వచ్చారు; మళ్ళీ కలుద్దాం అని అక్కినేనితో చెప్పి సెట్టు బయటికి వచ్చాను. చెట్టుక్రింద ఎస్. వి. రంగారావు, పద్మనాభం, హనుమంతరావు కూర్చుని పిచ్చాపాటీ సాగించడాన్ని గమనించి వాళ్ళతో నేను యేకమయ్యాను;

పదిరోజులు నిద్రాహారాలు లేవు

ఎస్. వి. రంగారావును చూచి ఆశ్చర్యపోయాను; యెప్పుడు హుషారుగా, చలాకీగా జోక్స్ విసిరే ఎస్. వి. ఆర్. చాలా నీరసంగాను, డల్‌గాను కన్పడ్డారు; 'ఏమిటండీ ఒంట్లో యేమయింది' అని ప్రశ్నించాను. 'అదేదో హడుజ్వరం డింగీ వచ్చి నాప్రాణాన్ని పిండేసిందండీ, పదిరోజులు నిద్రాహారాలు లేవు; రక్తాన్ని ప్యాప్‌చేసి పారేసింది; టెంపరేచర్ 99 డిగ్రీలే వుండేది; ఒళ్ళంతా నొప్పులు, అవయవాలంతా వదలిపోయాయి' అన్నాడాయన. 'మరి ఆహారం యేం తీసుకుంటున్నారు?' అన్నాను. 'దాకర్సు దానిమ్మ



'శ్రీరామకథ'లో జయలలిత



'ఎవరు మొనగాడు'లో రాజశ్రీ, రామ్మోహన్.

కరం, హార్లిక్సు తీసుకోమన్నారు; ఇప్పుడే రెండురోజులుగా కాస్త మామూలు ఫారమ్‌లోకి వచ్చాను' అన్నారు. 'మీ తర్వాతి చిత్రం యెప్పుడు ప్రారంభవౌతుంది' అని అడిగాము; 'నాల్గయిదు కథలు వున్నాయి; వాటిల్లో గట్టిదాన్ని సెలెక్టుచేసి జనవరికి వెళ్దామని వుంది' అన్నారు రంగారావు...

సినిమా

స్కూటర్ ప్రమాదం

చెట్టునీడనవున్న వారిదగ్గర శెలవు తీసుకుని రికార్డింగు థియేటరుకేసి వెళ్ళాను ముఖద్వారంవద్ద వర్ధమాన గాయకుడు బాలసుబ్రహ్మణ్యం స్వాగతం పల్కాడు; అతనిచేతికి వున్న బాండేజిని గమనించాను 'ఏం బాబు, చేతికేమిటి' అని అడిగాను. 'స్కూటర్ యాక్సిడెంట్ – చేతి యెముక విరిగింది; ఆ ఏడుకొండలవాడి అనుగ్రహం, నన్ను ప్రాణంతో చూడగల్గారు' అన్నప్పుడు అతని కళ్ళవెంట నీళ్ళు రాలాయి. 'ఇంత చిన్న వయస్సులో పెద్దవాళ్ళ లిస్టులోకి రావడాన్నిచూచి కొందరికి కన్ను కుట్టి వుంటుంది' అని ఓదార్చి మైక్ దగ్గరికి వెళ్ళాను; అప్పుడే జానకి మైక్‌ముందు నిలబడి పాట వరణాన్ని రిహార్సు చేస్తూ వుంది; సంగీత దర్శకుడు సత్యం హడా



'అగ్నిపర్వ'లో కె. ఆర్. విజయ

విడిగ బాలసుబ్రహ్మణ్యం యెక్కడ అని ప్రశ్నించడంతో వరండాలో నిల్చున్న బాలు మైక్ ముందుకి వచ్చేసాడు. ఏం స్వామీ, టేక్ చేద్దామమ్మా అని జానకిని అడగడం ఆమె మీదే ఆలస్యం అనడంతో వాయిద్యాలన్నీ ఒక్కుమ్మడిగ తమ పనిని ప్రారంభించాయి జానకి, సుబ్రహ్మణ్యంలు యిలా పాడసాగారు.

అందుకో జాబిలి!
రాగ కుసుమాంజలి!
నీ పాలనలో జగాలన్ని
పులకించేనోయీ!



'శ్రీవాణి ఆర్టు ఫిలింస్ ప్రొడక్షన్ నెం 1'లో సావిత్రి, కృష్ణ.



'అదృష్టవంతులు'లో నాగేశ్వరరావు, జయలలిత, వేద రాణి.

ఈ పాటను వేటూరి రాజాపిక్చర్స్ 'రాజసింహ' చిత్రానికి వ్రాసారు. గీతాంజలి, కాంతారావులపై ఈ పాట చిత్రీకరింపబడ్తుంది. సుబ్బరామదాసు దర్శకత్వం వహించే ఈ చిత్రంయొక్క షూటింగు నవంబర్ 16 నుండి శారదా స్టుడియోలో ప్రారంభమవౌతుంది.

ప్రియమిత్రునికోసం అన్వేషణ

ఎ. వి. ఎం. నుండి వాహినీస్టుడియోకి వెళ్లాను. వెళ్లగానే రామకృష్ణ తటస్థపడ్డాడు; ఏదో పరధ్యానంగా వుండడాన్ని



'బందిపోటు దొంగలు'లో జమున

పరికించాను; ఏమిటండీ దిగులుగా వున్నట్టున్నారే అని ప్రశ్నించాను. 'అవునండీ నా ప్రియమిత్రుడు కాంతారావు కన్పడడం లేదు. అతన్ని వెతుక్కుంటూ యిలా వచ్చాను' అన్నాడు. మేమిద్దరం యిలా మాట్లాడుకునేటప్పుడు విజయలలిత అక్కడికి వచ్చింది; రామకృష్ణను చూచి అలా నిల్చుండిపోయింది. రామకృష్ణ విజయలలితను సమీపించాడు. 'మా మిత్రుడు యీవైపు వచ్చాడా' అని అడిగాడు; 'అబ్బే లేదే; మీరు చాలా అలసినట్టున్నారే; నాతో రండి. మాయింట్లో కొద్ది విశ్రాంతి తీసుకోండి' అని రామకృష్ణను కోరుతుంది. విజయలలితను రామకృష్ణ అనుసరిస్తాడా, కాంతారావు జాడ తెలుస్తుందా? రామకృష్ణ, కాంతారావులు యెలా విడిపోయారు? అన్న ప్రశ్నలకు సమాధానం యీ నెల 29 న విడుదలయ్యే 'పేదరాశి పెద్దమ్మకథ' చిత్రం చూస్తే తేటతెల్లమవుతుంది. పింజల సుబ్బారావు నిర్మించిన ఈ చిత్రానికి గిడుతూరి సూర్యం దర్శకుడు; కోదండపాణి సంగీత నిర్దేశకుడు; చిల్లర భావనారాయణ సంభాషణలు రాశాడు. వేణు ఛాయాగ్రాహకుడు; నాగేశ్వరరావు కళాదర్శకుడు, కె. ఎస్. రెడ్డి, నృత్య దర్శకుడు. కృష్ణకుమారి, కాంతారావులు నాయకీ, నాయకులుగ నటించిన యీ జానపద చిత్రంలో రామకృష్ణ, విజయలలిత, రాజనాల, ప్రభాకరరెడ్డి, రాజసులోచన, శ్రీ విద్య ముఖ్యపాత్రధారులు. ఈ చిత్రాన్ని ఆంధ్రలో రాయల్ ఫిలింస్ విడుదల చేస్తారు.

అందచందాలకి దాసోహం

ధూళిపాళ, ఎన్. టి. ఆర్. అన్నదమ్ములు. అమాయకుడయిన ధూళిపాళను వూరికి పెద్దమనిషిగా చెలామణి అయ్యే నాగభూషణం బంధించి ఒక రహస్య ప్రదేశంలో దాచి వుంచుతాడు. రామారావు



శ్రీరాజ్ ఆర్టుఫిలింస్ ప్రొడక్షన్ నెం1'లో మీనాకుమారి, రాజబాబు.

జయలలిత ఒక ప్రయత్నం చేస్తారు. అందుకే యిద్దరూ పోట్లాడు కుంటున్నట్టు (ఫేక్ ఫైట్) నాగభూషణం యెదుట నటిస్తారు. అంతే కాదు — నాగభూషణానికి మధువునిచ్చి ఆ నిషాలో అతనిచే నిజం చెప్పించడానికి జయలలిత ప్రయత్నిస్తుంది; నిగనిగలాడే తన మేనిని మనోహరంగా అలంకరించుకుని కనులు మిరుమిట్లుగొలిపే మనోజ్ఞమయిన నాట్యాన్ని ప్రదర్శిస్తుంది. ఆమె అంద చందాలకు దాసోహమయిన నాగభూషణం త్రాగిన మైకంలో ధూళిపాళను బంధించి వుంచిన స్థలానికి సరాసరి దారితీస్తాడు. ధూళిపాళ అమూ కీ తెలియగానే జయలలిత ఎన్. టి. ఆర్. దగ్గరికెళ్లి జరిగినదంతా వివరిస్తుంది. రామారావు నాగభూషణాన్ని యెలా యెదుర్కొంటాడు? ధూళిపాళను యెందుకు బంధించారు? జయలలిత రామారావుల సంబంధం యేమిటి? నాగభూషణం వ్యక్తిత్వం యెలాంటిది? అన్న సందేహాలకు గోపాలకృష్ణా పిక్చర్స్ నిర్మించే 'కథానాయకుడు' సమాధానం యిస్తుంది. కె. హేమాంబరధరరావు దర్శకత్వంలో ప్రసాద్ స్టుడియోలో త్వరితగతిన తయారయ్యే యీ చిత్రానికి ముళ్లపూడి రమణ కథను వ్రాశారు; సంభాషణలను భమిడిపాటి, సంగీతాన్ని టి. వి. రాజు, కెమెరాను స్వామి, ఆర్టును బి. ఎన్. కృష్ణ, నిర్వహణను

సినిమా

ఆనందమోహన్ గమనిస్తున్నారు, జయలలిత, రామారావు ప్రేయసీ, ప్రియులుగా నటించే యీ చిత్రంలోని యితర ముఖ్య పాత్రలను పద్మనాభం, నాగభూషణం, రాజబాబు, ప్రభాకరరెడ్డి, మిక్కిలినేని, టి. జి. కమల, ధూళిపాళ, రమాప్రభ, అల్లు రామలింగయ్య పోషిస్తున్నారు. గోపాలకృష్ణా నిర్మించే యీ చిత్రం ఆంధ్రలో పూర్ణా పిక్చర్స్ద్వారా విడుదలౌతుంది.

పవిత్రమైన బంధం

నాగేశ్వరరావు, కాంచన ఒకేచోట కలిసి మెలసి అన్యోన్యంగా కాలం గడిపేవాళ్లు; ఎస్. వి. రంగారావు పిల్లిద్దర్ని కంటికి రెప్పలా కాపాడేవాడు. ఇలా సాఫీగా సాగిపోయే వారి జీవితంలో అనుకోని విధంగా ఒక వింత సంభవం జరిగింది. నాగేశ్వరరావు కాంచనను వదలి వెళ్లవలసి వస్తుంది. ఆ వార్త విన్న కాంచన నిశ్చేష్టురాలయింది. నాగేశ్వరరావును పిలిచి యిలా అడిగింది.

కాంచన : ఎళ్లిపోతున్నారా!

అక్కినేని : అవును.

కాంచన : ఎళ్లేముందు నాకు చెప్ప లేదేం.

నాగేశ్వరరావు : యెందుకు లేదు. ఇక నువ్వే వాన్నను జాగర్తగా చూస్తుందు.

కాంచన : అంతేనా, ఇంకేం లేదా.

అక్కినేని : మనిషిని యెక్కడున్నా మనసు యిక్కడే వుంటుంది.

కాంచన : మనిషిని యిక్కడే వుండి నన్నర్థం చేసుకో లేదు. ఇక కనపడని మనసుకేం తెలుస్తాది నాగురించి.

అక్కినేని : ఏమిటి నువ్వనేది?

కాంచన : చిన్నప్పటినుంచి యీ కొండల్లో కోనల్లో కలసిమెలసి తిరిగాం. ఆ చెరువుగట్టున పిచ్చికగూళ్లు కట్టుకున్నాం. ఈ చెట్లల్లో తోటల్లో ఆడుకున్నాం, పాడుకున్నాం; నువ్వు లేకుండా ఆకొండలేవుకి నేనెట్లా యెల్లగలను. చెరువు వంకరిస్తే నేనేమని చెప్పగలను. పువ్వులు నవ్వితే నేనెట్టా నవ్వగలను.

అక్కినేని : ......

కాంచన: నా మనసెప్పటికీ నీదే ఎప్పటికీ నేను నీదాన్నే ననుకునేదాన్ని. నీతో బాటునే

మీకు తెలుసా?

అక్కినేని నాగేశ్వరరావు రజతోత్సవ సంరంభం 8–5–1969న ఘనంగా జరుగనున్నదని మీకు తెలుసా?

పద్మశ్రీ శివాజి గణేశన్ తన కూతుర్ని, అల్లుడ్ని హనీమూన్కుగాను కాశ్మీరు తీసికెళ్లాడు.

శ్రీమతి కె. బి. సుందరాంబాళ్ 'అవ్వయార్'లో నటించడానికి తీసుకున్న డబ్బు ఏ నటీ యింతవరకు తీసుకోలేదట.

ప్రముఖనటి జయలలిత 'కావెరి తంద కలై చెల్వి' నృత్య నాటికను ప్రదర్శిస్తూందని మీకు తెలుసా?

నటుడు రవిచందర్కు 'కలై వులగిన్ యిలవరసర్' (చలన చిత్ర లోకంలో యువరాజు) అనే బిరుదాన్ని మధురై నగర పౌరులు ప్రసాదించారు

గుణ చిత్ర నటుడు సుందరరాజన్కు చిత్రాల్లో తండ్రి వేషాలు ధరించిన తర్వాతనే కొడుకు పుట్టాడు

ప్రఖ్యాత గాయకి లతామంగేష్కర్ వయస్సు 38, గత 25 సంవత్సరాలుగ యీమె పాడిన పాటలెన్నో ఆమెకే తెలియదట.



'నిండు సంసారం'లో రామారావు, కృష్ణకుమారి.

వాబ్రతుకూ అని కలలు గనేదాన్ని. ఆయన్ని యిట్టా కరిగి పోవలసిందేనా ;

నాగేశ్వరరావు: మళ్ళీ నన్నెంత తప్పుగా అర్థం చేసుకున్నావమ్మా! మనిద్దరం చిన్నప్పటినుంచి మల్లుదొరవాళ్ళ పెరిగాం. ఆయన దీవెనలో యింతవాళ్ళం అయ్యాం—నిన్నుచూసినా నీతోమాట్లాడినానాకెప్పుడూ ఒకే పవిత్రభావం వుండేదమ్మా, నువ్వు నా ముద్దుల చెల్లెలివి.

ఈ సన్నివేశం మాధవి పిక్చర్స్ 'బందిపోటు దొంగలు' చిత్రం లోనిది. హైద్రాబాదు సారథి స్టుడియోలో దీని షూటింగు జరిగింది. నాగేశ్వరరావు యెక్కడి పుట్టాడు; రంగారావువద్దకు యెలా వచ్చాడు, కాంచనను చెల్లీ అంటున్నాడే, ఆమెకూడ అక్కినేనిని అన్నయ్యగా స్వీకరిస్తుందా, లేదా అనేది యీ చిత్రం చూస్తే తెలుస్తుంది. అంత వరకు సస్పెన్సులో వుంచితేనే మీరు పిక్చర్ చూసేటప్పుడు టెంపో వుంటుంది. ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులు సమర్పిస్తున్న యీ



'ఆనందనిలయం'లో కృష్ణకుమారి.

చిత్రం లక్ష్మీ ఫిలింస్ద్వారా జనవరి 31 న ఆంధ్రాలో విడుదలౌతుంది. సుబ్బారావు, ప్రసాద్లు నిర్మించే యీ చిత్రానికి కె. ఎస్. ప్రకాశరావు దర్శకుడు; పెండ్యాల సంగీత సారథి, వెంకటరత్నం ఛాయాగ్రాహకుడు; నాగేశ్వరరావు, జగ్గయ్య, రంగారావు, గుమ్మడి; జమున, కాంచనల కాంబినేషన్ యింతవరకు యే చిత్రంలోను చూచివుండరనుకుంటా.

నలుగురితోపాటే

మాధవి పిక్చర్స్ నిర్మాతల్లో ఒకరైన ప్రసాద్ వెల్లడించిన విషయాన్ని మీకు కూడ చెప్తేనేగాని నాకు తృప్తివుండదు. 'బందిపోటు దొంగలు' ఔట్డోర్ ఊటీలో జరిగినప్పటి సంగతి.

ఉదయం 9 నుండి ఒంటిగంటవరకు షూటింగు జరిగింది. భోజనాలకు సిద్ధమయ్యారు; నాగేశ్వరరావు, తన ధర్మపత్ని అన్నపూర్ణతో ఒక చెట్టుసీడన కూర్చుని వుండడాన్ని మాధవి యూనిట్ చూచింది; ఆయన కోసం స్పెషల్గా తెచ్చిన క్యారియర్ని ప్రొడక్షన్ కృష్ణ తీసికెళ్ళి అక్కినేని ముందు





'నిండుసంసారం'లో హేమలత, అనిత, రామారావు, నాగయ్య.



'నీతిపరులు'లో విజయలలిత, సీతారాం, ఛాయాదేవి, సూర్యకాంతం.



'తారాశశాంకం'లో దేవిక, సుకన్య

సినిమా

తెచ్చారట ఆయన ఏమిటిది అని అడిగాడుట 'మీకోసం క్యారియర్ తెప్పించాను' అన్నాడు. 'ఏది విప్పండి' అన్నారు. క్యారియర్‌లో చికెన్, ఆమ్లెట్, మీగడ అన్నీ వున్నాయి. 'ఏమిటయ్యా యీపని నా కు మా త్రం. స్పెషల్ భోజనం — మీకు లేదా. మీరూ మనుష్యులే, నేనూ మనిషినే. తీసెయ్యండి యిక్కడ్నించి. ఇకపై యిలాంటి పనులు చెయ్యబోకండి' అని మందలించి ఆయన అన్నపూర్ణమ్మ డైరెక్టరు ప్రకాశరావు ప్రక్కనివెళ్ళి కూర్చుని పెరుగన్నాన్ని అందరితోపాటు ఆరగించారట అంతే కాదు



'బంగారు సంకెళ్ళు'లో జమున

—స్టూడియోలో షూటింగుకికూడ కరెక్టు టైంకు హాజరు కావడం యితనికి అల వాటు. ఒంటిగంటకు బ్రేకుకు యింటికి వెళ్ళితే మరలా 1—45 కంతా సెట్సులో వుండడం నాగేశ్వరరావుకు పరిపాటి. 'మా చిత్రంలో నాగేశ్వరరావు చూపించిన శ్రద్ధ ఆసక్తి మాపై చూపిన ప్రేమ, అభి మానం—యెలా చెప్పగలను' అన్నాడు నిర్మాత ప్రసాద్.

పాపం, జీవితానికి శాపం!

గతవారం వార్తల్లో కె. ఆర్. విజయ నిశ్చయించే సమయంలో రాంమోహన్ యింట్లోకి రావటం జరిగిందని ప్రాపేమ




చికాకుగా ఉందా? అజీర్ణంవల్లనే కావచ్చు

మీ జీర్ణశక్తి పోయినప్పుడు ప్రకోపాన్ని చెందుతారు. ఉత్సాహం తగ్గిపోతుంది నిలకడగా ఆలోచించలేరు. వ్యావహారికులైన మీవంటివారు పోగొట్టుకో తగరు. హ్యూలెట్స్ మిక్స్చర్ వాడి జీర్ణశక్తిని తిరిగి తెచ్చుకోండి. శీఘ్రంగా అమోఘంగా పనిచేయును. కడుపులో ఇది రక్షణ పూతగా ఏర్పడుతుంది. బాధ కలిగించే ఆమ్ల రసములను సరిపరచి తిన్న ఆహారము జీర్ణించుటకు ఉపకరించును.

హ్యూలెట్స్ మిక్స్చర్ చంటి పిల్లల జీర్ణాశయరోగములకు కూడ మంచిది.

విరేచనములకు నల్లమందు కలిపిన హ్యూలెట్స్ మిక్స్చరను వాడండి.


C. J. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
86/ A వేయవియప్ప నాయక్ స్ట్రీటు. మద్రాసు-3





హ్యూలెట్స్ మిక్స్చర్ జీర్ణశక్తికి ఉపకరించును

పరిచయం



దర్శకుడు

గిడుతూరి సూర్యం

1944 లో పట్టభద్రుడయిన గిడుతూరి సూర్యాన్ని చిత్రరంగానికి పరిచయం చేసిన వ్యక్తి బి.ఎన్. రెడ్డి. 1950 నుండి 55 వరకు సహాయ దర్శకుడిగా, రచయిత గ ప్రముఖ దర్శకులయిన కృష్ణన్ పంజా, భీంసింగ్, ఆర్. పద్మనాభం దగ్గర వుండడంవల్ల వృత్తిలో ఆసక్తి, అనురక్తి రోజురోజుకి పెరిగాయి. 1957 లో మాస్కో కు వెళ్ళి 1961 వరకు దర్శకత్వశాఖలో చక్కటి తర్ఫీదును పొంది, 1962 లో మాతృదేశానికి తిరిగివచ్చాడు. 1962 లో తిరిగివచ్చిన సూర్యం దర్శకత్వం వహించిన మొదటి చిత్రం "రంగులరాట్నం", తర్వాతవి "రణభేరి", "పేదరాశి పెద్దమ్మ", కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ, అడవి బాపిరాజు గార్ల ప్రియతమ శిష్యుడు దర్శకుడు సూర్యం.

టేకింగ్‌లో మంచి పట్టువుంది, స్క్రీన్ ప్లే ను తయారు చెయ్యడంలో మంచి నేర్పు వుంది. షాట్సును యేర్పరచుకొనడంలో మంచి అనుభవం వుంది. ఏ సన్నివేశానికి క్లోజ్‌షాటు కావాలో, యేది లాంగ్ షాటులో తీయాలో, మిడ్ షాటులో యే దృశ్యం అందగిస్తుందో సూర్యానికి బాగా తెలుసు. తక్కువ కాల్‌షీట్లలో యెక్కువభాగాన్ని నిర్వహించగల సామర్థ్యం వున్న సూర్యానికి భవిష్యత్తులో డిమాండ్ పెరగగలదనే నమ్మకం పరిశ్రమలోని వారికి యేర్పడడంలో ఆశ్చర్యం లేదనిపిస్తుంది.

సినిసహా

రాంమోహన్ నేరుగా పండరీబాయి దగ్గరికి వచ్చాడు.

రాము : జడ్జిగారమ్మాయి యిక్కడ కొచ్చిందేమిటి?

లక్ష్మి : నా ఆరోగ్యం బాగు లేదుగా పలకరించడానికి వచ్చింది.

రాము : ఇక నీ ఆరోగ్యానికి భయమేమీ లేదమ్మా! ఆపరేషన్‌కు అన్నీయేర్పాట్లు చేసే వచ్చాను.

లక్ష్మి : ఆపరేషన్‌కి డబ్బు ?

రాము: ఇదిగోనమ్మా డబ్బు! (అంటూ జేబులోంచి తీస్తాడు)

లక్ష్మి: ఈ డబ్బు నీకెక్కడిది?

రాము : ఇంత డబ్బు, నీ కప్పుగా యిచ్చాడా?

రాము : ఇచ్చారు, ఇచ్చారు; బాధగా వెనక్కుతిరిగి)

నేనేమీ దొంగతనం చేయలేదు. దోపిడీ చెయ్యలేదు.

(లక్ష్మి కోపంగాలేచి రాము ముందుకు వెళ్ళి)

లక్ష్మి : ఇలా చూడు బాబూ; నిజం చెప్పు; నామీద వట్టువేసి చెప్పు; ఈ డబ్బు ఎక్కడిది.

(భయంగా) రాము : అమ్మా!

లక్ష్మి : బాబూ చదువుకున్నావే! సంస్కారం వుంది. నిన్ను కన్న అదృష్టానికి ఎంతో మురిసేను. నీ నోట నీ నాడూ అబద్ధం రాదని నా విశ్వాసం; కోర్టులో



'బాగ్దాద్ గజదొంగ'లో రేలంగి, విజయలలిత.

ఎవరికో వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పావట; నా బిడ్డ చేసిన నేరానికి మరొక బిడ్డ ఉరికొయ్యలో తలదూరిస్తే ఆ పాపం నా జీవితానికే శాపం అవుతుంది. అంటూ కన్నీరు కారుస్తుంది పండరీబాయి; రాంమోహన్ నిజం బయట పడ్డందుకు ముఖం వ్రేలాడ వేస్తాడు. ఈ బరువయిన సన్నివేశాన్ని పేకేటి శివరాం శ్రీదేవి కంబైన్స్ 'బలే అబ్బాయిలు' చిత్రానికిగాను వీనస్ స్టుడియోలో చిత్రీకరించారు. ఈ చిత్రాన్ని తోట సుబ్బారావు నిర్మిస్తున్నారు.

—శ్రీనివాస్



'విషవలయం'లో రాజేంద్ర, రమణమూర్తి, శశి.

పుస్తకాలు

పోతన చరిత్రము

మహాకావ్యము. రచయిత: శ్రీ వానమామలై వరదాచార్యులు. రాయల్ సైజు XVIII + 132 + 523 క్యాలికో బైండు. వెల 20. రూ. ప్రతులకు ఆదిలాబాదుజిల్లా, మంచిర్యాల దరి చెన్నూరులో ఉన్న గ్రంథకర్తకు వ్రాయవలెను.

తెలంగాణంలో ప్రత్యేకము లెక్కింపదగిన సుప్రసిద్ధ విద్వత్కవి వతంసులలో శ్రీ వానమామలై వరదాచార్యులుగారొకరు. ఫిరదౌసీ కావ్యం చదివాక, హైదరాబాదు ప్రభుత్వం దమననీతిని రుచిచూచాక ప్రభువు మీద కలిగిన విప్లవభావం ప్రేరేపించగా, సింగభూపాలుని నిరంకుశ ప్రభుత్వ విధానంతో పోరాడిన బమ్మెర పోతరాజు చరిత్రను ఆధారం చేసుకుని ఆయన యీ మహాకావ్యాన్ని రచించారు. "ప్రజాసామాన్యముచే ప్రవర్తింపబడు ప్రసిద్ధేతివృత్తమునే గ్రహించి గ్రంథ రచనమున కుద్యమించితిని. నేను వ్రాయునది శుష్క చరిత్రముకాదు. నాకు పోతన చరిత్రమును వ్రాయుటకన్న నతని యుదాత్తాశయముల ప్రజాహృదయముల ప్రతిబింబింపజేయుట ముఖ్య కర్తవ్యము" అనే రచయిత విజ్ఞప్తినిబట్టి యిందులో చరిత్రాంశానికి ప్రాధాన్యం లేదని తెలుస్తున్నది. పోతన శ్రీనాథుని కంటె అర్వాచీనుడనీ, సింగభూపాలుని వృత్తాంతం యదార్థం కాదనీ— ఈ మొదలైన ప్రధానాంశాల మీదనే అభిప్రాయ భేదాలున్నవి. అందువల్ల ఈ మహాకావ్యం చరిత్రాంశాలను అటుంచి శిల్ప కళా దృష్టితోనే రచింపబడినదని చెప్పాలి.

శ్రీ వరదాచార్యులుగారు ప్రాచీన సంప్రదాయానికి చెందినా నవ్య కవిత్వ పద్ధతులపై అనాదరణ చూపకుండా, ఆ పద్ధతులను కూడా మేళవించి దీనికి క్రొత్తదనాన్ని చేకూర్చారు. నవ్య కవులలో అగ్రశ్రేణికి చెందిన శ్రీ కృష్ణశాస్త్రి, శ్రీ దాశరథి, డాక్టర్ నారాయణ రెడ్డి, శ్రీ కాళోజీ మున్నగువారి ప్రశంసలను అందుకున్నారు. ఇందలి శిల్ప కళా సృష్టికి మురిసి శ్రీ నటరాజ రామకృష్ణ, నాట్యాచార్య రామకోటయ్యలు అభినందించారు. శ్రీ ఆచార్యులగారి ఇరవై యేళ్ల కృషి ఈ బృహద్గ్రంథంగా ఆవిష్కరించింది. సాహిత్య రంగంలో పేరు మోసిన విద్వత్కవుల మన్ననలను పొందడంలో ఆశ్చర్యం లేదు. డాక్టర్ దివాకర్ల వెంకటావధానిగారు దీనికి తొలి పలుకు వ్రాశారు. శ్రీ పల్లా దుర్గయ్య గారు కవినీ, కావ్యాన్నీ 62 పుటల్లో పరిచయం చేశారు. శ్రీ బూర్గుల రామకృష్ణ రావుగారూ, శ్రీ మాడపాటి హనుమంతరావుగారూ, శ్రీ లక్ష్మణశాస్త్రిగారూ, అమాత్యశేఖరులు శ్రీ పి. వి. నరసింహారావు గారూ, ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం గారూ —ఈ మొదలైన సుప్రసిద్ధులు చక్కని అభి

ఆటలు

యువతరంలో కృషి అవసరం



పోర్టోరికోలోని శాన్ జువాన్‌లో జరిగిన డేవిస్‌కప్ ఇంటర్— జోన్ ఫైనల్స్‌లో ఇండియాపై అమెరికా విజయాన్ని సాధించింది. అక్కడ్నించి తిరిగి రాగానే ప్రముఖ భారత టెన్నిస్ ఆటగాడు ఆర్. కృష్ణన్ చెప్పింది ఎంతో బాధాకరంగా ఉంది. తాను పూర్తిగా అలసిపోయానని క్రీడా రంగంనుంచి విరమించి తన వ్యాపార విషయాలు చూసుకుంటూ స్థిరపడి పోదామని అనుకుంటున్నట్లు కృష్ణన్ వెల్లడించాడు.

ఇంటర్‌జోన్ ఫైనల్స్‌లో ఇండియాకి చెప్పుకోదగిన అంశం ప్రఖ్యాత అమెరికన్ ఆటగాళ్లలో ఒకడుగా పరిగణింపబడుతున్న గ్రాబ్నర్‌పై కృష్ణన్ ఘన విజయాన్ని సాధించడమే.

కృష్ణన్, ప్రేమ్ జిత్ లాల్‌లు యిద్దరూ ఆర్థర్ యాషేతో ఓడిపోయారు. ప్రపంచంలోని ఔత్సాహిక టెన్నిస్ క్రీడాకారులలో మొదటివాడనదగిన ఆర్థర్ యాషె అమెరికా నెం. 1 ఆటగాడు. గ్రాబ్నర్ చేతిలో లాల్ ఓడిపోయాడు. డబుల్స్‌లో కృష్ణన్, జయదీప్ ముఖర్జీలు ఓడిపోయారు.

భారత దేశానికి తిరిగి వచ్చిన కృష్ణన్, ఉత్సాహవంతులైన యువకులు ముందుకివచ్చి తన స్థానాన్ని భర్తీ చేయడానికి యిదే మంచిసమయం అని అన్నాడు. 'దేశంలో నేర్పు, చాకచక్యం కావల్సినంత ఉన్నాయి. కానీ యువకులలో లోపించిందల్లా శ్రమతో కూడిన శిక్షణ పొందటమే. టెన్నిస్‌కి నిర్విరామ పరిశ్రమ అవసరం. కానీ మన యువకులు చాలామంది దానికి ఎక్కువ విముఖులుగా ఉంటారు' అన్నాడతను.

పదిహేనేళ్ల క్రితం ఆస్ట్రేలియాలో జరిగిన టెన్నిస్ పోటీలలో కృష్ణన్ బెల్జియంకి ఎదురుగా ఆడి అంతర్జాతీయ టెన్నిస్‌రంగంలో ప్రవేశించాడు. ఎన్నో అద్భుతాలని చేసి ఇండియాని ఛాలెంజ్ రౌండ్‌కి తీసికెళ్లాడు. ఇంటర్—జోన్ ఫైనల్స్‌కి ఇండియాని ఏడుసార్లు తీసికెళ్లాడు. ఇదంతా గమనిస్తూకూడా మన యువకులు అతని తర్వాతి స్థానాన్ని ఆక్రమించుకోడానికి తయారు కాలేదు. ప్రస్తుతం మన యువతరానికి ఉన్న అవకాశాలు ఎక్కువ. ప్రభుత్వంకూడా తోడ్పడుతున్నది. ప్రారంభ విజయాలకే మురిసిపోయే, ప్రతి విషయాన్ని తేలికగా తీసుకొనేతత్వం మన యువకులది. మన టెన్నిస్ బృందానికి పేరు తీసుకురావడానికి పట్టుదలతో కృషి చేయడానికి ఉత్సాహాన్ని వారు ప్రదర్శించడం లేదు.

కృష్ణన్ టెన్నిస్ క్రీడారంగంనుంచి విరమించుకోడం అన్నది యింకెంతో కాలం పట్టదు. కనీసం ఈ తరుణంలో అయినా మన యువతరం పట్టుదలతో గట్టి కృషి చేయాలి. వారు గట్టిగా కృషిచేస్తే తప్ప టెన్నిస్ రంగంలో వెంటనే అభివృద్ధి కన్పించదని నా ఉద్దేశ్యం. మరి వారు మన టెన్నిస్‌ని ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లడానికి ప్రయత్నిస్తారా ?

—కె. ఎస్. నరసింహన్

ప్రాయా లిచ్చారు. ఈ రీతిని ప్రాచీనాధునాతన విద్వత్కవి విమర్శకుల ప్రశంసలను పొందగలిగిన గ్రంథాలు చాలా తక్కువ.

ఇట్టి పెద్ద గ్రంథాన్ని స్వంతంగా ముద్రించుకోవడం సాధారణ విద్వత్కవులకు అలవికానిపని. కవిత్వంలో వలెనే ప్రజాకర్షణలో సమర్థులైన శ్రీ ఆచార్యులుగారు వివిధ నగరాలలోని ప్రజా సంఘాలవల్లనూ, ఆంధ్రప్రదేశ ప్రభుత్వం వల్లనూ ఆర్థిక సహాయాన్ని పొంది దీన్ని ప్రకటించగలిగారు. పోతన చరిత్రను చెప్పే యీ గ్రంథంలో కవిత పోతనకవితకు ప్రతిబింబంగానే మధురమైన శైలిలో సాగింది. గ్రంథం ఆకర్షణీయంగా అచ్చుపడిందిగాని ముద్రణ స్ఖాలిత్యాలు చాలా దొర్లాయి. తప్పొప్పుల పట్టికయినా చేర్చబడలేదు. మరి ముద్రణంలో ఈ విషయంలో కొంత శ్రద్ధచూపవలసి ఉన్నది.

ఈ మహాకావ్యాన్ని ప్రకటించి, పోతన ఉత్తమ శీలాన్ని, సహజ పాండిత్య కవితా ప్రతిభనూ దేశంలో వ్యాప్తంచేయుటకు పూనుకున్న మధురకవి శ్రీ వరదాచార్యులుగారు ఆంధ్రులందరి కృతజ్ఞతకూ పాత్రులు.

—"ఆంగీరస"

వక్రగతులు-ఇతరకథలు

రచన: శ్రీ మధురాంతకం రాజారాం. ఎమెస్కో పాకెట్ సైజు 224 పేజీలు వెల: రు. 2 ప్రచురణ: యం. శేషాచలం అండ్ కో, మద్రాసు, సికింద్రాబాదు, మచిలీపట్నం.

చెబుతూంటే విని తగిన కథలు కొన్ని, ఎవరికి వాళ్లు చదువుకోవలసిన కథలు కొన్ని. చెప్పేవాళ్ల వాక్చాతుర్యం బట్టి శ్రోతల తీరు, అలాగానే రచయిత కలం నడిచే తీరుని బట్టి పాఠకుల ఆసక్తి. దాన్ని పాఠకుల చేత చదివించగల శక్తి అనుకోవచ్చు.

ఈ సంపుటిలో మొత్తం కథలు ఆరున్నొక్కటి.

పుస్తకాలు

ఇవి ఎవరికి వారు చదువుకుని ఆనందించేవే గాని, మనం చదివి మూడు ముక్కల్లో ఇతరులకు తెల్పి చెప్పలేం.

అతి టూకీగా చకచక కథ నడపటం ఒక పద్ధతి. కాస్త ముందుకీ వెనక్కీ నడపడం, మధ్య మధ్యే పానీయంగా కొన్ని పూర్వకవి సంప్రదాయాలు వివరటం, మరో పద్ధతి. ఈ రెండింటికీ మధ్యేమార్గం రాజారాం గారిది. కావలసినకంటే కాస్త విస్తరించినట్లు అనిపించినా, ఆసక్తితో కడకంటా చదివి తీరేట్టు చేస్తాయి. రచనలో లోతులు చూపిస్తాయి. చమక్కులు కురిపిస్తాయి. ఆవు వుని మనచేత విప్పిస్తాయి. అదే వీటి ప్రత్యేకత. ఈ కథలు చదివిన పాఠకులు రచయితతో పాటు భావనాప్రపంచంలో విహరిస్తారు. రచయిత ఆత్మీయతను పంచుకుంటారు.

ఈ కథ లన్నిటిలో ప్రధానం కరుణ రసం.

మొదటిది 'వక్రగతుల'లో మురారి కథ—ఒక చిన్న డిటెక్టివ్ నవలలాంటిది. దేవళం మిట్టమీద కనకం దేవుడిలో కలిసిపోవటానికి కారణం?—ముసలి తాతను గురించిన సూర్యం ఆలోచనలు, వాసు పూర్వాశ్రమం లాంటివి?— తాశిల్దారు బతుకు ఉన్నట్టుండి వెళ్లారటానికి హేతువు?—పట్నం మామయ్య, పెంపుడు కొడుకు గొంగళి పురుగ్గానే ఉండిపోవటం ఎందుచేత?— అన్నీ వక్రగతులే. మందు లన్నిటినీ మించిన మందు నారాయణరావు మేస్టారికి టక్కున పని చేసిన ఔషధం—నిజంగా దివ్యౌషధం!—

మానవ స్వభావమనే ముడిపదార్థాన్ని పరిస్థితులు, పరిసరాలు అనే రసాయనిక పదార్థాలతో కలిపితే—జరిగే ప్రక్రియలే ఈ 'వక్రగతులు.'

— శివకుమారి

విన్నవీ కన్నవీ

అట్లూరి పిచ్చేశ్వరరావు రచనలు. సమకాలీన సంఘటనలపై పిచ్చేశ్వరరావు గారి వ్యాఖ్యాన పుస్తకం ఇది. 115 పేజీలు. వెల రు. 1—8. విశాలాంధ్ర పబ్లిషింగ్ హవుస్, ఏలూరు రోడ్డు, విజయవాడ—2.

వైకుంఠపాళి

సాంఘిక నాటకం. ఒకే స్త్రీ పాత్ర కల నాటకం. ప్రదర్శనకి వీలయినది. రచన బి. యస్. ఉపేంద్రరావు 112 పేజీలు. వెల రు 2-50 వి. శ్రీ. యస్. పబ్లిషర్సు, అమలాపురం. తూ. గో. జిల్లా.

గిడుగు వంశవృక్షము

శ్రీమతి గిడుగు లక్ష్మీకాంతమ్మ, కీ. శే. శ్రీమతి శారదాంబ రచించిన గిడుగువంశ చరిత్ర. 121 పేజీలు. వెల రు. 2. ప్రాప్తిస్థానము గి. లక్ష్మీకాంతమ్మ, కేరాఫ్ జి. వి. శ్రీనివాసరావు, ఉప్పరపేట, బాపట్ల.

భువన విజయము

నాటిక. శ్రీకృష్ణదేవరాయల కొలువు ఆధారంగా చేసుకున్న నాటిక. రచయిత శ్రీ పెనటూరు వేంకటశేషయ్య. 42 పేజీలు. వెల రు. 1—25 పైసలు. ప్రకాశకులు: శ్రీ పి. వెంకటకృష్ణయ్య, యల్లంపేట పోస్టు, కడప జిల్లా.

హస్తరేఖలు


మీ జీవిత రహస్యాలు ఇచ్చే ఈ 'హస్తరేఖలు' పుస్తకంలో హస్త సాముద్రికం గురించిన వివరాలు ఉన్నాయి. సులభంగా అర్థం కాగల ఈ పుస్తకం శ్రీ కీరాత్తూరు శ్రీ వాసాచార్యులు రచించారు. 88 పుటలు. వెల రు. 1—50 పైసలు. ప్రతులకు: ది లిటిల్ ఫ్లవర్ కంపెనీ, 8, రంగనాథం వీధి, త్యాగరాయనగరు, మద్రాస—17.

చిత్తజల్లు స్వాతివాన

గేయ రచన. 44 పేజీల్లోను 31 శీర్షికలతో వివిధ గేయ రచనలున్నాయి. రచయిత శ్రీ సపాణి. వెల రూపాయి. శ్రీ బాలగంగాధర తిలక్ ప్రచురణాలయం, మెంటేపూడి, వయా శృంగవృక్షం ప. గో. జిల్లా.

మనసు-మనిషి

సాంఘిక నాటిక. పురుషుని కంటె ధైర్యంగా ప్రవర్తించే స్త్రీ పాత్ర ఇందులో ఒక ముఖ్యాకర్షణ. రచయిత శ్రీ చిత్రకవి ఆత్రేయ. 42 పేజీల పుస్తకం వెల ఒక రూపాయి. ప్రతులకు: శ్రీనివాస బుక్ స్టాల్. బాపట్ల, గుంటూరు జిల్లా.



విజయా కెమికల్స్ అధినేత కుమారుడు డి. వి. సాయినాథగుప్త వివాహ సందర్భంలో దాశప్రకాష్ హోటల్ పింక్ హాల్ లో నవంబరు 12న కుమారి కళ్యాణి నృత్య ప్రదర్శనం జరిగింది. ఆ సందర్భంలో శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, డాక్టర్. వి. స్వామి, సూర్యశ్రీ, విజయలలిత, కుమారి కళ్యాణి, మీనాకుమారి జయశ్రీ, మొదలగువారు.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

ఏ టార్చి సైజులలో, రకాలలో వెలల్లో విస్తృత శ్రేణిని కలిగిస్తుంది?



ఎవరెడి మాత్రమే

తయారీ:

UNION CARBIDE యూనియన్ కార్బైడ్

(భారతదేశంలో అనుభవంగల టార్చి తయారీదారులు

అతి తెల్లనైన కాంతి, అతి స్థిరమైన శక్తి
అది ముమ్మాటికీ 'ఎవరెడి'



Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

బిన్నీవారి

క్రొత్త

B 380

కేస్‌మెంట్



మీకు మీ ఇంటికీ అనేక విధాలుగా వుపయోగపడే బట్ట

రంగు కసదిగకుండా దిట్టంగా మన్నే అందమైన-బిన్నీ B-380 కేస్‌మెంట్ సాధారణ వుపయోగానికి విశిష్టమైన బట్ట! ఇంట్లో ఫర్నిషింగులకు ఆదర్శమైనది-తెరలకు, కుషన్ కవరులకు, బల్లగుడ్డలకు వగైరాలకు. ఆకర్షవంతమైన వర్ణశ్రేణిలో. మీకు మీ పిల్లల స్కూలు యూనిఫారములకు విశిష్టమైనది.

AUTHORISED STOCKIST OF BINNY FABRICS

ఈ 'సైన్‌బోర్డు'ను ప్రదర్శించే బిన్నీ అధికారనియుక్తడీలరువద్ద నుంచి మీ అవసరాలు తెప్పించుకోంగి.

బిన్నీ

-బట్టలకు పెట్టినది పే!

ది బెంగళూరు ఉలెన్ కాటన్ & శిల్కు మిల్స్ కంపెనీ లిమిటె అగ్రహారమ్ రోడ్డు, బెంగళూరు బిన్నీ & కో లిమిటెడ్, మద్రాసు వారి అంగ సంస్థ

BM.